సాక్షి 24|7

భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం 30-8-2017

వారెవరు..?

- కొన్ని రిజర్వ్‌డ్ స్థానాల్లో బలహీనంగా ఉన్నామన్న సీఎం
- జిల్లాల్లో 80 శాతం గిరిజన నియోజకవర్గాలే..
- కేసీఆర్ వ్యాఖ్యలతో స్థానికంగా చర్చోపచర్చలు



సాక్షి, కొత్తగూడెం: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రజాప్రతినిధులంతా క్షేత్రస్థాయిలో కష్టపడాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సూచించడంతో పాటు, కొన్ని రిజర్వ్‌డ్ నియోజకవర్గాల్లో బలహీనంగా ఉన్నామని.. ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. హైదరాబాద్‌లో ఈనెల 26న టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో సమావేశమైన ముఖ్యమంత్రి.. వారికి ఆయా అంశాలవారీగా

మిగతా 2వ పేజీలో▶



బతుకు భారం

- ఏ వస్తువు కొన్నా బాదుడే..బాదుడు
- మండే ధరలతో కుదేలవుతున్న పేద, మధ్యతరగతి వర్గాలు
- పెట్రోలియం, గ్యాస్ వాడకంతో జిల్లాపై రూ 2.30 కోట్ల భారం

కొత్తగూడెం: 'ఏం తినేటట్టు లేదు.. ఏం కొనేటట్టు లేదు..నాగులో నాగన్నా..' అన్నట్టుగా పెరుగుతున్న ధరలతో సామాన్యుడు కుదేలవుతున్నాడు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, కూరగాయలు, ఉల్లిగడ్డ.. ఇలా అన్నింటి ధరలు రోజురోజుకూ ఆకాశాన్నంటుతున్నాయి. దీంతో పేద, మధ్యతరగతి వర్గాల వారు బతుకు బండిని లాగేదెలా అని దిగులు పడుతున్నారు. ధరల నియంత్రణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్ని వర్గాల వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పెట్రోలియం ఉత్పత్తులకు రోజుకో ధర..

పేద, ధనిక తేడా లేకుండా అన్ని వర్గాల వారు నేడు పెట్రోలియం ఉత్పత్తులు,

మిగతా 2వ పేజీలో▶

8లో మినీ FOCUS

'సీతారామ' పనుల వేగం పెంచాలి

అధికారులకు మంత్రులు తుమ్మల, హరీష్‌రావు ఆదేశం -7లో

బతుకు భారం


పెరిగిన పెట్రోల్ ధరను చూసుకుంటున్న వినియోగదారులు

▶మొదటి పేజీ తరువాయి

వంట గ్యాస్ లేకుండా జీవించలేని పరిస్థితి నెలకొంది. అయితే పెట్రోలియం, గ్యాస్ ఉత్పత్తి ధరలు నానాటికీ పెరుగుతుండడంతో సాధారణ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న 'డైలీ ప్రైసింగ్ డైమెన్సింగ్ సిస్టం' అనే నిర్ణయంతో డీజిల్, పెట్రోల్ ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గతంలో అంతర్జాతీయ ముడి చమురు ధరలకు అనుగుణంగా ప్రతి నెల 1, 16 తేదీలలో ధరలను నిర్ణయించేవారు. కానీ గత జూన్ నుంచి ప్రభుత్వరంగ ఆయిల్ కంపెనీలు ఏ రోజు ధరను ఆ రోజే నిర్ణయించాలని ఈ సిస్టంను అమలు చేయడంతో ధరలు బంకులలో దర్శనమిస్తున్నాయి. నాటి నుంచి పరిశీలిస్తే ఈ రెండు నెలల వ్యవధిలోనే తగ్గుతూ, పెరుగుతూ చివరికి పెట్రోల్ ధర లీటర్‌పై రూ.6 పెరిగింది. డీజిల్ ధర రూ.3.67 పెరిగి లీటర్ రూ 62.08కు చేరింది. జిల్లాలో మొత్తం 38 ప్రభుత్వ రంగ, రెండు ప్రైవేట్ పెట్రోల్, డీజిల్ సప్లై బంకులు ఉన్నాయి. వీటిలో రోజుకు సుమారు 4వేల లీటర్ల చొప్పున అమ్మితే నెలకు రూ7.20 లక్షలు, 12 నెలలకు రూ 86.40 లక్షల చొప్పున సగటున వినియోగదారులపై భారం పడుతోంది. రోజువారి ధరలతో హెచ్చుతగ్గులు ఉంటాయని ప్రభుత్వం ప్రకటించినా.. పెరగడమే తప్ప తగ్గింది లేదని వాహన చోదకులు అంటున్నారు. ఇక కేంద్రం అందిస్తున్న గ్యాస్ రాయితీ రద్దయ్యే వరకు నెలకు సిలెండర్‌కు రూ.4 పెంచాలని ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది. అంతకు ముందే రూ.32 పెంచిన కేంద్రం.. ఆ వెంటనే గ్యాస్ రాయితీని కుదించాలని నిర్ణయించింది. దీంతో జిల్లాలో 44 ఏజెన్సీల ద్వారా 2,80,000 గ్యాస్ కనెక్షన్లు ఉండగా, నెలకు రూ.4 చొప్పున వినియోగదారులపై రూ.11.52 లక్షలు, ఏడాదికి రూ. 1,38,24,000 భారం అదనంగా పడనుంది. మొత్తంగా ప్రస్తుతం పెరిగిన ధరలతో పెట్రోలియం, గ్యాస్ వినియోగంతో జిల్లా ప్రజలకు ఏడాదిలో రూ.2, 24,64,000 వరకు భారం పడనుంది. గతంలో 15 రోజులకోసారి పెట్రోలియం ఉత్పత్తుల ధరలను ఆ శాఖ తెలియజేసేది. ప్రస్తుతం రోజుకు నాలుగైదు పైసల చొప్పున పెంచుతుండటంతో వినియోగదారుడికి ఆ భారం తెలియడం లేదు.

ఇక కూర'గాయాల' బాధలు వర్ణనాతీతం...

నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలు చూస్తే ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఇటీవల కిలో టమోట రూ.100కు పెరిగింది. ఒకప్పుడు కిలో రూ.2కు సైతం కొనేవారు లేక రైతులు రోడ్డుపై పడేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఇప్పుడు టమాట ఒకటే కాదు.. అన్ని రకాల కూరగాయలు, దుంపల ధరలు మంటెక్కిస్తున్నాయి. ఉల్లిగడ్డ ధర 15 రోజుల క్రితం కేజీ రూ.15 ఉండగా, ఇప్పుడది రెట్టింపు కంటే ఎక్కువగా రూ.35 వరకు పెరిగింది. ధరల నియంత్రణలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. ధరలను నియంత్రించి సామాన్యులకు అందుబాటులో ఉంచకపోతే ప్రభుత్వాలకు రానున్నది 'గడ్డుకాలమే' అని ప్రజా, మహిళా సంఘాల నాయకులు హెచ్చరిస్తున్నారు.

పెరిగే ధరలతో ఎలా బతకాలి



ప్రభుత్వాలు అన్ని ధరలను పెంచుతున్నాయి. గతంలో రూ.200తో వారం రోజులకు సరిపడా కూరగాయలు వచ్చేవి. కానీ ఇప్పుడు అదే డబ్బుతో కనీసం మూడు రకాల కూరగాయలు కూడా రావటం లేదు. ఇలా ధరలను పెంచుతూ పోతే వచ్చే కొద్ది పాటి ఆదాయంతో ఎలా బతకాలి. **– టి.కళావతి, గృహిణి, కొత్తగూడెం**

పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతున్నా.. మా చార్జీలు పెరగడం లేదు.



పెట్రోల్, డీజిల్ ధరలు రోజు రోజుకు చెప్పా పెట్టకుండానే పెంచుతున్నారు. నిన్నటి ధర, ఈ రోజు ఉండటం లేదు. ఇలా ధరలను పెంచితే ఆటోలను తిప్పటం కష్టం. కుటుంబ పోషణ మరింత భారంగా మారుతుంది. పెరిగిన ధరలకు అనుగుణంగా చార్జీలు పెంచితే ప్రజల నుంచి నిరసన వ్యక్తమవుతుంది.

– ఎస్.కె.సలీం, ఆటో డ్రైవర్, రామవరం

వినియోగదారులతో పాటు డీలర్లకూ నష్టమే



ఏ రోజు ధరలు ఆ రోజు నిర్ణయంతో వినియోగదారులతో పాటు మాకూ తీవ్ర నష్టమే. ఎక్కువ ధరలతో కొని తక్కువ ధరలకు ఒక్కోసారి విక్రయించాల్సి వస్తే నష్టం వాటిల్లుతుంది. ధరలు పెరిగితే కస్టమర్ల నుంచి వ్యతిరేకత వస్తుంది. ఈ సిస్టంను తొలగించాలని, అమలు చేయొద్దని గతంలోనే వ్యతిరేకత వ్యక్తం చేశాం. దీనిపై కేంద్ర ప్రభుత్వం పునరాలోచించాలి.

– ధరావత్ చందునాయక్, పెట్రోల్ డీలర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు

తాలిపేరుకు వరద జోరు...

- 10 గేట్లు ఎత్తివేత...
- 24 వేల క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదల


ప్రాజెక్ట్ నుంచి విడుదలవుతున్న వరదనీరు

చర్ల: తాలిపేరు ప్రాజెక్ట్‌కు వరద జోరు కొనసాగుతోంది. ప్రాజెక్ట్ ఎగువ ప్రాంతమైన ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతంలో నాలుగు రోజులుగా ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రాజెక్ట్‌లోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్ట్ నుంచి భారీగా వరదనీరు విడుదల చేస్తుండగా తాలిపేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. మంగళవారం కూడా ప్రాజెక్ట్ 10 గేట్లను మూడేసి అడుగుల చొప్పున ఎత్తి 24,412 క్యూసెక్కుల వరదనీటిని దిగువకు విడుదల చేస్తుండడంతో ప్రాజెక్ట్ వద్ద వరద ఉధృతి కొనసాగుతోంది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 74.00 మీటర్లు కాగా వరద నీరు ఎక్కువగా కొనసాగుతుండడంతో ప్రాజెక్ట్ భద్రతను దృష్టిలో ఉంచుకొని 71.70 మీటర్లుగా నీటి మట్టాన్ని క్రమబద్ధీకరిస్తున్నారు. ప్రాజెక్ట్ వద్ద మంగళవారం ఉదయం 40 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదయ్యింది. ప్రాజెక్ట్ డీఈ మల్లిఖారునరావు, ఏఈ వెంకటేశ్వరావు వరద పరిస్థితిని ఏప్పటికప్పుడు సమీక్షిస్తూ ఉన్నతాధికారులకు సమాచారం చేరవేస్తున్నారు.

వారెవరు..?

▶మొదటి పేజీ తరువాయి

దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వల్ల ప్రజల్లో సానుకూల ధృక్పథం ఉందన్నారు. రాష్ట్రంలో ఇప్పుడున్న పరిస్థితుల ప్రకారం, వచ్చిన సర్వే నివేదికల ఆధారంగా టీఆర్ఎస్‌కు 100 నుంచి 105 సీట్లు వస్తాయని సీఎం తెలిపారు. ప్రస్తుతం టీఆర్ఎస్ చేతిలో 90 శాసనసభ స్థానాలున్నాయని, మజ్లిస్ పార్టీకి 7 స్థానాలు పోతే రాష్ట్రంలోని 22 రిజర్వ్‌డ్ స్థానాల్లో కొన్నింటిలో బలహీనంగా ఉన్నామని, వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. కష్టపడితే విజయం సాధించవచ్చని సూచించారు. సిట్టింగ్‌లందరికీ టిక్కెట్లు కేటాయిస్తామని, ఎన్నికల విషయమై ఎవరికీ చింత అవసరం లేదని భరోసా ఇచ్చారు. ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండడంతో పాటు, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై వారికి అవగాహన కల్పించాలని ఆదేశించారు. అయితే రిజర్వ్‌డ్ నియోజకవర్గాల్లో కొంత బలహీనంగా ఉన్నట్లు సర్వే నివేదికలు చెబుతున్నాయన్న సీఎం వ్యాఖ్యల నేపథ్యంలో ఎక్కువ రిజర్వ్‌డ్ స్థానాలు ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపై చర్చోపచర్చలు సాగుతున్నాయి.

జిల్లాలో 80 శాతం రిజర్వ్‌డ్ స్థానాలే..

జిల్లాలో ఇల్లెందు, పినపాక, అశ్వారావుపేట, భద్రాచలం, కొత్తగూడెం నియోజకవర్గాలు ఉండగా వీటిలో కొత్తగూడెం మినహా మిగిలిన అన్ని నియోజకవర్గాలు ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానాలే. సిట్టింగ్‌లందరికీ సీట్లు కేటాయిస్తామని, అయితే కేవలం రిజర్వుడు నియోజకవర్గాల్లో మాత్రమే బలహీనంగా ఉన్నామని, వాటిపై మరింత కష్టపడాలని ముఖ్యమంత్రి చెప్పడంతో జిల్లాలో ప్రత్యేక చర్చ జరుగుతోంది. జిల్లాలో ఉన్న 5 నియోజకవర్గాల్లో ప్రస్తుతం కొత్తగూడెం, పినపాక, ఇల్లెందు, అశ్వారావుపేట నియోజకవర్గాలు టీఆర్ఎస్ చేతిలో ఉన్నాయి. ఒక్క భద్రాచలం నియోజకవర్గంలో మాత్రం సీపీఎం ప్రాతినిథ్యం వహిస్తోంది. ఈ నియోజకవర్గాల్లో కొత్తగూడెంలో మాత్రమే గత సార్వత్రిక ఎన్నికల్లో టీఆర్ఎస్ తరుపున జలగం వెంకట్రావు విజయం సాధించారు. పినపాక నుంచి పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట నుంచి తాటి వెంకటేశ్వర్లు వైఎస్సార్‌సీపీ తరుపున, ఇల్లెందు నుంచి కోరం కనకయ్య కాంగ్రెస్ పార్టీ తరుపున ఎన్నికై అనంతరం వారు ముగ్గురూ టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ నేపథ్యంలో సర్వే నివేదిక ప్రకారం అన్ని చోట్లా పరిస్థితి ఆశాజనకంగా ఉందన్న కేసీఆర్.. సిట్టింగ్‌లకు టిక్కెట్లిస్తామని చెబుతూనే కొన్ని రిజర్వ్‌డ్ స్థానాల్లో మాత్రమే బలహీనంగా ఉన్నామని, వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పడంతో టిక్కెట్ల కేటాయింపులో ఎలా ఉంటుందోననేది సర్వత్రా ఆసక్తికరంగా మారింది. బలహీనంగా ఉన్నవారెవరనే విషయమై రాజకీయ పరిశీలకులు చర్చించుకుంటున్నారు.

జాతీయ స్థాయి ఖోఖో పోటీలలో సత్తాచాటిన ఏజెన్సీ క్రీడాకారులు


క్రీడాకారులను అభినందిస్తున్న ఎస్సై, పోలీస్ సిబ్బంది

చర్ల: ఏజెన్సీ ప్రాంతానికి చెందిన ఖోఖో క్రీడాకారులు జాతీయ స్థాయిలో చత్తా చాటారు. రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన చర్ల మండల ఖోఖో క్రీడాకారులు తమిళనాడులో నిర్వహించిన జాతీయస్థాయి పోటీలలో పోరాడి తృతీయ స్థానంలో నిలిచారు. చర్ల మండలానికి చెందిన క్రీడాకారులు ఇటీవల రాష్ట్ర స్థాయిలో రూరల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు వరంగల్ జిల్లాలోని రంగసాయిపేటలో నిర్వహించిన అండర్– 22 ఖోఖో పోటీలలో చర్ల మండలానికి చెందిన క్రీడాకారులు పాల్గొని ప్రథమ స్థానంలో నిలువగా ఈనెల 25, 26, 27 తేదీలలో జాతీయ స్థాయిలో తమిళనాడులో నిర్వహించిన పోటీలలో తృతీయ స్థానంలో నిలిచారు. దీంతో మండలానికి చేరుకున్న క్రీడాకారులు ఎస్.వినోద్‌కుమార్, ఎస్.సాయివినయ్, జీ.వినోద్‌కుమార్, జీ.మనోజ్‌కుమార్, ఎం.నరేష్. ఐ.బుజ్జిబాబు, పీ వంశీరామ్, ఎన్.జగపతిబాబు, జీ.జోగారావు, కే.సమ్మయ్యలతో పాటు కోచ్ రవికుమార్‌లను చర్ల ఎస్సై తాళ్లపల్లి సత్యనారాయణ మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో అభినందించారు.

న్యాయవాదుల నిరసన


నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరైన న్యాయవాదులు

కొత్తగూడెం లీగల్: తమ సమస్యలు పరిష్కరించాలంటూ దశలవారీగా ఆందోళన చేస్తున్న న్యాయవాదులు మంగళవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనుబ్రోలు రాంప్రసాద్ మాట్లాడుతూ.. తమ సమస్యల పరిష్కారం కోసం వివిధ రూపాల్లో ఆంధోళన కొనసాగతుందని, ఇక మీదుట నిర్వహించే ఆం దోళనల్లో కూడా న్యాయవాదుల భాగస్వామ్యం ఉండాలని కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు శెట్టిపల్లి రామారావ, ఉపాధ్యక్షుడు గోపీకృష్ణ, కరుణాకర్, మల్లేశ్వరరావు, రామారావు, దుర్గారావు, రాజేష్, అన్నపూర్ణ, భానుప్రియ, శాంత తదితరులు పాల్గొన్నారు.

మాటలు కలిపారు.. మాయం చేశారు..

పెనుబల్లి(సత్తుపల్లి):

'పొద్దున్నే తినకపోతిని. కడుపు మాడుతోంది. తొందరగా ఇంటికెళ్లాలి' అనుకుంటూ, తమ జామాయిల్ తోట నుంచి బయటికొచ్చింది నెల్లూరి లక్ష్మి. ఆమెది, పెనుబల్లి మండలం మొండికుంట గ్రామం. మంగళవారం మొండికుంట–చౌడవరం గ్రామాల మధ్యనున్న తమ జామాయిల్ తోటలోకి ఎద్దులను మేతకు తోలుకుని వచ్చింది. వాటిని తోటలోకి పంపింది. బాగా ఆకలిగా ఉండడంతో వెంటనే వెనుదిరిగింది. తోట గేటు వద్దకు వచ్చింది. సరిగ్గా అప్పుడే ద్విచక్ర వాహనంపై ఎవరో ఇద్దరు యువకులు మొండికుంట వైపు నుంచి వస్తున్నారు. 'గీ పోరగాళ్లను ఎప్పుడూ సూళ్లేదు. మావూరోళ్లు కానట్టుంది' అనుకుంటూ ముందుకు కదిలింది. అంతలోనే ఆ వాహనం (పల్సర్) దగ్గరగా వచ్చి ఆగింది. వారి వైపు ఆమె ప్రశ్నార్థకంగా చూసింది.

''చౌడవరానికి దారెటు?''

ఆ వాహనంపై ఉన్న ఇద్దరు పోరగాళ్లలో ఒకడు అడిగాడు.

''అటువైపు''

ఆమె చెయ్యి చూపిస్తూ చెప్పింది.

''నీది ఇవ్వూరేనా..?'' ఇంకో పోరగాడు మాటలు కలిపాడు.

''ఇవ్వూరే'' చెప్పింది.

''ఎక్కడికెళ్లాలె..?'' అడిగింది.

''చౌడవరం. మాది ఇక్కడ కాదు. ఇటువైపు ఎప్పుడూ రాలె'' వెనుక కూర్చున్న పోరగాడు అన్నాడు.

''గీ జామాయిల్ తోట ఎవరిది..?'' ముందు కూర్చున్నోడి ప్రశ్న.

''మాదే'' ఆమె సమాధానం.

''బాగా దూపయితంది. మంచినీళ్లు ఇస్తవా..?'' ముందున్న పోరగాడు అడిగాడు. ఆమె సమాధానం చెప్పకుండా నీళ్ల బాటిల్ అందించింది. వాడు బాటిల్ ఎత్తి నెమ్మదిగా గుటకలేస్తూ తాగుతున్నాడు.

ఇంతలోనే...

ఇంకో పోరగాడు మెరుపు వేగంతో ఆమె మెడలోని బంగారపు నాన్‌తాడు లాక్కోవడం, ద్విచక్ర వాహనం వెనుకవైపు కూర్చోవడం, అది మెరుపు వేగంతో లంకాసాగర్ వైపు ఉరకడం.. అంతా క్షణాల్లోనే జరిగిపోయింది. లక్ష్మి నివ్వెరపోయింది. వెంటనే తేరుకుంది. గట్టిగా అరిచింది. ఎంత అరిస్తే మాత్రం ఏం ప్రయోజనం..! వినడానికి, రావడానికి అక్కడ ఎవరన్నా ఉంటేగా..?! అంతా నిర్మానుష్యం.

ఫిర్యాదు

ఆమె వెంటనే పోలీసులకు సమాచారమిచ్చిం ది. పోలీసులు కూడా ఏమాత్రం ఆలస్యం చేయకుండా వేగంగా స్పందించారు. సత్తుపల్లి రూరల్ సీఐ మడతా రమేష్, కల్లూరు ఎస్సై పవన్‌కుమార్ ఆధ్వర్యంలో రెండు బృందాలుగా తిరువూరు, కల్లూరు, సత్తుపల్లి, ఎర్రగుంట ప్రాంతాల్లో వాహనాలను తనిఖీ చేశారు. ఆ దుండగుల ఆచూకీ దొరకలేదు. ఆమె ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. ఆ గొలుసు, పుస్తెల బరువు 30 గ్రాములు ఉంటుంది.

రక్షణెలా..?!

ఎవరు రక్షణ ఇస్తారు? ఎవ్వరూ ఇవ్వరు. మనకు మనమే రక్షణ. మన అప్రమత్తతే మనకు రక్ష. నెల్లూరు లక్ష్మినే చూడండి. ఆమె ఉన్నది నిర్మానుష్య ప్రాంతం. చుట్టుపక్కల ఎవ్వరూ లేరు. ఇలాంటి చోటకు ఒంటరిగా వెళుతున్నప్పుడు ఆడవాళ్లంతా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. నెల్లూరు లక్ష్మి ఒక్కతే కాదు. గతంలో మన రెండు జిల్లాల్లో అచ్చం ఇలాగే కొన్ని ఘటనలు జరిగాయి. ఇక ముందు కూడా జరుగుతుండవచ్చు. అందుకే మనకి మనమే రక్షణ సృష్టించుకుందాం. ఇదిగో.. ఇలా....



- ఇలా ఒంటరిగా వెళ్లినప్పుడు బంగారపు పుస్తెల తాడుగానీ, నగలుగానీ ధరించకపోవడం మంచిది. పుస్తెల తాడు తీయడం ఇష్టం లేనివాళ్లు.. ప్రత్యామ్నాయంగా పసుపు తాడును మెడలో వేసుకుని, బంగారపు పుస్తెల తాడుని ఇంటిలో భద్రపరచడం మంచిది.
- పైన చెప్పినది సాధ్యపడదనుకుంటే.. గొలుసుకు, జాకెట్టుకు కలిపి పిన్నీసు పెట్టుకోవాలి.
- నెల్లూరి లక్ష్మి మాదిరిగా మీరు ఎప్పుడైనా ఒంటరిగా ఉన్నప్పుడు అపరిచితులు ఇలా బైక్‌పై వస్తుంటే ఒకింత జాగ్రత్తపడండి. ఆ వస్తున్న వారిని అనుమానించండి. వారు తమ వాహనాన్ని మీకు దగ్గరగా ఆపి పలకరిస్తుంటే అప్రమత్తంగా ఉండండి.
- వారి కదలికలను గమనిస్తుండండి. ఆకస్మికంగా దాడికి దిగితే భయంతో బిగుసుకుపోవద్దు. బెంబేలెత్తవద్దు. దిగ్భ్రాంతికి లోనవద్దు. ఆ వ్యక్తి/వ్యక్తుల ముఖ కవళికలను (మొహం, రంగు, ఎత్తు, లావు తదితరాలు) గుర్తుంచుకోండి. వారు వచ్చిన వాహనం రంగు, నంబర్, కంపెనీ తదితరాలను గమనించండి. ముందు వైపుగానీ/వెనుకవైపుగానీ ఏవైనా అక్షరాలుగానీ, గుర్తులుగానీ ఉన్నాయేమో చూడండి.
- ఆకస్మికంగా దాడి చేస్తే.. మీ చేతిలో ఏది ఉంటే దానితో వెంటనే ప్రతి దాడికి ప్రయత్నించండి. ఏదీ లేకపోతే.. గట్టిగా కొరికే ప్రయత్నం చేయండి. పారిపోతుంటే, కిందికి వంగి ఓ రాయిని గురి చూసి గట్టిగా విసిరేయండి.
- గట్టిగా అరవండి. చుట్టుపక్కల ఎవ్వరూ లేరన్న విషయం మీకు మాత్రమే తెలుసు. ఆ వచ్చిన వాడికిగానీ/వాళ్లకుగానీ తెలీదు కదా! అందుకే.. చుట్టుపక్కల మీ వాళ్లు ఉన్నట్టుగా ఊహించుకుని.. 'ఓరి ఓరి ఎల్లన్నో.. పుల్లన్నో.. మల్లన్నో... దొంగోడొచ్చాడు, గొలుసెత్తుకుపోతున్నాడు' అని గట్టిగా.. మీ శక్తికొద్దీ అరవండి. చుట్టుపక్కల జనం ఉన్నారన్న భయంతో.. తప్పించుకోవాలన్న ఆత్రుతతో ఆ ఆగంతకులు/దొంగలు కంగారులో పొరపాటు చేయవచ్చు. మీ గొలుసు పడేసి వెళ్లిపోవచ్చు. లేదా, (వారి ద్విచక్ర వాహనం కిందపడడమో, స్పీడ్‌గా గేర్ మార్చే ప్రయత్నంలో ఇంజిన్ ఆగిపోవడమో జరిగి) దొరికిపోవచ్చు.
- ఒంటరిగా వెళుతున్నప్పుడు చేతిలో కర్రగానీ, కారం పొడి ప్యాకెట్టుగానీ, మరేదైనా చిన్నపాటి ఆయుధంగానీ ఉంచుకుంటే ఆత్మ రక్షణగా పనికొస్తుంది.
- మీ చేతిలో కెమెరా ఫోన్ ఉన్నట్టయితే.. వేగంగా ఫొటోలు తీయడం వచ్చినట్టయితే.. ఆ పని చేయండి.
- సాధ్యమైనంత త్వరగా మీ ఊరోళ్లకు, దగ్గరలో ఎవరుంటే వారికి వెంటనే తెలియజేయండి. ఏమాత్రం ఆలస్యం చేయకుండా పోలీసులకు సమాచారమివ్వండి.
- ఈ అన్ని జాగ్రత్తలు కాకపోయినా.. కొన్నింటినైనా పాటిస్తే మీకు రక్షణ ఉంటుంది. మీ అప్రమత్తతే మీకు రక్షణ.

'నా లైఫ్ ఫెయిల్...'

కూసుమంచి(పాలేరు): పరీక్షల్లో పాస్.. ఫెయిల్ సాధారణం. జీవితంలోనూ అంతే. కొన్నిసార్లు కొన్నింటిలో పాస్ అవుతుంటాం. మరికొన్నిసార్లు మరికొన్నింటిలో ఫెయిల్ అవుతుంటాం. ఈ విషయం గ్రహించలేని ఓ యువకుడు తన నిండు ప్రాణాన్ని బలి తీసుకున్నాడు. మండలంలోని కోక్యాతండాకు చెందిన హలావత్ ఉపేందర్ (27) 'ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. తండాకు చెందిన హలావత్ మల్సూర్ పెద్ద కుమారుడు ఉపేందర్, డీఫార్మసీ.. రెండో కుమారుడు వీరన్న ఎంబీబీఎస్ పూర్తిచేశారు. మంగళవారం మధ్యాహ్నం ఇంటి ముందు ఆవరణలో ఉపేందర్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంట్లోనే నిద్రిస్తున్న సోదరుడు, ఇంటి పక్కవారు గమనించి కిందికి దించేసరికే ప్రాణాలు కోల్పోయాడు. అతడి చేతిలోని కాగితంపై 'నా లైఫ్ ఫెయిల్' అని రాసి ఉంది. ఎస్ఐ రఘు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మహిళపై దాడి : కేసు నమోదు

ఖమ్మంరూరల్: మండలంలోని బారుగూడెం గ్రామస్తురాలు చైతన్యపై దాడి చేసిన అదే గ్రామానికి చెందిన అంబాల నాగేశ్వరరావుపై కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాలు.. రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న చైతన్యపై, రాయితో నాగేశ్వరరావు దాడి చేశాడు. ఆమెకు గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఆమెను ఆస్పత్రిలో చేర్పించారు. చైతన్య ఫిర్యాదుతో నాగేశ్వరరావుపై ఎస్ఐ ఎం.చిరంజీవి కేసు నమోదు చేశారు.

యువకుడి దుర్మరణం

పాల్వంచ: మోటర్ సైకిల్‌ను లారీ ఢీకొన్న ప్రమాదంలో యువకుడు మృతిచెందాడు. మంగళవారం రాత్రి పాలవ్వంచలో ఈ దుర్ఘటన జరిగింది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాలు... కేటీపీఎస్ ఓ అండ్ ఎం కర్మాగారంలోని కోల్ ప్లాంట్‌లో పీఏగా పనిచేస్తున్న శ్యాంపూరి నాగేశ్వరరావు 'ఏ' కాలనీలో నివాసముంటున్నారు. ఆయన పెద్ద కుమారుడు సాయి ప్రకాష్(యిర్మియా)(17) ఫోటోలు ప్రింట్ వేయించుకునేందుకు కొత్తగూడెం కలర్ ల్యాబ్‌కు ఒక్కడే మోటార్ సైకిల్‌పై మంగళవారం సాయంత్రం వెళ్లాడు.

పని ముగించుకుని తిరిగొస్తున్నాడు. నవభారత్ ఎస్‌వీ మెస్ సమీపంలో రివర్స్ చేస్తున్న లారీ, ఈ మోటార్ సైకిల్‌కు తగిలింది. సాయి ప్రకాష్ కిందపడ్డాడు. తీవ్ర గాయాలయ్యాయి. లారీ డ్రైవర్ వెంటనే అక్కడి నుంచి పరారయ్యాడు. సాయి ప్రకాష్‌ను స్థానికులు వెంటనే దగ్గరలోగల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాడు. అతడు అప్పటికే మృతిచెందినట్టుగా వైద్యులు చెప్పారు. ఇటీవలనే సాయి ప్రకాష్ ఇటీవల ఐటీఐ పూర్తి చేశాడు. ప్రస్తుతం ఖాళీగా ఉంటున్నాడు. ఫొటోగ్రఫీ అతని హాబీ. పట్టణ ఎస్ఐ కరుణాకర్‌రావు వివరాలు సేకరిస్తున్నారు.



సాయి ప్రకాష్ మృతదేహం

ఆర్‌ఎంపీ వైద్యం వికటించి చిన్నారి మృతి



లావణ్యశ్రీ మృతదేహం

ఇల్లెందురూరల్: ఆర్‌ఎంపీ వైద్యం వికటించడంతో చిన్నారి మృతిచెందింది. ఆమె కుటుంబీకులు తెలిపిన వివరాలు.. ఇల్లెందు మండలంలోని రొంపేడు పంచాయతీ దొంగచింతల గ్రామానికి చెందిన కారపటి శ్రీను, సమ్మక్క దంపతుల ఏడేళ్ల పాప లావణ్యశ్రీ అనారోగ్యంతో బాధపడుతోంది. కొమురారంలోని ఆర్‌ఎంపీ వైద్యుడి వద్దకు తీసుకెళ్లారు. తన ఆసుపత్రిలోనే గల ల్యాబ్(దీనికి అనుమతులు లేవు)లో రక్త పరీక్షలు నిర్వహించాడు. మలేరియా, కామెర్లు సోకాయని చెప్పారు. ఇంజక్షన్లు ఇచ్చారు. గ్లూకోజ్‌లు పెట్టారు. ఆ తరువాత.. రోగం ముదిరిందని, ఖమ్మం తీసుకెళ్లాలని చెప్పారు. ఖమ్మం తీసుకెళుతుండగా మార్గమధ్యలో పాప మృతిచెందింది. ఆర్‌ఎంపీ మాత్రం.. పాప మృతికి తన వైద్యం కారణం కాదని చెబుతున్నారు. పాప కుటుంబీకులు, బంధువులు కలిసి ఆ ఆర్‌ఎంపీ వైద్యుడి ఇంటి ముందు ధర్నాకు దిగారు. ''ముందు దహన సంస్కారాలు కానివ్వండి. ఆ తర్వాత కూర్చుని మాట్లాడుకుందాం'' అని వారిని అతడు పంపించేశాడు.

జ్వరంతో మహిళ మృతి

మధిర: మండలంలోని మాటూరుపేట గ్రామస్తురాలు ఉప్పెర్ల సిరివెన్నెల (30), తీవ్ర జ్వరంతో మంగళవారం మృతిచెందింది. ఆమె భర్త సుదర్శన్ ఆ గ్రామంలోని సీఎస్ఐ చర్చి పాస్టర్‌గా పనిచేస్తున్నారు. సిరివెన్నెలకు సోమవారం ఒక్కసారిగా విష జ్వరం వచ్చింది. మధిరలోని ప్రైవేటు ఆస్పత్రిలో భర్త చేర్పించారు. పరిస్థితి విషమించడంతో ఖమ్మంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఆమె అక్కడే మంగళవారం మృతిచెందింది. ఈ దంపతులకు నాలుగేళ్ల వయసున్న కుమార్తె ఉంది.

దాడిలో గాయపడిన యువకుడి మృతి

చుంచుపల్లి(కొత్తగూడెం): రెండు కుటుంబాల మధ్య గొడవ చినికి చినికి గాలి వాన మారడంతో ఒకరు మృతిచెందాడు. చుంచుపల్లిలోని వెంకటేశ్వర కాలనీలో మంగళవారం ఇది జరిగింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్సై వరుణ్‌ప్రసాద్ తెలిపిన వివరాలు.. వెంకటేశ్వర కాలనీకి చెందిన బానోత్ రవితేజ(26), పక్కనే నివాసముంటున్న బండారి కృష్ణ మధ్య శనివారం అర్ధరాత్రి చిన్న గొడవ జరిగింది. కోపోద్రిక్తుడైన రవితేజ.. బండారి కృష్ణ కుటుంబీకులపై కత్తితో దాడికి వెళ్లాడు. అదే కత్తిని బండారి కృష్ణ లాక్కుని రవితేజపై దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన రవితేజ, అదే రోజు రాత్రి హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి కుటుంబీకులు తరలించారు. అతడు అక్కడే ఆదివారం మృతిచెందాడు. ఇతడి తమ్ముడు బానోత్ రవీందర్ ఫిర్యాదుతో బండారి కృష్ణ, బండారి ఇందు, బూర్గుల రాధపై ఎస్సై వరుణ్ ప్రసాద్ కేసు నమోదు చేశారు. దర్యాప్తు జరుపుతున్నారు. రవితేజకు భార్య, కుమారుడు ఉన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

బూర్గంపాడు(పినపాక): రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఆటోను మంగళవారం ఇరవెండి వద్ద సివిల్ సఫ్లై అధికారులు పట్టుకున్నారు. మణుగూరు మండలం రామాంజవరం నుంచి భద్రాచలం అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారన్న సమాచారంతో సివిల్ సఫ్లై అధికారులు మాటు వేసి ఆటోను పట్టుకున్నారు. దాని డ్రైవర్ రావుల శ్రీనివాసరావుపై 6ఏ కింద కేసు నమోదు చేశారు. ఆటోను బూర్గంపాడు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బియ్యాన్ని బూర్గంపాడులోని రేషన్ షాపులో అప్పగించారు. ఈ దాడుల్లో పాల్వంచ, భద్రాచలం, అశ్వారావుపేట సివిల్ సఫ్లై డిప్యూటీ తహసీల్దారులు భగవాన్‌రెడ్డి, శేషుకుమార్, రాగం ప్రసాద్ పాల్గొన్నారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, ముంబైలల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి. ఉత్తరాఖండ్, కేరళ, కర్ణాటక, ఒడిశా, తూర్పు రాజస్తాన్, ఈశాన్య రాష్ట్రాల్లో ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుంది. దక్షిణ తమిళనాడు, జమ్మూ కశ్మీర్ వాయవ్య ప్రాంతం మినహా దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తాయి.

ఖమ్మం జిల్లా వాతావరణం

గరిష్టం కనిష్టం

32.6°/24.6°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.4	27.0
కోల్‌కతా	32.8	25.6
బెంగళూరు	26.6	20.6
ముంబై	28.2	24.1
చెన్నై	33.8	25.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కర్నూలు	33.7/24.3	రాజమండ్రి	30.9/25.5
ఒంగోలు	33.7/24.3	తాడేపల్లిగూడెం	30.9/25.5
అనంతపురం	33.6/24.7	వరంగల్	30.7/24.5
చిత్తూరు	33.5/25.4	కరీంనగర్	30.6/24.8
తిరుపతి	33.5/25.4	శ్రీకాకుళం	30.5/25.0
నెల్లూరు	33.4/25.0	విజయనగరం	30.5/25.0
కడప	33.2/25.0	ఆదిలాబాద్	30.1/22.1
విజయవాడ	33.0/24.5	విశాఖపట్నం	29.7/24.4
గుంటూరు	32.2/24.6	హైదరాబాద్	29.0/22.1
నల్లగొండ	31.6/23.6	రంగారెడ్డి	29.0/22.1
ఖమ్మం	31.6/21.0	నిజామాబాద్	28.9/23.9
కాకినాడ	31.1/25.0	మెదక్	28.8/21.2
ఏలూరు	30.9/25.5	మహబూబ్‌నగర్	28.7/22.1

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.09.30 కథ
మ.12.00 నాయకుడు
మ.03.00 అమ్మాయి బాగుంది
సా.06.00 నీ స్నేహం
రా.09.00 ఆటాడిస్తా




మూవీస్ నౌ
ఉ.06.15 ఇన్‌టు ద స్టార్మ్
ఉ.08.00 మిస్టర్ నైస్ గై
ఉ.09.50 స్పిసిస్
మ.01.40 డై అనదర్ డే
రా.09.00 వాల్-ఈ




హెచ్‌బీవో
ఉ.07.43 ఎక్స్ ఎక్స్ ఎక్స్
ఉ.11.28 షావోలిన్ సాసర్
మ.03.10 సూసైడ్ స్క్వాడ్
సా.05.15 ద హ్యాంగోవర్-3
రా.09.00 మంకీ ట్రబుల్



సోనీ పిక్స్
ఉ.06.00 స్పైడర్ మ్యాన్
ఉ.08.24 మెన్ ఇన్ బ్లాక్ 3
ఉ.10.35 ద మమ్మీ రిటర్న్స్
సా.05.56 వార్‌క్రాఫ్ట్
రా.11.00 వోల్ఫ్ టోటెమ్



మా మూవీస్
ఉ.07.00 నా బంగారు తల్లి
ఉ.09.00 ఒకటో నంబర్ కుర్రోడు
మ.12.00 రాజేశ్వరి కల్యాణం
మ.03.00 రౌద్రం
సా.05.00 విల్లా



జీ యాక్షన్
ఉ.07.07 స్టైల్
ఉ.11.08 ఇన్సాఫ్
మ.02.04 శివమ్
రా.08.00 ప్లాట్‌ఫామ్
రా.11.05 ఇన్సానియత్

తిరుమల సమాచారం

తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 8 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – 3, రూ.50 గదులు – 7 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు – 25 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు – 10 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం – 200ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం – 230 ఖాళీ ఉన్నాయి

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం



భద్రాద్రి సమాచారం

తెల్లవారుఝామున 4.30 దేవాలయం తెరచుట
5.30 నుంచి 7.00 వరకు దర్శనం ఉండదు
7.00 నుంచి స్వామి వారి దర్శనం ప్రారంభం
7.00 నుంచి 8.00 వరకు అభిషేకం(భద్రుని మండపంలో)
9.00 నుంచి 11.30 వరకు కళ్యాణ సహస్ర నామార్చన
మధ్యాహ్నం 1.00 నుంచి 3.00 వరకు ఆలయం మూసివేత
3.00 నుంచి 9.00 వరకు దైవదర్శనం
రాత్రి 7.00 నుంచి 8.00 వరకు దర్బారు సేవ
9.00 గం.లకు ఆలయం మూసివేత

మార్కెట్ ధరలు

క్వింటాల్‌కి రూ.లలో

ఖమ్మం వ్యవసాయమార్కెట్‌లో మంగళవారం పంట ఉత్పత్తుల ధరలు

	గరిష్ఠ	కనిష్ఠ
మొక్కజొన్న	1,250	1,250
పెసలు	4,700	3,000
కందులు	4,355	3,700
మినుములు	--	--
బొబ్బర్లు	--	--
వేరుశనగ	--	--
ఎండుమిర్చి	4,900	2,500
మిర్చి తాలు	1,500	1,000
పత్తి	5,050	3,800

–ఖమ్మం, వ్యవసాయం

చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	144	168

పాడి-పంట

తెగుళ్లు..సస్యరక్షణ చర్యలు

వ్యవసాయ సూచనలు

పత్తిలో ఎండుతెగుళ్లు..

- ఆగస్టు నెలలో బెట్ట వాతావరణ పరిస్థితులు, అకస్మాత్తుగా కురిసిన అధిక వర్షాలకు చాలాచోట్ల పత్తి పంటలో ఎండు తెగులు లేదా వడలు తెగులు ఆశించింది.
- మొక్కలు అక్కడక్కడా గుంపులుగా వడలిపోయి ఎండిపోవడం, ఆకు రాల్చడం, కొన్ని చనిపోయి కనిపిస్తున్నాయి.
- చాలాసార్లు వేరు వ్యవస్థ బాగున్నప్పటికీ ఇలా వడలిపోతాయి. దీనిని పారావిల్ట్ అంటారు. ఇది సాధారణంగా దీర్ఘకాలం బెట్ట ఉన్నప్పుడు, ఎక్కువకాలం అధిక వర్షాలు కురిసినప్పుడు జరుగుతుంది.
- ముఖ్యంగా దీర్ఘకాలిక బెట్ట తర్వాత అకస్మాత్తుగా అధిక వర్షాలు కురిసినప్పుడు ఇలా చోటు చేసుకుంటుంది. చేనులో అక్కడక్కడా మొక్కలువడలడం గమనించిన వెంటనే ఈ చర్యలు చేపట్టాలి.







- వడలిన మొక్కల చుట్టూ, మంచి మొక్కల చుట్టూ వేరు వ్యవస్థ తడిచేలా భూమిని మందు ద్రావణంతో (30 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్, 1గ్రా. స్ట్రెప్టోసైక్లిన్ 10 లీటర్ల నీటికి కలిపి) బాగా తడపాలి.
- వారం రోజుల వ్యవధిలో బావిస్టిన్ 1గ్రా.లీటరు నీటికి కలిపి మొక్కల చుట్టూ తడపాలి.
- పాక్షికంగా వడలినవి తిరిగి కొంత వరకు మంచిగా అయ్యే అవకాశముంది.
- తెగులు ఇంకా ఎక్కువ వ్యాప్తి చెందకుండా ఉండేందుకు ఈ చర్య ఉపయోగపడుతుంది. పైవిధంగా భూమిని తడపడంతో పాటు చేనుపై లీటరు నీటికి 2.5గ్రా.సాఫ్/ కాంపానియన్ (కార్బండిజమ్, మ్యాంకోజెట్ కలిసిఉన్న మందు) మరియు 10గ్రా.మల్లికె./ పాలీఫీడ్ కూడా పిచికారీ చేస్తే బాగుంటుంది.
- అనుకూల వాతావరణ పరిస్థితి రాగానే చేనులో గొర్రు, గుంటకల ద్వారా అంతరకృషి చేసి మొక్కల వేరు వ్యవస్థకు గాలి సోకేలా చేయాలి. దీని వలన చేను త్వరగా కోలుకొని అభివృద్ధి చెందుతుంది.

సోయా చిక్కుడులో పెంకు పురుగు..

- ఈ పురుగు కాండమును, పక్కకొమ్మ లోపలి పదార్థామును తిని నష్టపరుస్తుంది. దీంతో కొమ్మ చివర్లు ఎండిపోతాయి. ఈ పురుగు నష్టపరిచే లక్షణాన్ని గుర్తించాలంటే కాండంపై రెండు పాముగాట్లు లాంటి గీతలు ఉంటాయి.
- దీని నివారణకు లీటరు నీటికి క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ లేదా ప్రొఫెనోఫాస్ 2మి.లీ. లేదా ట్రైజోఫాస్ 1.5 మి.లీ. లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 0.3 మి.లీ. ఏదైనా ఒక మందును పిచికారీ చేయాలి.
- ఉధృతి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఫోరేట్ 10 జీ. గుళికలను ఎకరానికి 4 కిలోలు లేదా కార్బోఫ్యూరాన్ 3జీ. గుళికలు 10–12 కిలోలు వేసుకోవాలి.

వరిలో..

- నారుమడిలో కాండం తొలుచు పురుగు ఉధృతి పెరిగే సూచనలు ఉన్నాయి. నివారణకు నారు విత్తడానికి వారం రోజుల ముందు కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు సెంటు నారుమడికి 160 గ్రాముల చొప్పున ఇసుకలో కలిపి వేయాలి.
- వరిలో ముదురు నారు అనగా 40 రోజులు లేదా ఆపైన వయస్సుగల నారు వేసే పరిస్థితుల్లో కుదురు దగ్గరదగ్గరగా అనగా ఒక చదరపు మీటరుకు 44 కుదుర్లు ఉండాలి.
- ఒక్కో కుదురుకు 4–5 మొక్కలు ఉండేలా నాటుకోవాలి.
- ముదురు నారు వేసేవారు కొనలు తుంచి నాటాలి.
- ముదురు నారు నాటిన పరిస్థితుల్లో నత్రజని ఎరువును సిఫార్స్ చేసినదానికి 25శాతం అదనంగా వాడాలి.
- నత్రజని ఎరువును 70 శాతం నాటిన వారం రోజుల్లో మిగిలిన 30శాతం అంకురం ఏర్పడే దశల్లో వేయాలి.

విస్తరణ సంచాలకులు, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్

భవిష్యం

మేషం: ముఖ్యమైన కార్యక్రమాలు ముందుకు సాగవు. ధనవ్యయం. ముఖ్య నిర్ణయాలలో మార్పులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహవంతంగా ఉంటాయి.

వృషభం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం. ఆధ్యాత్మిక చింతన. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు ఊపందుకుంటాయి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.



మిథునం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. పాత సంఘటనలు గుర్తుకు తెచ్చుకుంటారు. విద్యావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో కొత్త ఆశలు.

కర్కాటకం: ఎంత శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు నిలకడగా ఉండవు. ఆధ్యాత్మిక చింతన. అనారోగ్య సూచనలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి.

సింహం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. దూరప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువర్గంతో అకారణ వైరం. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

కన్య: అనుకున్న పనులు విజయవంతంగా సాగుతాయి. ఆర్థిక ప్రగతి. వస్తులాభాలు. చిన్ననాటి స్నేహితుల కలయిక. విందువినోదాలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: కొత్త రుణాలు చేస్తారు. ఆలోచనలు నిలకడగా ఉండవు. బంధుమిత్రులతో విభేదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు నిరాశ కలిగిస్తాయి. ఉద్యోగులకు అదనపు పనిభారం.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. రాబడి ఆశాజనకంగా ఉంటుంది. సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. కొన్ని వివాదాల నుంచి బయటపడతారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలత.

ధనుస్సు: ఆదాయం అంతగా కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. వ్యాపార విస్తరణ యత్నాలు మందగిస్తాయి. ఉద్యోగులకు శ్రమాధిక్యం.

మకరం: నూతన కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఆహ్వానాలు అందుతాయి. ముఖ్య నిర్ణయాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

కుంభం: చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. పాత బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలు సంతృప్తినిస్తాయి.

మీనం: రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆరోగ్య, కుటుంబసమస్యలు. వ్యయప్రయాసలు. మిత్రుల నుంచి ఒత్తిడులు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

– సింహంభట్ల సుబ్బారావు

నమో ఏకదంతాయ..



సురక్ష ఆస్పత్రి వీధిలోని మండపంలో పూజలో పాల్గొన్న భక్తులు



చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పక్కన..



కొత్తగూడెంటౌన్: గణేష్ నవరాత్రి ఉత్సవాలు మంగళవారానికి ఐదోరోజుకు చేరుకున్నాయి. ఆది నాయకుడికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పట్టణ పరిధిలోని సూపర్‌బజార్ సెంటర్, పోస్టాఫీస్ సెంటర్, బస్టాండ్ సెంటర్, హెడ్డాఫీస్ ఏరియా, రామవరం, రుద్రంపూర్, చిట్టి రామవరం, గంగాబిషన్‌బస్తీ, గాజులరాం బస్తీ, హనుమాన్ బస్తీ, రామటాకీస్ ఏరియా,చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల్లో అభిషేకాలు, అన్నదానాలు చేశారు.



కూలీలైన్ వాటర్ ట్యాంకు వద్ద శ్రీకృష్ణుడి వేషధారణలో గణపతి



గణేష్ బస్తీలో..

న్యూస్‌బాక్స్

అంగన్‌వాడీ టీచర్లు సమయపాలన పాటించాలి

జూలూరుపాడు: అంగన్‌వాడీ టీచర్లు సమయపాలన పాటించాలని చంద్రుగొండ ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ సీహెచ్.ఎన్.నిర్మలజ్యోతి అన్నారు. మంగళవారం మండల కేంద్రం జూలూరుపాడు ఎస్సీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో సెక్టారు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జూలూరుపాడు సెక్టారు సూపర్‌వైజర్ నాగమణి, అంగన్‌వాడీ టీచర్లు విజయలక్ష్మి, పుల్లమ్మ పాల్గొన్నారు.

హుస్సేన్‌ను అభినందించిన జెన్‌కో డైరెక్టర్

పాల్వంచ: ఇటీవల శ్రీలంక దేశంలో జరిగిన అంతర్జాతీయ స్థాయి జానపద పాటల పోటీల్లో ప్రథమ బహుమతి సాధించిన కేటీపీఎస్ ఓఅండ్‌ఎం ఉద్యోగి సిద్దెల హుస్సేన్‌ను మంగళవారం జెన్‌కో డైరెక్టర్ సీ.రాధకృష్ణ అభినందించారు. సీఈ జాటోతు సమ్మయ్య, గేమ్స్ సెక్రటరీ వై.వెంకటేశ్వర్లు, స్పోర్ట్స్ కౌన్సిల్ ట్రెజరర్ కల్తి నర్సింహారావు, కల్చరల్ సెక్రటరీ డి,సారయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు భూమి కేటాయించాలి

సూపర్‌బజార్(కొత్తగూడెం): జిల్లాలోని మణుగూరు మండలం సమితిసింగారం సర్వే నెం.314లో ఉన్న ప్రభుత్వ భూమిని నిరుపేద కుటుంబాలకు పంపిణీ చేయాలని కోరుతూ బహుజన యునైటెడ్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు ఇ.నామానాయక్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఎం.సత్యనారాయణ, వి.సుబ్బారావు, చల్లా కమల, పాషా, సరస్వతి పాల్గొన్నారు.

వసతిగృహ సిబ్బందికి యూనిఫాం అందజేత

పాల్వంచ: ఆశ్రమ గిరిజన పాఠశాలలు, హాస్టళ్లల్లో పనిచేస్తున్న నాలుగో తరగతి ఉద్యోగులకు యూనిఫాం దుస్తులను అసిస్టెంట్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ లక్ష్మణ్‌బాబు మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు తిరుమల రావు, పవన్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో దుక్కిటెద్దు మృతి

జూలూరుపాడు: మండలంలో పాపకొల్లు గ్రామ పంచాయతీ జడలచింతలో మద్దెబోయిన నాగేశ్వరరావు చెందిన దుక్కిటెద్దు విద్యుదాఘాతంతో మృత్యు వాత పడిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది.

పత్తి పంట ధ్వంసం

జూలూరుపాడు:

జూలూరుపాడుకు చెందిన ముదిగొండ సత్యం అనే రైతు పత్తి పంటను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన సంఘటనపై స్థానిక పోలీస్‌లు మంగళవారం కేసు నమోదు చేశారు. ఎస్‌ఐ ఇళ్ల రాజేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ముదిగొండ సత్యం అనే రైతు 3.27 ఎకరాల విస్తీర్ణంలో పత్తి పంటను సాగు చేశాడు. మంగళవారం ఉదయం పొలంకు వెళ్లి పత్తి చేను చూడగా.. మొక్కలు పీకివేసి ధ్వంసం చేసి ఉండటాన్ని గమనించాడు. కారేపల్లి మండలం గంపెళ్లగూడెం గ్రామానికి చెందిన ముదిగొండ రవికి ముదిగొండ సత్యం మధ్య భూవివాదం నెలకొన్నది. ఈ నేపథ్యంలోనే ముదిగొండ రవి పత్తి పంటను ధ్వంసం చేసి ఉంటాడనే అనుమానాన్ని వ్యక్తం చేస్తూ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్‌ఐ చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

కరివారిగూడెం చెరువు శిఖాన్ని కాపాడాలి

సూపర్‌బజార్ (కొత్తగూడెం): జూలూరుపాడు మండల పరిధిలోని కరివారిగూడెం చెరువు శిఖం భూమిని కాపాడాలని డీఆర్‌ఓకు తెలంగాణ సేవాలాల్ జన సమితి ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందచేశారు. తిరుపతయ్యనాయక్, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఏకపక్షంగా బెన్‌ఫిట్స్ ప్రకటించడం తగదు

సూపర్‌బజార్(కొత్తగూడెం): యూనియన్ ప్రతినిధులతో చర్చలు జరపకుండా, అభిప్రాయాలు సేకరించకుండా ఏకపక్షంగా బెన్‌ఫిట్లను ప్రకటించడం సరైన పద్ధతి కాదని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కంచర్ల జమలయ్య అన్నారు.
రుద్రంపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం ఏఐటీయూసీ అనుబంధ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జనరల్‌బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏ ప్రాతిపదికన అంగన్‌వాడీ టీచర్లకు రూ.60 వేలు, ఆయాలకు రూ.30 వేలు ప్రకటించారో చెప్పాలని కోరారు. సీపీఐ చుంచుపల్లి మండల కార్యదర్శి శ్రీనివాస్, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి పిట్టల రాంచందర్, అసోసియేషన్ నాయకురాళ్లు కనకమ్మ, కృష్ణమ్మ, అనూష, పాల్గొన్నారు.

గోల్డ్ మెడల్ సాధించాలి

కొత్తగూడెంటౌన్: జాతీయ యోగా పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించి జిల్లాకు పేరు తీసుకురావాలి సింగరేణి మహిళా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.శైలజారఘ్నూన్సి విద్యార్థులకు సూచించారు. అల్ ఇండియా యోగా కల్చరల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 30వ జాతీయస్థాయి యోగా పోటీలకు ఎంపికైన అనుశ్రీ, ఆశమైలను సింగరేణి కళాశాల ప్రిన్సిపల్ ఎస్. శైలజా ఝూన్సి మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో జి.చంద్రశేఖర్, ఆలేఖ్య, ఉపాధ్యాయునిలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్‌లో చేరాలి

జూలూరుపాడు: బడి మధ్యలో మానేసిన వారంతా ఓపెన్ స్కూల్‌లో చేరాలని ఎంఈఓ గుగులోతు వెంకట్ పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఓఎస్ఎస్ సెంటర్‌లో గోడ పత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏఐ సెంటర్ కోఆర్డినేటర్ జెట్టి రాంబాబు, అసిస్టెంట్ కోఆర్డినేటర్ ఎం.చిన్నబాబు, ఉపాధ్యాయురాలు రాజేశ్వరి పాల్గొన్నారు.



పాల్వంచ లక్ష్మీదేవిపల్లి సోములగూడెం గ్రామపంచాయతీ వీధుల్లో ఇటీవల పడిన వర్షాలకు రోడ్లన్నీ అధ్వానంగా మారాయి. మట్టి రోడ్లు బురదమయంగా మారడం వల్ల పాదాచారులు, ద్విచక్ర వాహనదారులు నడవడానికి ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసిన కూడా పట్టించుకోవడం లేదు.

ఎం.అనిల్, సోములగూడెం

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9949702944

బుధవారం । ఆగస్టు । 30 । 2017 సాక్షి

నేటి నుంచి ఎంపీ పొంగులేటి పర్యటన

ఖమ్మం: ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం నుంచి జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదలైంది. బుధవారం ఉదయం 11 గంటలకు మధిర రెడ్డి గార్డెన్స్‌లో మధిర నియోజకవర్గ కన్వీనర్ బొమ్మెర రామ్మూర్తి అధ్యక్షతన జరిగే నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశానికిము ఎంపీ ఖ్య అతిథిగా హాజరవుతారు. సాయంత్రం 4 గంటలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి నాయుడుపేటలోని రామ్‌లీలా ఫంక్షన్ హాల్లో పాలేరు నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశానికి హాజరవుతారు. గురువారం మధ్యాహ్నం ఒంటిగంటకు దమ్మపేటలోని గుట్టగుడి వద్ద ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగే నియోజకవర్గ ముఖ్యనాయకుల సమావేశానికి మంత్రి తుమ్మలతో కలిసి పాల్గొంటారు. అనంతరం మంత్రితో కలిసి అంకంపాలెంలో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పనులను ప్రారంభిస్తారు. శుక్రవారం ఖమ్మం, భద్రాద్రి జిల్లాలో జరిగే పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యక్రమాలకు హాజరవుతారు. ఈ మూడురోజులు రెండు జిల్లాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

రామయ్యకు వైభవంగా నిత్య కల్యాణం





వేడుకను తిలకిస్తున్న భక్తులు, (ఇన్‌సెట్) స్వామి వారికి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం: భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారికి మంగళవారం నిత్యకల్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలో భాగంగా ఆలయ ప్రాంగణంలోని భద్రుని మండపంలో స్వామి వారికి స్నపన తిరుమంజనం నిర్వహించారు. తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయ తలుపులు తెరిచి గర్భగుడిలో స్వామి వారికి సుప్రభాత సేవ, సేవా కాలం, ఆరాధన తదితర పూజలు చేశారు. పవిత్ర గోదావరి నది నుంచి అర్చకులు, ఆస్థాన విద్యాంశుల మంగళ వాయిద్యాల నడుమ తీసుకొచ్చిన గోదావరి పుణ్య జలాలతో భద్రునిగుడి లో స్వామి వారి పాదుకుల వద్ద అభిషేకం నిర్వహించారు. శ్రీసీతారామ చంద్రస్వామి వారి మూర్తులకు అంతరాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ప్రత్యేక పల్లకిపై మేళ తాళాల నడుమ గర్భగుడి నుంచి ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఆలయ ప్రాకార మండపంలో ఆశీనులు చేసిన స్వామివారికి ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం చేశారు. శ్రీసీతారాముల వారికి ప్రత్యేక పూజలు జరిపించారు. స్వామి వారికి కంకణధారణ, యజ్ఞోపవేత ధారణ, అమ్మవారికి కంకణధారణ, యోత్రధారణ గావించారు. కల్యాణంలో పాల్గొన్న భక్తుల గోత్రనామాలను స్వామి వారికి విన్నవించారు. అనంతరం వేద పండితుల వేద మంత్రోచ్చరణల మధ్య అర్చకులు అత్యంత వైభవోపేతంగా రామయ్యకు నిత్యకల్యాణం జరిపించారు. కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు స్వామి ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు పొడిచేటి జగన్నాథాచార్యులు, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రామయ్యను దర్శించుకున్న ఎలక్షన్ కమిషనర్

భద్రాచలం: భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి వారిని తెలంగాణ ప్రభుత్వ ఎలక్షన్ కమిషనర్ నాగిరెడ్డి మంగళవారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ ప్రాంగణంలోని ధ్వజస్థంభ వద్ద పూజలు చేసిన అనంతరం అంతరాలయంలోని మూలవరుల వద్ద ప్రత్యేకపూజలు నిర్వహించుకున్నారు. ఆలయం ప్రాంగణంలో ఉన్న శ్రీ లక్ష్మీతాయారమ్మ వారిని, ఆంజనేయస్వామివారిని సందర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ విశిష్టతను అర్చకులు ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట భద్రాచలం ఆర్డీవో బీ శివనారాయణరెడ్డి, ఎంపీడీవో రమాదేవి, తహశీల్దార్ పీవీ రామకృష్ణ, గ్రామ పంచాయతీ ఈవో శ్రీనివాసరావు, ఎస్ఐ కరుణాకర్, ఆర్ఐ గణేష్ తదితరులు పాల్గొన్నారు.



రామున్ని దర్శించుకున్న నాగిరెడ్డి

టీసీటీఎన్‌జీవోస్ కార్యవర్గం ఎన్నిక



వంగా వెంకటేశ్వరరావు



కె.లక్ష్మీదేవి

ఖమ్మంవ్యవసాయం: తెలంగాణ కమర్షియల్ ట్యాక్సెస్ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ (టీసీటీఎన్ జీవోస్) ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అసోసియేషన్ ప్రస్తుత ప్రెసిడెంట్ కోలా రాంబాబు ఉద్యోగ విరమణ చేస్తున్నందున ఆయన స్థానంలో వంగా వెంకటేశ్వరరావును, కార్యదర్శిగా లక్ష్మీదేవిని ఎన్నుకున్నారు. అసోసియేట్ అధ్యక్షుడిగా టి.రాంబాబును ఎన్నుకున్నారు. నాయకుడు రామయ్య, టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కారు బోల్తా

టేకులపల్లి(ఇల్లెందు): అదుపు తప్పి కారు బోల్తాపడింది. పాల్వంచకు చెందిన కారు(ఏపీ10 ఎల్ 5335)లో ముగ్గురు వ్యక్తులు టేకులపల్లి మీదుగా మంగళవారం ఖమ్మం వెళుతున్నారు. ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు దాటిన తరువాత సమ్మక్క గద్దెల వద్ద ఎదురుగా వేగంగా లారీ వస్తోంది. దానిని తప్పించే ప్రయత్నంలో కారుకు సడన్ బ్రేక్ వేశారు. అది అదుపు తప్పి రోడ్డు పక్కనున్న విద్యుత్ స్తంభానికి తగిలింది. ఆ తరువాత రోడ్డు పక్కనున్న లోయలో బోల్తాపడింది. కారులోని ముగ్గరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు.

లారీ ఢీకొని డ్రైవర్ మృతి

సత్తుపల్లి: లారీ ఢీకొన్న ప్రమాదంలో మరో లారీ డ్రైవర్ మృతిచెందాడు. సత్తుపల్లి పట్టణంలోని మసీద్ రోడ్డుకు చెందిన ఎస్‌కె.కరీముల్లా(28) లారీ డ్రైవర్. జేవీఆర్ పార్క్ ఎదురుగాగల లారీ యూనియన్ కార్యాలయం వద్ద మంగళవారం ఓలారీని దానిడ్రైవర్ పార్కింగ్ చేస్తున్నాడు. దాని వెనుకనే ఉన్న కరీముల్లాను డ్రైవర్ గమనించలేదు. కరీముల్లా కూడా ఆ లారీ వెనక్కు రావడాన్ని చూడలేదు. ఆ లారీ అతడి పైకి వెళ్లింది. తీవ్రంగా గాయపడిన కరీముల్లా, స్థానిక ప్రభుత్వాస్పత్రిలో మృతిచెందాడు. ఇతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సత్తుపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మారుజాతి కలప పట్టివేత

అశ్వారావుపేటరూరల్: అక్రమంగా తరలిస్తున్న మారుజాతి కలపను మంగళవారం తెల్లవారుజామున అటవీ అధికారులు పట్టుకున్నారు. అశ్వారావుపేట రేంజర్ ఎండి.ముక్తార్ హుస్సేన్ తెలిపిన వివరాలు... మండలంలోని అనంతారం గ్రామం వైపు నుంచి అశ్వారావుపేటకు టాటా ఏస్ వాహనంలో భారీ సైజులో ఉన్న నాలుగు నారవేప కలప దిమ్మెలలను తరలిస్తున్నారు. దీనిని అధికారులు పట్టుకుని స్థానిక రేంజ్ కార్యాలయానికి తరలించి సీజ్ చేశారు. రవాణాదారులైన ఆసుపాక గ్రామస్తుడు వీర్నాల రాజేష్‌పై కేసు నమోదు చేశారు. ఈ కలప విలువ రూ.80వేల వరకు ఉంటుంది.

వేధిస్తున్న స్టాంపుల కొరత

- నాన్ జ్యుడీషియల్, నోటరీ, కోర్టుఫీ స్టాంపులు లేక ఇక్కట్లు
- కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోనే లేని టిక్కెట్లు

సాక్షి, కొత్తగూడెం:

జిల్లా కేంద్రం కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కోర్టుఫీ స్టాంపులు, రూ.10 విలువ చేసే నోటరీ స్టాంపులు, నాన్ జ్యుడీషియల్ బాండ్ పేపర్లు గత రెండు నెలలుగా అందుబాటులో లేకపోవడంతో ప్రజ లు ఇబ్బందులు పడుతున్నారు. కక్షిదారులకు సంబంధించి అన్నిరకాల దస్త్రాలను తయారు చేయాలంటే న్యాయవాదులకు రూ.1 విలువ చేసే కోర్టుఫీ స్టాంపులు అత్యవసరం. ప్రతి కేసు ఫైల్‌కు కోర్టుఫీ స్టాంపులు కావాలి. అయితే ఇవి కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దొరక్కపోవడంతో కక్షిదారులతో పాటు న్యాయవాదులకు సైతం తిప్పలు తప్పడం లేదు. ఇక రూ.10 విలువ చేసే నోటరీ స్టాంపులు కూడా గత రెండు నెలలుగా అందుబాటులో లేకపోవడంతో వివిధ అవసరాల నిమిత్తం వచ్చేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నోటరీలు లభించకపోవడంతో వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి అవసరమైన వారు, పేర్ల మార్పిడి తదితర విషయాలతో పాటు అఫిడవిట్లు అవసరమైన విద్యార్థులకు అగచాట్లు తప్పడం లేదు. అఫిడవిట్లపై సంతకాలు పెట్టేందుకు న్యాయవాదులు అందుబాటులో ఉంటున్నప్పటికీ నోటరీ పత్రాలు దొరకక నానా యాతన పడుతున్నారు. స్టాంపులు అవసరమైన వారంతా ఇతర ప్రాంతాల నుంచి తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. అలాగే వివిధ ఒప్పందాలకు సంబంధించి రాసేందుకు అవసరమైన రూ.10 విలువ చేసే నాన్ జ్యుడీషియల్ పత్రాలు సైతం లేకపోవడంతో ఇందుకోసం రూ.20 విలువ చేసే పత్రాన్ని కొని వాడాల్సి వస్తోంది. వీటితో పాటు నోటరీ, కోర్టుఫీ స్టాంపుల కోసం ఇబ్బందులు పడుతుండగా, భద్రాచలంలో మాత్రం లభిస్తున్నాయి. అవసరమైనవారు అక్కడికి వెళ్లి తెచ్చుకోవాల్సి వస్తోంది. ఈ విషయమై కొత్తగూడెం సబ్‌రిజిస్ట్రార్‌ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.



కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

‘సీతారామ’ పనుల వేగం పెంచాలి

మంత్రులు తుమ్మల, హరీష్‌రావు

సాక్షి, కొత్తగూడెం: సీతారామ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సీతారామ ప్రాజెక్టుకు చెందిన భూసేకరణ, అటవీ, పర్యావరణ అనుమతులు, పంప్‌హౌస్‌లు, కెనాల్స్, ఇతర పనుల పురోగతిపై మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, హరీష్‌రావు హైదరాబాద్‌లో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. 5 లక్షల ఎకరాలకు సాగు నీరందించే లక్ష్యంతో తలపెట్టిన సీతారామ ప్రాజెక్టు పనుల పురోగతి అనుకున్నంత వేగంగా లేకపోవడం, పనులు మందకొడిగా సాగుతుండటం పట్ల మంత్రులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 15 రోజుల్లో మరోసారి సీతారామ ప్రాజెక్టు పనులపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్యాకేజీలవారీగా సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పనులను సమీక్షించారు. మొత్తం ఎనిమిది ప్యాకేజీలలో ప్రస్తుతం మూడు ప్యాకేజీల పనులు ప్రారంభించారని, మిగతా ఐదు ప్యాకేజీల పనులను కూడా వెంటనే అగ్రిమెంట్ చేసుకుని ప్రారంభించాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. భూసేకరణ కోసం డీజీపీఎస్ సర్వేను 10 రోజుల్లో వేగవంతం చేయాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. భూసేకరణ నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించాలని ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జోషిని కోరారు. అలాగే 13 కిలోమీటర్ల నుంచి 30 కిలోమీటర్ల వరకు కెనాల్స్ తవ్వకాల కోసం వన్యప్రాణి పరిరక్షణ బోర్డు ద్వారా అనుమతి తీసుకునే ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి కోరారు. సమావేశంలో ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, జాయింట్ కలెక్టర్ రాంకిషన్, ఇరిగేషన్ ఈఎన్‌సీ మురళీధర్, ఈఎన్‌సీ నాగేందర్ రావు, ఖమ్మం సీఈ సుధాకర్ పాల్గొన్నారు.


సీతారామ ప్రాజెక్టు పనులపై సమీక్షిస్తున్న మంత్రులు తుమ్మల, హరీష్‌రావు

అటవీ శాఖ అనుమతులపై మంత్రి సమీక్ష

అనంతరం సీతారామ ప్రాజెక్టు అటవీ శాఖ అనుమతుల కోసం వైల్డ్‌లైఫ్ సీసీఎఫ్ బాంజ, భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, జేసీ రాంకిషన్, దుమ్ముగూడెం ఎస్సీలతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన చాంబర్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారం రోజుల్లో అన్ని అనుమతుల కోసం ప్రతిపాదనలను ఇరిగేషన్ శాఖకు సమర్పించాలని దుమ్ముగూడెం ప్రాజెక్టు సీఈని ఆదేశించారు. ఇరిగేషన్ శాఖ నుంచి మూడు రోజుల్లో వైల్డ్‌లైఫ్ శాఖకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు.

పోలీస్ స్టేషన్ నుంచి బాలుడు పరార్

అశ్వారావుపేటరూరల్: స్థానిక పోలీస్‌స్టేషన్‌నుంచి ఓ బాలుడు పరార్ అయిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఏపీలోని పశ్చిమ గోదావరి జిల్లా లక్కవరం మండలం టెక్కిన వారిగూడెం గ్రామానికి చెందిన బాలుడిని తల్లిదండ్రులు కొద్ది రోజుల క్రితం అదే గ్రామానికి చెందిన ఓ రైతు వద్ద పాలేరుగా పనిలో పెట్టారు. అక్కడ పనులు చేయలేక ఆ బాలుడు మంగళవారం మధ్యాహ్నం అశ్వారావుపేటకు పారిపోయాడు. బాలుడిని గమనించిన కొంతమంది యువకులు స్థానిక పోలీసులకు అప్పగించగా.. లక్కవరం పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. అయితే తనను తిరిగి రైతుకు అప్పగిస్తారని అందోళన చెందిన బాలుడు స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి సాయంత్రం సమయంలో పరార్ అయ్యాడు. పోలీసులు బాలుడి ఆచూకీ కోసం వెతుకుతున్నారు. సమాచారం అందుకున్న తల్లిదండ్రులు స్థానిక పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు.

బీసీ గురుకులాల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడిశెట్టి శ్రీనివాస్

కొత్తగూడెంఅర్బన్: బీసీ గురుకులాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించి వారిని అదుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రగతినగర్‌లోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదలు వెనుకబడిన వర్గాలు చదువుకుంటున్న బీసీ గురుకులాలకు కూడా ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ముదురుకోళ్ల కిశోర్, శ్రీరామ్, వెంకటేశ్వర్లు, కొమరయ్య, అశోక్‌కుమార్, దుర్గాయ్య పాల్గొన్నారు.

గిరిజన చట్టాలను కాలరాస్తున్న జెన్‌కో

పాల్వంచ: ఏజెన్సీ పరిధిలో కార్యకలాపాలు సాగిస్తున్న జెన్‌కో(కేటీపీఎస్) యాజమాన్యం గిరిజన చట్టాలను కాలరాస్తోందని లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బానోతు రమేష్ నాయక్ అన్నారు. మంగళవారం స్థానిక ఐటీడీఏ కాంప్లెక్స్‌లో ఎల్‌హెచ్‌పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ.. పీసా, 1/70 చట్టాలను ఏమాత్రం ఖాతర్ చేయకుండా జెన్‌కో వ్యవహరిస్తోందన్నారు. నాలుగో తరగతి ఉద్యోగాలు, సీఎల్స్ నియామకాలు వందశాతం గిరిజనులకే ఇవ్వాలని చట్టాలు చెబుతున్నాయని, అమలు చేయడంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహారిస్తుందన్నారు. సమావేశంలో నాయకులు గుగులోతు మోహన్, మాలోతు వెంకటేష్, ఎన్.మాన్‌సింగ్ పాల్గొన్నారు.

రైతుల సమస్యలను పరిష్కరించాలి

కొత్తగూడెం: జిల్లాలోని గిరిజన రైతుల సమస్యలను పరిష్కరించాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు బానోతు హుస్సేన్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ప్రేమ్ చంద్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. సాదాబైనామాలలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, పహాణీల ఆలస్యంగా అందిస్తుండటంతో బ్యాంకు రుణాలను పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చందర్‌నాయక్, ప్రసాద్, యోగి, కాన్షీరాం, శివ, మోహన్, గణేష్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం

వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు రేవతి


దామెర్ల రేవతి

భద్రాచలం: ప్రజా సమస్యల పరిష్కారానికి రాజీ లేని పోరాటాలు చేస్తామని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు దామెర్ల రేవతి అన్నారు. మంగళవారం భద్రాచలంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ బలీయమైన శక్తిగా ఎదగబోతుందన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు తగిన కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. రాష్ట్రంలో టీడీపీకి స్థానం లేదన్నారు. రాష్ట్రంలో టీడీపీ పూర్తిగా కనుమరుగైందన్నారు. ఈ విషయాన్ని తెలంగాణ టీడీపీ నాయకులు గుర్తించాలని హితవు పలికారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో తమ ప్రాబల్యాన్ని చూపిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా 2019లో వైఎస్ఆర్‌సీపీదే అధికారం అన్నారు.

మురళీమోహన్‌కు ఆటా ఇండియా జాతీయ పురస్కారం


మురళీమోహన్

బూర్గంపాడు: ఐటీసీ పీఎస్‌పీడీ అనుబంధ రోటరీక్లబ్ ఆఫ్ ఇన్ భద్రాచలం సభ్యుడు, తెలంగాణ రీజియన్ రోటరీ ఏరియా చైర్మన్ కె మురళీమోహన్ ఆటా ఇండియా జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారు. సారపాకలో మంగళవారం వివరాలు వెల్లడించారు. ఆటా ఇండియా, తానా అసోసియేషన్ ఆధ్వర్యంలో తాళ్లూరి పంచాక్షరయ్య ట్రస్ట్ ప్రతిఏటా అందిస్తున్న జాతీయ పురస్కారాలకు ఆయన ఎంపికయ్యారు. 2017–18 సంవత్సరానికి గాను ఉత్తమ సామాజిక సేవలకు ఈ పురస్కారం దక్కింది. మురళీమోహన్ పదేళ్లుగా రోటరీక్లబ్, రోటరాక్ట్ క్లబ్‌ల తరపున సామాజిక సేవాకార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. అక్టోబర్ 5న ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. మురళీమోహన్‌కు ఈ పురస్కారం లభించటం పట్ల రోటరీక్లబ్ అఫ్ ఇన్ భద్రా అధ్యక్ష, కార్యదర్శులు ప్రభోద్‌కుమార్ పాత్ర, కె రాంబాబు, ఐటీసీ పీఎస్‌పీడీ యూనిట్‌హెడ్ మకరంద్ తదితరులు అభినందనలు తెలిపారు.

తెలంగాణ గిరిజన సమాఖ్య జిల్లా కమిటీ ఎన్నిక

సూపర్‌బజార్(కొత్తగూడెం): సీపీఐ అనుబంధ తెలంగాణ గిరిజన సమాఖ్య జిల్లా కమిటీని స్థానిక శేషగిరి భవన్‌లో మంగళవారం ఎన్నుకున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు పూనెం శ్రీనివాస్‌ల సమక్షంలో ఈ ఎన్నిక జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా బానోతు వెంకట్ (పాల్వంచ), ఉపాధ్యక్షుడిగా భూక్య దస్రు, వర్స గౌరయ్య, పాయం కామరాజు, సబ్కా నాగేశ్వరరావు, సపావట్ రవి, ప్రధాన కార్యదర్శిగా కాకా మహేష్ (చంద్రుగొండ), సహాయ కార్యదర్శులుగా పాలెం సత్యనారాయణ, భూక్య బిక్కులాల్, నూనావత్ గోవిందు, కణితి వీరస్వామి, కాటి బాలకృష్ణ, వాసం స్వాతి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా గుగులోతు రాంచందర్ (టేకులపల్లి), కోశాధికారిగా పూనెం సుజాత (భద్రాచలం)లను ఎన్నుకున్నారు.

ఉచిత నైపుణ్య శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

కొత్తగూడెంక్రైం: భవన నిర్మాణ రంగం కార్మికుల్లో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకుగాను నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు న్యాక్ ఉమ్మడి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ జి.రమేష్ తెలిపారు. మంగళవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. 15 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటు ప్రతిరోజు రూ.300 ఉపకార వేతనం అందజేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని 18 నుంచి 45 సంవత్సరాలలోపు కార్మికులు, తాపీ మేస్త్రీలు, పెయింటర్లు, ఎలక్ట్రీషియన్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అభ్యర్థులు తమ లేబర్ రిజిస్ట్రేషన్ కార్డు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్‌లతో పాటు 4 పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోలతో ఈనెల 30వ తేదీలోగా కొత్తగూడెంలోని రైటర్‌బస్తీలోగల న్యాక్ శిక్షణ సంస్థలో సంప్రదించాలని సూచించారు. వివరాలకు 9676523565ను సంప్రదించాలని కోరారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

సూపర్‌బజార్(కొత్తగూడెం): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను ప్రవేశపెట్టాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.వెంకటేశ్వరరావు, డి.రవిలు డిమాండ్ చేశారు. బాబు క్యాంప్ పాఠశాలలో మంగళవారం జరిగిన పీఆర్‌టీయూ కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. సీపీఎస్ వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాలకు భద్రత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓపీఎస్ పునరుద్ధరణకు పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న ఉపాధ్యాయులంతా నల్ల బ్యాడ్జీలు ధరించి మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఎంఈఓ కార్యాలయం ఎదుట నిరసన తెలపాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు హరిసింగ్ రాథోడ్, బి.శ్రీను, డిఎవి.ప్రసాద్, కె.ప్రసాద్, జి.గుణిరాం పాల్గొన్నారు.



కిన్నెరసాని వచ్చిందమ్మా..

పారిశ్రామిక, వ్యవసాయ అవసరాలు తీరుస్తున్న ప్రాజెక్టు

భద్రాద్రి కొత్తగూడెం నుంచి తూమాటి భద్రారెడ్డి :

గోదావరి పరీవాహక ప్రాంతం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న కిన్నెరసాని, తాలిపేరు జలాశయాలు సాగునీటి అవసరాలనే కాకుండా పారిశ్రామిక అవసరాలనూ తీరుస్తున్నాయి. గోదావరి దిగువ భాగంలో పాల్వంచ మండలంలో కిన్నెరసాని ప్రాజెక్టు, ఎగువన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి సరిహద్దు చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టులు ఈ ప్రాంత అభివృద్ధిలో భాగం పంచుకుంటున్నాయి. అటవీప్రాంతానికి సమీపంలో ఉన్న ఇవి ఎప్పుడూ నిండుగా ఉంటాయి.

పారిశ్రామిక అవసరాల్లో కీలకపాత్ర..

1961లో నిర్మాణం ప్రారంభమైన కిన్నెరసాని 1972లో పూర్తయింది. నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో నిర్మితమైన ఈ ప్రాజెక్టు మొదట్లో కేటీపీఎస్, స్పాంజ్ ఐరన్ పరిశ్రమలకు నీటిని అందించేది. 2009లో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పాల్వంచ, బూర్గంపాడు మండలాల్లోని 10వేల ఎకరాలకు సాగు నీరందించడం ప్రారంభించారు. అదేవిధంగా కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలకు తాగునీరు అందుతోంది. కిన్నెరసాని సామర్థ్యం 8.4 టీఎంసీలు. ఇందులో 6.95 టీఎంసీల (26.34 క్యూసెక్కులు) నీటిని వినియోగిస్తున్నారు. మిగిలిన 1.45 టీఎంసీలు డెడ్‌స్టోరేజ్‌గా 365 అడుగుల వరకు ఉంటుంది.

కిన్నెరసాని నుంచి నీటి కేటాయింపులు

కొత్తగూడెం మున్సిపాలిటీకి	0.473 టీఎంసీలు
(కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్) కేటీపీఎస్‌కు	2.712 టీఎంసీలు
పాల్వంచ మున్సిపాలిటీకి	0.200 టీఎంసీలు
నవభారత్ వెంచర్స్ లిమిటెడ్‌కు	0.126 టీఎంసీలు

“ ఇవే కాకుండా నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎండీసీ)కు : 0.031 టీఎంసీలు, పాల్వంచ, బూర్గంపాడు మండలాల్లో 10వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు.

గిరిజనుల వరప్రదాయిని.. తాలిపేరు

గోదావరికి ఎగువ భాగంలో తాలిపేరు నదిపై నిర్మించిన తాలిపేరు ప్రాజెక్టు నిర్మాణం 1986లో పూర్తయింది. దీని నుంచి నీటిని చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని గిరిజన రైతుల పొలాలకు వదులుతారు. ఈ ప్రాజెక్టు సామర్థ్యం 0.75 టీఎంసీలు. దీనికున్న రెండు కాలువల ద్వారా చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని 24,700 ఎకరాలకు సాగునీరు అందుతోంది. అనధికారికంగా మరో 10 వేల ఎకరాలు పారిస్తారు. 70 మీటర్ల లోతు ఉన్న ఈ డ్యామ్ నుంచి ఎప్పటికప్పుడు నీటిని బయటకు వదలాల్సిందే. అదనపు నీటిని 25 గేట్ల ద్వారా గోదావరిలోకి వదులుతారు.





చిట్టా దొరికింది.. రికవరే.. తరువాయి

నిజానికి ఈ ఏడాది ప్రారంభంలోనే అద్దెకార్ల వినియోగంలో అవకతవకలపై ప్రభుత్వం నివేదిక తెప్పించుకుంది. ర్యాండమ్‌గా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పరిశీలన చేయగా విస్తుపోయే అంశాలు వెలుగుచూశాయి. అక్రమాలకు పాల్పడిందెవరు?.. ఎంత మేరకు? రికవరీ ఎలా? అనే అంశాలపై దృష్టి పెట్టినట్టు సమాచారం.

అధికార్ల బాగోతం

ప్రభుత్వ శాఖల్లో పెద్దఎత్తున అక్రమాలు

ట్యాక్సీ రిజిస్ట్రేషన్ ఉన్న వాహనాలు కాకుండా సొంత వాహనాల వినియోగం

ఆదిలాబాద్ నుంచి గొడిశెల కృష్ణకాంత్ గౌడ్ :

ప్రభుత్వ శాఖల్లో అద్దె వాహనాల వినియోగంపై ఎన్నో ఏళ్లుగా అనేక విమర్శలు వస్తూనే ఉన్నాయి. అయితే ఇన్నాళ్లూ చూసీచూడనట్టు వ్యవహరించిన ప్రభుత్వం ఇప్పుడు కన్నెర్ర చేస్తోంది. అసలు ఏ మేరకు అక్రమాలు జరుగుతున్నాయన్న విషయంపై ఆరాతీయగా కళ్లుచెదిరే వాస్తవాలు వెలుగు చూస్తున్నాయి. ఇప్పటికే ఏఏ జిల్లాల్లో ఎటువంటి అక్రమాలు చోటుచేసుకున్నాయన్న విషయం మొత్తం ఉన్నతాధికారుల చెంతకు చేరిపోయింది.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం..

ప్రధానంగా ప్రభుత్వ శాఖల్లో కొత్త వాహనాల కొనుగోలుపై నిషేధం నడుస్తోంది. ఈ నేపథ్యంలో ఆయా ప్రభుత్వ శాఖల్లో అత్యవసరమైతేనే వాహనాలను అద్దెకు తీసుకోవాల్సి ఉంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ట్యాక్సీ రిజిస్ట్రేషన్ ఉన్న ప్రైవేట్ వాహనాలను మాత్రమే అద్దెకు తీసుకోవాలి. పెట్రోల్, డ్రైవర్ బత్తా, మెయింటెనెన్స్ చార్జీలు, ఇతర చెల్లింపులను ప్రభుత్వం నిర్ణయించిన మేరకు ఇవ్వాల్సి ఉంటుంది. జిల్లాల్లో మండల, డివిజన్, జిల్లాస్థాయి వరకు అధికారులు అద్దె వాహనాలను వినియోగిస్తున్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, ఎస్పీలకు ప్రభుత్వం వాహనాలను సమకూర్చింది.

రూ. 24,000 అద్దె వాహనానికి ఇప్పటి వరకు నెలకు 2,500 కిలో మీటర్లకు రూ. 24,000 చెల్లించే వారు.

రూ. 33,000 జూలై ఒకటి నుంచి నెలకు జిల్లాల్లో రూ.33 వేలకు పెంచారు.

రూ. 34,000 జీహెచ్ఎంసీలో పెంచిన మొత్తం

“ బోగస్ బిల్లులపై ఆడిట్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వాహనాల లాగ్ బుక్స్ పరిశీలించాలని, అక్రమాలకు పాల్పడిన అధికారులతోపాటు ఇందులో భాగస్వాములైన వారి నుంచి ఆ మొత్తాన్ని రికవరీ చేసేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. ఇకపై బిల్లులు పాస్‌చేసే ముందు ట్రెజరీ అధికారులు పరిశీలన చేసుకోవాలని ఇప్పటికే మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్టు సమాచారం.





ఉదాహరణకు.. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో సుమారు 45 అద్దె వాహనాలను ఉపయోగిస్తున్నారు. జిల్లా అంతటా కలిపితే 120 వాహనాలకు పైబడి ఉన్నాయి. వీటికి సుమారుగా ప్రభుత్వం నుంచి ప్రస్తుతం పెంచిన అద్దె ప్రకారం రూ. 40 లక్షలు ప్రతి నెలా చెల్లించాల్సి వస్తుంది.

రాజధానిలో ఇదీ పరిస్థితి..

అధిక వాహనాలను టెండర్లు లేకుండానే ఎంగేజ్ చేసుకుంటున్నారు. అధికారులు తమ బంధువులు, స్నేహితుల పేర్లపై ఉన్న వాహనాలకు బోగస్‌బిల్లులు పెడుతున్నారు. కొందరు సొంత వాహనాలకూ బిల్లులు పెడుతున్నారు. మరికొందరు అదనపు బాధ్యతలున్న పోస్టులోనూ ఒకే వాహనాన్ని వాడుతూ రెండుచోట్ల బిల్లులను క్లెయిమ్ చేసుకుంటున్నారు.

ర్యాండమ్ పరిశీలనలో అక్రమాలు బహిర్గతం

❖ **రంగారెడ్డిలో (వికారాబాద్, మేడ్చల్ కలుపుకొని):** ఈ జిల్లాల్లో కొంత మంది అధికారులు నిర్ణీత అద్దె చార్జీల కంటే అధిక మొత్తాన్ని వెచ్చించి వాహనాలను అద్దెకు తీసుకుంటున్నారు. కొంత మంది అధికారులు తమ సొంత వాహనాలను వాడుకుంటూ బోగస్ బిల్లులతో అద్దె దుర్వినియోగానికి పాల్పడుతున్నారు.

❖ **నిజామాబాద్‌లో (కామారెడ్డి కలుపుకొని):** ఈ జిల్లాల్లో నిబంధనల ప్రకారం ప్రైవేటు ట్యాక్సీ వాహనాలు కాకుండా పలువురు అధికారులు తమ సొంత, కుటుంబ సభ్యుల పేర్లమీద ఉన్న వాహనాలపై బిల్లులను పొందుతున్నట్టు తేలింది. కొంత మంది అధికారులు ఏకంగా ఆటోలు, టూ వీలర్ల నంబర్లు పెట్టి బిల్లులను తీసుకుంటున్నట్టు బహిర్గతమైంది. ఏ నంబర్ల మీద అయితే బిల్లులు పొందుతున్నారో వారికి నెలనెలా రూ.1000 ఇచ్చి మిగతా బిల్లును వీరు కాజేస్తున్నారు. ట్రెజరీలో డీటీఓ, ఎస్టీఓలకు లంచమిచ్చి బిల్లుల పరిశీలన లేకుండా అద్దె పొందుతున్నట్టు స్పష్టమైంది.



❖ **ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ (ఉమ్మడి జిల్లాల ప్రకారం) :** ఈ జిల్లాల్లో వాహనాలు ఎక్కువ తిరగకపోయినప్పటికీ తిరిగినట్లుగా చూపిస్తూ బిల్లులు పొందుతున్నారు. కొంత మంది అధికారులు తమ సొంత వాహనాలను వాడుతూ అద్దె పొందుతున్నారు.

❖ **మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలో :** కొంత మంది అధికారులు తమ సొంత వాహనాలను వాడి బిల్లులు పొందడమే కాకుండా, కాంట్రాక్టర్ల ద్వారా డీజిల్ పోయించుకుంటున్నారని తేలింది.

❖ **వరంగల్ ఉమ్మడి జిల్లాలో :** సొంత వాహనాలను ఎంగేజ్ చేసుకుని, బంధువులు, స్నేహితుల పేర్లపై అద్దె తీసుకుంటున్నారు.

కన్నీటి వ్యథ

విధి వంచితులు

అనారోగ్య లోపమో.. పేదరిక శాపమో..
కొందరి బతుకు దుర్భరమైంది. సర్వేంద్రియం నయనం ప్రధానం..కాగా ఆ చూపుకు నోచక, నా అనేవారి అండ లేక.. అక్కాతమ్ముడు అవస్థ పడుతున్నారు. ప్రభుత్వ నామమాత్ర ‘ఆసరా’తో పాపటపల్లిలో కష్టంగా కాలం వెళ్లదీస్తున్నారు. కళ్లు లేవని దిగులు చెందక..కమ్మని రాగంతో తల్లాడలో ఓ నిరుపేద పొట్టనింపుకుంటూ బతుకుబండిని లాగిస్తుండు. మూత్రపిండ గండం పట్టుకొని ఓ పట్టభద్ర యువకుడు..వెన్నెముక విరిగి సుబ్లేడులో ఓ నిరుపేద బిడ్డడు ఆపరేషన్‌కు చేతిలో చిల్లిగవ్వ లేక..ప్రాణ‘దాతల’ కోసం ప్రాధేయపడుతున్నారు.

మూత్రపిండం..గండం

ఉన్న ఒక్క కిడ్నీకి ఇన్‌ఫెక్షన్ సోకి యువకుడి అవస్థ

బోనకల్: గోవిందాపురం(ఎల్) గ్రామానికి చెందిన తమ్మారపు కోటేశ్వరరావు, అనసూయమ్మ దంపతుల ఇద్దరు కుమారుల్లో పెద్ద కొడుకైన సాయిరాం కిడ్నీ సంబంధిత వ్యాధితో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ఎమ్మెస్సీ పూర్తి చేసిన ఇతడికి గతేడాది అనారోగ్యం చేయడంతో తల్లిదండ్రులు ఆస్పత్రిలో వైద్యపరీక్షలు చేయించగా..పుట్టుకతోనే ఒక కిడ్నీ మాత్రమే ఉందని వైద్యులు నిర్ధారించారు. అదీ సరిగ్గా పనిచేయడం లేదని, ఇన్‌ఫెక్షన్ సోకిందని, ఆపరేషన్ చేయాలని, ఇందుకు లక్షల రూపాయలు అవసరమని సూచించారు. సెంటు భూమిలేని వీరు, కూలీనాలి చేసుకొని బతుకుబండిని నెట్టుకొస్తున్న క్రమంలో అంత డబ్బు లేక కుమిలిపోతున్నారు. ఎదిగొచ్చిన బిడ్డ అనారోగ్యంతో కుశించుకుపోతుంటే..కన్నీటిపర్యంతమవుతున్నారు.

రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం కావడంతో.. దాతలు ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని వేడుకుంటున్నారు.



ఆర్థికసాయం చేయాలని వేడుకుంటున్న తల్లిదండ్రులు, బాధితుడు సాయిరాం

దాతలు ఆర్థికసాయం చేయాలంటే..
సెల్ నంబర్: 99494 09486
ఎస్‌బీఐ అకౌంట్ నంబర్: 62103680964, టి.సాయిరాం, సిరిపురం బ్రాంచ్

చిన్న‘చూపు’ చూడొద్దని..

వేణుగానంతో కడుపునింపుకుంటున్న నిరుపేద



ఫ్లూట్ ఊదుతున్న ఆశీర్వాదం

తల్లాడ: రెండు కళ్లు లేవు, అయినా కుంగి పోలేదు. ఆత్మ విశ్వాసంతో తను నేర్చుకున్న కళను పది మందిలో ప్రదర్శిస్తూ అదే వృత్తిగా ఎంచుకున్నాడు. అంధుడైనా వేణుగానంతో జీవనం కొనసాగిస్తున్నాడు ఈ 68 సంవత్సరాల వయస్సున్న తల్లాడ మండలం వెంగన్నపేటకు చెందిన ఆశీర్వాదం.

నిరుపేద కుటుంబానికి చెందిన ఇతడికి మూడేళ్ల వయస్సులోనే రెండు కళ్లు కన్పించకుండా పోయాయి. అప్పటి నుంచి ఆయన తల్లిదండ్రులు వివిధ ఆస్పత్రుల్లో చూపించగా..ఇక చూపు రాదని వైద్యులు నిర్ధారించారు. 3వ తరగతి వరకు చదువుకుని ఇంటి వద్దనే ఉన్న ఈయన..ఫ్లూట్ (వేణువు) ద్వారా పాటలు పాడడం సాధన చేశాడు. రేడియో, టేప్‌రికార్డర్‌లలో ఘంటసాల పాటలు విని ఆ రాగాన్ని ఫ్లూట్‌ద్వారా పలికించేవాడు. ఏసు ప్రభువు పాటలను ఆలపిస్తూ ముగ్ధుల్ని చేస్తాడు. 20 ఏళ్ల వయస్సులో వివాహం కాగా..భార్య వదిలేసి వెళ్లింది. అప్పటి నుంచి అన్న ఆదాం, వదిన నాగరత్నంల వద్ద ఉంటూ బతుకుతున్నాడు. ఆయన అడ్డా తల్లాడ బస్టాండ్. ఎవరో ఒకరి సహాయంతో ఆటోలో ఇక్కడికి చేరి..బస్టాండ్‌లో కూర్చొని ఫ్లూట్‌తో పాటలు పాటి భిక్షాటన చేస్తున్నాడు. సినిమా, భక్తి గీతాలను ఆలపిస్తూ..ఇందుకనుగుణంగా కంజరతో వాయిస్తూ..ప్రయాణికులు వేసే చిల్లరను తీసుకుంటున్నాడు. తిరిగి సాయంత్రానికి ఇంటి వారొచ్చి తీసుకెళ్తారు. వెంగన్నపేటలో ఇతడికి రెండెకరాల భూమిని కేటాయిస్తామని గతంలో అధికారులు ప్రకటించినప్పటికీ..ఇంత వరకు ఆచరణకు నోచలేదు. వయస్సు మీద పడిందని, ప్రభుత్వం తనకు తోడ్పాటునందించాలని వేడుకుంటున్నాడు.

మూడేళ్లుగా జీవచ్ఛవంలా..



వెన్నెముక విరిగి మంచానికే పరిమితమైన యువకుడు

తిరుమలాయపాలెం: సుబ్లేడు గ్రామానికి చెందిన గండమల్ల నవీన్ అనే యువకుడిని 2014లో జరిగిన రోడ్డు ప్రమాదం కోలుకోకుండా చేసింది. స్నేహితులతో కలిసి బైక్‌పై వస్తుండగా ఖమ్మంలో జరిగిన ప్రమాదంలో అతడి వెన్నెముకకు తీవ్రగాయం కావడంతో నడవలేని పరిస్థితి నెలకొంది. తల్లిదండ్రులు గండమల్ల నర్సయ్య, మంగమ్మ అప్పులు చేసి..ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించినా కోలుకోలేదు. హైదరాబాద్‌లో ఆపరేషన్ చేయాలని, లక్షలు అవసరమవుతాయని వైద్యులు సూచించడంతో..కూలినాలి చేసుకొని బతికే వీరు అంత స్తోమత లేక కుమిలిపోతున్నారు. డిగ్రీ వరకు చదివి, ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగంచేస్తూ, 2007 వరకు తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న బిడ్డ ఇలా దీనంగా బతుకు వెళ్లదీస్తుంటే..ఆ పేద తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు.

ఆర్థికసాయం చేయాలంటే..
సెల్ నంబర్: 99125 77645, ఎస్‌బీఐ ఖాతా నం: 32302365087, జి.సురేష్, ఎస్‌బీఐ, ఖమ్మం గాంధీచౌక్ బ్రాంచ్



ఇంట్లో కదల్లేని స్థితిలో ఉన్న గండమల్ల నవీన్

‘అంధు’లేని గాథ

అక్కాతమ్ముడి దయనీయ జీవనం



కలెక్టర్‌కు గోడు వివరిస్తున్న పాపటపల్లి గ్రామస్తులు

రఘునాథపాలెం: పుట్టుకతోనే అంధులైన వారిని ఇంతకాలం తానే అన్నీఅయి కాపాడుకున్న తల్లి మరణించడంతో..వీరు బిక్కుబిక్కుమంటూ బతుకు వెళ్లదీస్తున్నారు. కళ్లు కనిపించక, నా అనేవారే లేక..దీనంగా బతుకుతున్నారు. రఘునాథపాలెం మండలంలోని పాపటపల్లికి చెందిన బొబ్బిళ్లపాటి సత్యవతి, ప్రభాకర్ అనే అక్కాతమ్ముడి దీన గాథ ఇది.

పుట్టుకతోనే వీరికి చూపులేదు. చిన్నప్పుడే తండ్రి జోసఫ్ అనారోగ్యంతో మృతి చెందాడు. తల్లి సంపూర్ణమ్మ కూలినాలి చేసుకుంటూ సాకింది. బిడ్డలకు ఎలాంటి డోకా రానివ్వకుండా రెక్కల కష్టంతో పెంచింది. క్రైస్తవ సంస్థ కట్టించిన ఇంటిలో ఉంటూ..కంటికి రెప్పలా కాపాడుకుంది. తల్లి సంపూర్ణమ్మ రెండు సంవత్సరాల క్రితం మృతి చెందగా..ఈ ఇద్దరికి దిక్కు కరువైంది. జీవనం అగాధంలో పడింది. పింఛన్ తప్పితే వీరికి మరో ఆధారం లేదు. ఇద్దరికి కలిపి నెలకు వచ్చే రూ.3వేలతో బతుకుతున్నారు. కాలనీ వాసులే జాలిచూపి..ఆదరిస్తున్నారు. జూలైలో కలెక్టర్ డీఎస్.లోకేష్‌కుమార్ హరితహారం కార్యక్రమం కోసం గ్రామానికి రాగా..స్థానికులు వీరి గోసను వివరించి..ఆదుకోవాలని వేడుకున్నారు. దళితులైన వీరికి మూడెకరాల సాగుభూమి అందించి, తోడ్పాటునివ్వాలని కోరారు. దాతలు..ఆర్థికసాయం చేయాలని ఈ సందర్భంగా గ్రామస్తులు వేడుకుంటున్నారు.



కళ్లులేని బొబ్బిళ్లపాటి సత్యవతి, ప్రభాకర్

బొగ్గు గనుల్లో ఎన్నికల సందడి

కోల్‌బెల్ట్ ప్రాంత ప్రతినిధులకు సవాల్‌గా మారనున్న గుర్తింపు సంఘం ఎన్నికలు

టీబీజీకేఎస్ గెలిస్తేనే జనరల్ ఎన్నికల్లో సీట్ల కేటాయింపులు

ఎన్నికలపై కార్మికుల చర్చోపచర్చలు • నేడు ఓటర్ల జాబితా విడుదల



సింగరేణి కార్మికులు

సింగరేణిలో అక్టోబర్ 5న జరుగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆయా ఏరియాల ప్రజాప్రతినిధులకు బాధ్యతలను అప్పగించింది. ఆయా ఏరియాల్లో విజయం చేకూరేలా ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. సింగరేణి వ్యాప్తంగా ఆరు జిల్లాల్లోని ప్రజాప్రతినిధులకు ఒక సవాల్‌గా మారింది. బుధవారం ఓటర్ల జాబితా ప్రకటించనుండటంతో గనుల్లో ఎన్నికల సందడి మొదలైంది.

సింగరేణి(కొత్తగూడెం):

రానున్న సార్వత్రిక ఎన్నికలకు ఈ గెలుపోటములే ప్రధానంగా మారనున్న క్రమంలో ముఖ్యమంత్రి సింగరేణి ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఎంపీలు, ఎమ్మెల్యేలకు బాధ్యతలు అప్పగించారు. ఎన్నికలకు సంబంధించిన రిపోర్టును ఏరోజుకారోజు వివరించాలని కూడా సూచించినట్లు తెలిసింది. బుధవారం యాజమాన్యం ఓటర్ల జాబితాను ప్రకటించనుంది. ఈ జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే వాటిని సెప్టెంబర్ 6 లోపు తెలిపిన తరువాత ఈ ప్రజాప్రతినిధులు రంగంలోకి దిగి ప్రచార కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు సమాచారం. ఒక్కొక్క ఏరియాకు ఇద్దరు ఎమ్మెల్యేలతో పాటు, ఇద్దరు మంత్రులను ప్రచార బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. దీంతోపాటు ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీలు కూడా ఎన్నికల బాధ్యులను నియమించాయి. వీరి బాటలోనే హెచ్‌ఎంఎస్ కూడా అడుగులు వేస్తుంది. మంత్రులు, నాయకులు, ఎమ్మెల్యేలు, అది నాయకులు ప్రచారానికి వస్తున్న నేపథ్యంలో యూనియన్ నాయకుల్లో ఆశలు పెరుగుతున్నాయి. సింగరేణిలో తమ యూనియనే గెలుస్తుందంటే, తమకే అన్ని ఏరియాల్లో బలం ఉందని చెప్పుకునే స్థాయికి నాయకులు చేరారు.

చర్చనీయాంశంగా గుర్తింపు ఎన్నికలు


సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు చర్చనీయాంశంగా మారాయి. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నాటి నుంచి టీబీజీకేఎస్ విజయం సాధిస్తుందంటే, కాదని మరికొందరు అంటున్నారు. ఇవన్ని ఏం కాదు ఈసారి ఎన్నికల్లో ఎవరికీ కాకుండా ఒక కొత్త యూనియన్‌కు అవకాశం ఇద్దామని మరికొందరు కార్మికులు చర్చించుకుంటున్నారు. కార్మికులను ఎవరిని మందలించినా ఎన్నికలపైనే చర్చోపచర్చలు సాగుతున్నాయి.

మార్పు కోరుతున్న కార్మికులు

సింగరేణిలో గతంలో జరిగిన ఎన్నికల్లో నాలుగు పర్యాయాలు జాతీయ సంఘానికి పట్టం కట్టగా, ఒకసారి ప్రాంతీయ కార్మిక సంఘానికి పట్టం కట్టారు. ఒక యూనియన్ గాంధేయవాద సిద్ధాంతం కాగా, మరొక యూనియన్ వామపక్షాల యూనియన్, తెలంగాణలో అతిపెద్ద సంస్థయిన సింగరేణిలో ఆంధ్రా పాలకుల నిరంకుశపాలనకు విముక్తి పేరుతో కార్మికులు ఓట్లతో ఎన్నికైన సంఘం అంతర్గత కలహాలతో కాలం గడిపిందని, ఈసారి వారెవరికీ కాకుండా కొత్త యూనియన్‌కు పట్టం కట్టాలని కార్మికవర్గం ఆలోచిస్తుంది. నిత్యం కార్మికుల పక్షాన ఉంటూ ఏ రాష్ట ప్రభుత్వంతో సంబంధాలు లేకుండా, కార్మికుల సమస్యలే తమ సమస్యలుగా భావించి, వారసత్వ ఉద్యోగాలు, కార్మికులకు సొంత ఇల్లు పథకం అమలు చేస్తారని పూర్తి స్థాయిలో హామీలు ఇచ్చే వారికి ఓట్లు వేద్దామని కార్మికులు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

2012లో ఎవరి బలం ఎంత?

- 1998లో సింగరేణిలో గుర్తింపు సంఘం మొదటిసారిగా జరిగాయి. మొదటి, రెండో దఫా (2001)లో కూడా ఏఐటీయూసీ ఐఎన్‌టీయూసీపై విజయం సాధించింది.
- 2003లో ఏఐటీయూసీపై ఐఎన్‌టీయూసీ విజయం సాధించింది.
- 2007లో తిరిగి ఏఐటీయూసీ గెలిచింది.
- 2012లో మాత్రం టీబీజీకేఎస్ గెలిచింది. మొత్తం 11 ఏరియాలలో 2 ఏరియాలు ఏఐటీయూసీ, 2 ఏరియాలు ఐఎన్‌టీయూసీ, హెచ్‌ఎంఎస్ 2 ఏరియాల్లో విజయం సాధించగా, తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం 5 ఏరియాల్లో విజయం సాధించి గుర్తింపు సంఘంగా ప్రాతినిధ్యం వహించింది.



సీఐటీయూను గెలిపించాలి

గోదావరిఖని (పెద్దపల్లి జిల్లా): సింగరేణిలో అక్టోబర్ 5న జరిగే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో సీఐటీయూను గెలిపించాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి కోరారు. మంగళవారం జీడీకే–11వ గనిపై ఏర్పాటు చేసిన గేట్‌మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో దోపిడీ అవకాశవాద సంఘాలను ఓడించాలన్నారు.

సింగరేణి కార్మికుల హక్కుల రక్షణ కోసం నిరంతరం పోరాడుతున్నామని, 6వ వేతన ఒప్పందంలో మూడు ఇంక్రిమెంట్లు సాధించి పెట్టామని తెలిపారు. కొన్ని సంఘాలు కోట్ల రూపాయలు కుమ్మరించి మరోసారి కార్మికులను మోసం చేయడానికి వస్తున్నాయని, అలాంటి సంఘాలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. సీఐటీయూను ఆదరించి గెలిపిస్తే మరిన్ని హక్కులు సాధిస్తామన్నారు. ఈ గేట్‌మీటింగ్‌లో ఆర్జీ–1 కార్యదర్శి మెండె శ్రీనివాస్, ఉద్దెమారి కనకయ్య, గోపగాని మల్లయ్య, ఎం.రామన్న, ఆనందం, టి.రాజేశం, ఎస్.కొమురయ్య, జి.మొగిళి, చంద్రయ్య, పి.మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు పాటు పడాలి

జీఎం విజయబాబు



చెత్తను తొలగిస్తున్న జీఎం విజయబాబు

యైటింక్లయిన్‌కాలనీ(పెద్దపల్లి జిల్లా): పరిసరాల పరిశుభ్రతలో సింగరేణి సంస్థలోనే ఏరియాను నంబర్‌వన్‌గా నిలపాలని ఆర్జీ–2 జీఎం విజయబాబు పేర్కొన్నారు. మంగళవారం ఓసీపీ–3 కృషిభవన్‌లో ఏర్పాటు చేసిన స్వచ్ఛ పక్వాడలో పాల్గొన్నారు. డాయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరి సహకారం అవసరమన్నారు. అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లు, కార్మిక వాడల్లో పరిశుభ్రతా పక్షోత్సవాను నిర్వహిస్తున్నట్లు వివరించారు. పరిసరాల పరిశుభ్రతతోనే కార్మిక కుటుంబాలు ఆరోగ్యంగా జీవించవచ్చన్నారు. కృషిభవన్‌లో పిచ్చిమొక్కలను తొలగించారు. కార్మికులందరిచే స్వచ్ఛ పక్వాడా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు మొక్కలను నాటారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి రమేష్, ఎస్ఓటూ జీఎం రవీందర్, ఎఎస్ఓ కరుణాకర్, డీజీఎం పర్సనల్ ఎన్‌వీరావు, ఓసీపీ–3 డీజీఎం బండి వెంకటయ్య, పీఈ దుర్గాప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్ రాముడు, సీనియర్ పీఓ చంద్రమౌళితో పాటు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే జీడీకే–7ఎల్ఈపీ గనిలో స్వచ్ఛ పక్వాడ నిర్వహించారు. కార్యక్రమంలో గని మేనేజర్ నర్సింహారావు, ఎస్ఎస్ఓ జానకిరాం, సేఫ్టీ అధికారి రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య రహిత సమాజానికి కృషి

కోల్‌బెల్ట్(భూపాలపల్లి జిల్లా): కాలుష్య రహిత సమాజం కోసం సింగరేణి ఉద్యోగులు కృషి చేయాలని భూపాలపల్లి ఏరియా జీఎం కొండయ్య కోరారు. భూపాలపల్లి ఏరియాలో కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రెండవ రోజు స్వచ్ఛ్ పక్వాడను చేపట్టారు. ఏరియాలోని కేటీకే 1వ గనిలో పరిసరాలను పరిశుభ్రం చేసి పిచ్చి మొక్కలను తొలగించారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించగా, సుభాష్ కాలనీలోని స్కాట్ డెన్‌లో సింగరేణి అధికారులు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణివ్యాప్తంగా హరితహారం కార్యక్రమంలో భూపాలపల్లి ఏరియాలో అత్యధికంగా 13 లక్షల మొక్కలను నాటడం, పంపిణీ చేయటం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం పద్మనాభరెడ్డి, ఏరియా పర్సనల్ ఆఫీసర్ డాక్టర్ రాజేంద్రకుమార్ పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల సాధనే ధ్యేయం

ట్యూబస్ అధ్యక్షుడు కామిని రాజేశం

రామగిరి(సెంటినరీకాలనీ): కార్మికుల హక్కుల సాధనే ధ్యేయంగా ఏర్పాటు చేసిన యూనియన్ తెలంగాణ బహుజన ఎంప్లాయీస్ యూనియన్ మాత్రమేనని ఆ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కామిని రాజేశం అన్నారు. మంగళవారం ఆర్జీ–3 డివిజన్‌లోని ఓసీపీ–2 ప్రాజెక్టులో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ గుర్తింపు ఎన్నికల్లో గెలుపొందిన యూనియన్ కేవలం తమ స్వప్రయోజనాల కోసమే పాటుపడిందని కార్మికుల పక్షాన ఏనాడు పని చేయలేదన్నారు. సమావేశంలో నాయకులు నూనె రాజేశం, కండె రాజన్న, శంకర్‌తో పాటు అధిక సంఖ్యలో నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

మెరుగైన వేజ్ బోర్డు సాధిస్తాం

హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్

రెబ్బెన(ఆసిఫాబాద్): బొగ్గు గని కార్మికులకు ప్రయోజనం చేకూరే రీతిలో మెరుగైన వేజ్‌బోర్డును సాధించి తీరుతామని హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ అన్నారు. మంగళవారం బెల్లంపల్లి ఏరియా లోని కైరిగూడ ఓసీపీలో హెచ్ఎస్ఎం ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 10వ వేజ్ బోర్డులో మెరుగైన ఒప్పందం కోసం 8 దఫాల చర్చలు జరిపామన్నారు. పెన్షన్‌తో పాటు సీఎంపీఎఫ్ నిధిని పెంచేందుకు కృషి చేస్తామన్నారు. బొగ్గు గనుల ప్రైవేటీకరణలో భాగంగా యాజమాన్యం 7 రోజుల పనిదినాల ప్రవేశపెట్టే యోచనలో ఉందని దాన్ని హెచ్‌ఎంఎస్ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. అలాగే సింగరేణిలో పని చేస్తూ అన్‌పిట్ అయిన ఆపరేటర్లు, మైనింగ్ సర్దార్లు ఇతర టెక్నికల్ సిబ్బందికి సూటబుల్ జాబ్ ఇప్పించటంలో టీబీజీకేఎస్, ఏఐటీయూసీలు పూర్తిగా విఫలం అయ్యాయని అన్నారు. పదోన్నతితో పాటు కార్మికుల ఇంక్రిమెంట్ సైతం అందేలా కృషి చేస్తామన్నారు. ఇప్పటి వరకు అన్ని యూనియన్లకు గుర్తింపు అవకాశం కల్పించిన కార్మికులు ఒక్కసారి హెచ్‌ఎంఎస్‌కు అవకాశం కల్పించాలని కోరారు. సుమారు 60 మంది కార్మికులు హెచ్‌ఎంఎస్‌లో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో కేంద్రకమిటీ నాయకులు మణిరాంసింగ్, జీవన్‌జోయల్, ఓజియార్, సుదర్శన్, అబ్దుల్ ఖాదర్, అమానుల్లాఖాన్, రీజియన్ నాయకులు గద్దల సత్యనారాయణ, మధూకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రియాజ్ అహ్మద్

పల్లెల్లో విషమించే..!


చింతకాని: నాగులవంచలో విష జ్వరాలతో మంచం పట్టిన దృశ్యం


అపరిశుభ్ర పరిసరాలను పరిశీలిస్తున్న అధికారులు, గ్రామస్తులు

ఖమ్మంవైద్యవిభాగం:

సీజనల్ వ్యాధులతో ఊర్లు ఉక్కిరిబిక్కిరి
ఈ నెలలోనే 101 డెంగీ కేసులు

గ్రామాల్లో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. విషజ్వరాలతో మధిర నియోజకవర్గం నాగుల వంచలో ఒకరు, మధిర మండలం మాటూరుపేటలో ఇంకొకరు మృతి చెందడంతో అంతా బెంబేలెత్తుతున్నారు. మడుపల్లి గ్రామం మంచాన పట్టింది. ఒక్కో ఊరిలో పదుల సంఖ్యలో జ్వర పీడితులు కనిపిస్తున్నారు. మధిర నియోజకవర్గంలో తీవ్రత అధికంగా ఉంది. డెంగీ, టైఫాయిడ్ జ్వరాలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎవరింట్లో చూసినా జ్వరంతో మంచం పట్టి ఒక్కరైనా కనిపిస్తున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాల ప్రభావంతో..పారిశుద్ధ్య సమస్య నెలకొంది. దోమల స్వైర విహారంతో జ్వరాల బారిన పడుతున్నారు. జిల్లాలో ఈ సంవత్సరం 254 డెంగీ కేసులు నమోదవ్వగా, జూలై, ఆగస్టు నెల ల్లోనే వాటి సంఖ్య ఎక్కువగా ఉంది. జిల్లా వైద్య ఆరోగ్య లెక్కల ప్రకారం జూన్‌లో 3, జూలైలో 28 మందికి డెంగీ సోకగా అగస్టు నెలలో ఇప్పటి వరకు 101 మంది డెంగీ బారిన పడటం గమనార్హం. ఇంకా లెక్కల్లోకి రానిమంది అనేకం ఉన్నారు.

డెంగీ, మలేరియా కేసుల వివరాలు

సంవత్సరం	డెంగీ	మలేరియా
2014	93	49
2015	220	90
2016	1215	20
2017(అగష్టు 26)	254	30

టైఫాయిడ్..డెంగీ తీవ్రత అధికం..

జిల్లాలో టైఫాయిడ్ జ్వరం ఎక్కువగా వ్యాప్తి చెందుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు మూడువేల మంది టైఫాయిడ్ బారిన పడినట్లు వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు పేర్కొంటున్నారు. నీరు కలుషితం కావడంతో ఈ జ్వరం వ్యాప్తి చెందుతోంది. గ్రామాల్లో వాటర్ ట్యాంక్‌లు శుభ్ర పరచకపోవటం వల్ల సమస్య తలెత్తుతోంది. డెంగీ కేసులు కూడా ఎక్కువగా నమోదవుతున్నాయి. ఈ నెలలోనే వంద మందికి పైగా డెంగీ బారినపడ్డారు. ముఖ్యంగా ముదిగొండ మండలం చింతగుర్తి, చిరుమర్రి, చింతకాని మండలం నాగులవంచ, మాటూరుపేటలో డెంగీ ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. అధికారులు వైద్యశిబిరాలు పెట్టినా..అదుపులోకి రావట్లేదు. వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నారు. శానిటేషన్ టీంలు పెట్టి మురికి గుంతల్లో ఫాగింగ్ చేయిస్తున్నారు. రక్త నమూనాలు సేకరిస్తూ పరిస్థితిని సమీక్షిస్తున్నారు. జ్వరం వస్తే..డెంగీగా భావించి భయపడొద్దని వైద్యులు సూచిస్తున్నారు. జ్వరం వచ్చిన 24 గంటల తర్వాత గానీ మలేరియా టెస్ట్ చేయించుకోవాలని, 5 రోజులకు డెంగీ టెస్ట్, 7 రోజులకు టైఫాయిడ్ టెస్ట్ చేయించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

ముమ్మర చర్యలు తీసుకుంటున్నాం..



వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకుంటున్నాం. నాగులవంచ ప్రాంతంలో రెండు పురాతన బావులు, చెత్తా, చెదారంతో దోమలు వృద్ధి చెంది..జబ్బుల బారిన పడుతున్నారు. ఫాగింగ్ చేయిస్తున్నాం. ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాం. ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

– డీఎంహెచ్‌ఓ కొండల్‌రావు

డెంగీపై ఆందోళన చెందొద్దు

జిల్లా మలేరియా అధికారి రాంబాబు


నాగులవంచలో జ్వరపీడితుల్ని పరీక్షిస్తున్న డీఎంఓ రాంబాబు

చింతకాని: డెంగీ జ్వరాల విషయంలో ప్రజలు ఆందోళన చెందవద్దని జిల్లా మలేరియా అధికారి (డీ ఎంఓ) రాంబాబు తెలిపారు. నాగులవంచ గ్రామంలో నిర్వహిస్తున్న వైద్యశిబిరాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..పలు మండలాల్లోని ప్రజలు విషజ్వరాలతో బాధపడుతున్నారని, జ్వరాలను అదుపు చేసేందుకు వైద్యసిబ్బంది కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు నాగులవంచ గ్రామంలో 25 మందికి, నేరడలో ఒకరికి డెంగీ పాజిటివ్ వచ్చిందని తెలిపారు. వైద్యశిబిరంలో 109 మంది జ్వరపీడుతుల నుంచి రక్త నమూనాలను సేకరించి ప్లేట్‌లెట్ లెక్కింపు కోసం పంపించామని తెలిపారు. గ్రామంలో ప్రతిరోజూ కొత్తగా 10 నుంచి 20 మంది జ్వరపీడుతులు వైద్య శిబిరానికి వస్తున్నారని, వారి నుంచి రక్త నమూనాలను సేకరిస్తున్నామని, డెంగీ నిర్ధారణ కోసం ఖమ్మం పంపిస్తున్నట్లు వివరించారు. వర్షాలు పడుతుండటంతో దోమల లార్వా వృద్ధి చెందుతోందని అన్నారు. డెంగీతో సోమవారం మృతిచెందిన బిల్లకంటి చిలకమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ పడిశాల లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ ఎండీ.నవాబ్‌పాషా, ఈఓఆర్డీ రామయ్య, వైద్యులు శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి బత్తిన శ్రీనివాసరావు, సూపర్‌వైజర్లు జైపాల్, జయలక్ష్మి, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలి


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఇరిగేషన్ సిబ్బంది

పాల్వంచరూరల్: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు చేయాలని, పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని ఉద్యోగులు కోరారు. సీపీఎస్ ఉద్యోగులు సెప్టెంబర్ 1నుంచి చేపట్టిన సామూహిక సెలవు వాల్‌పోస్టర్లను మంగళవారం స్థానిక ఇరిగేషన్ కార్యాలయంలో జిల్లా అధికారి కె.వెంకటేశ్వరరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సీపీఎస్ రద్దుకోసం ఇంజనీర్లంతా ఐక్యంగా ముందుకు రావడం అభినందనీయమన్నారు. సీపీఎస్ ఉద్యోగులు తక్కువ సంఖ్యలో ఉన్నప్పటికీ నిరాశపడొద్దన్నారు. ఓపీఎస్ ఉద్యోగుల సహకారముంటుందని తెలిపారు. సీపీఎస్ ఉద్యోగులకు కూడా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలిని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్.నవీన్‌కుమార్, తెలంగాణ ఇరిగేషన్ గ్రాడ్యుయేట్ ఇంజనీర్ల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు వై.రాంబాబు, టీఎన్‌జీఓ పాల్వంచ యూనిట్ అధ్యక్షుడు సాధు, కార్యదర్శి నర్సింహారావు, టీఈఏ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి టి.నాగరాజు, వేల్పుల శ్రీనివాసరావు, విజయలక్ష్మి, రమణ, ఇరిగేషన్ డీఈ తిరుపతి పాల్గొన్నారు.

విషజ్వరాల నియంత్రణపై ప్రభుత్వం దృష్టి

– జెడ్పీ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత


నాగులవంచలో జ్వరపీడితుల్ని పరామర్శిస్తున్న కవిత

చింతకాని: విష జ్వరాల నియంత్రణంపై ప్రభుత్వం దృష్టి సారించిందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత తెలిపారు. నాగులవంచ గ్రామంలో జ్వరపీడుతుల కోసం ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని మంగళవారం ఆమె సందర్శించారు. ఎందరు విషజ్వరాల బారిన పడ్డారు..? డెంగీ పాజిటివ్ వచ్చిన వారెందరు..? అనే వివరాలను డీఎంఓను అడిగి తెలుసుకున్నారు. జ్వరపీడితుల రక్తనమూనాల రిజిష్టర్లను పరిశీలించి, పీడుతుల్ని పరామర్శించారు. ఎవరూ ఆందోళన చెందొద్దని, సత్వర వైద్యసేవలు అందుతాయని అభయమిచ్చి, ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి డబ్బుల్ని వృథా చేసుకోవద్దని సూచించారు. పంచాయతీ, వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి సామ్రాజ్యం, సర్పంచ్ పడిశాల లక్ష్మీనారాయణ, జిల్లా మలేరియా అధికారి రాంబాబు, ఎంపీడీఓ ఎండీ.నవాబ్‌పాషా, ఈఓఆర్డీ రామయ్య, వైద్యులు శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి బత్తిన శ్రీనివాసరావు, హెల్త్ సూపర్‌వైజర్లు జైపాల్, జయలక్ష్మి, మంగమ్మ, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి మంత్రి తుమ్మల పర్యటన

సాక్షి ప్రతినిధి, ఖమ్మం: రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం నుంచి పర్యటించనున్నారు. బుధవారం సాయంత్రం 4గంటలకు ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట క్రాస్‌రోడ్డు వద్ద రామ్‌లీలా ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే టీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. శుక్రవారం ఉదయం 10:30గంటలకు ఖమ్మంలోని టీటీడీసీలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల స్థాయిలో మిషన్ భగీరథపై నిర్వహించే సమావేశానికి హాజరవుతారని తెలిపారు. మధ్యాహ్నం 2: 30 గంటలకు తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెంలో గ్రామ పంచాయతీ బిల్డింగ్‌ను ప్రారంభిస్తారు. 3గంటలకు కుక్కలతండాలో ఆర్‌అండ్‌బీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తారు. 3:30కు మాదిరిపురంలో గిరిజన బాలికల రెసిడెన్షియల్ పాఠశాలకు శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత నియోజకవర్గ స్థాయి రైతు సమన్వయ సమితి సమావేశానికి హాజరవుతారు. శనివారం ఉదయం 9: 30 గంటలకు సత్తుపల్లిలో స్త్రీశక్తి భవనాన్ని, 10గంటలకు అయ్యగారిపేటలో మార్కెట్ గోదామును, 11గంటలకు లంకాసాగర్‌లో చేపపిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభిస్తారు. నియోజకవర్గ రైతు సమన్వయ సమితి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరవుతారు.

విద్యార్థులు ఉన్నతులుగా ఎదగాలి

– డీఐఈఓ ఆంధ్రూస్


ఆంధ్రూస్‌ను సన్మానిస్తున్న అధ్యాపకులు

బోనకల్: విద్యార్థులు క్రమశిక్షణగా చదువుకొని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డీఐఈఓ ఆంధ్రూస్ సూచించారు. మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ..విద్యార్థులు సెల్‌ఫోన్ వాడకాన్ని తగ్గించి, చదువుపై దృష్టి సారించాలన్నారు. అనంతరం ఆయనను కళాశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవిబాబు, అధ్యాపకులు నాగేందర్, తిరుపతిరావు, పద్మావతి, రాణి, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



వెండితెర



తెలుగు:
నేనే రాజు నేనే మంత్రి: మహేశ్వరి, ఎ/సి, డీటీ ఎస్ (కొత్తగూడెం), **ఆనందోబ్రహ్మ:** విశ్వరూపా, డీటీఎస్ (కొత్తగూడెం). **ఫిదా:** దుర్గా, ఎ/సి, డిటిఎస్ (కొత్తగూడెం), **ఫిదా:** శ్రీవెంకటేశ్వర, (పాల్వంచ), **జయ జానకి నాయక:** శ్రీపూర్ణ (కొత్తగూడెం), **శమం తకమణి:** వేణుగోపాల్ (పాల్వంచ), **దండుపాల్యం-2:** శాంతి, (పాల్వంచ), **లై:** పరమేశ్వరి (కొత్తగూడెం)

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పర్యటన

పాల్వంచరూరల్/సింగరేణి(కొత్తగూడెం): రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నాగిరెడ్డి మంగళవారం పాల్వంచ, కొత్తగూడెంలో పర్యటించారు. మం డల పరిధిలోని పెద్దమ్మతల్లిని ఎమ్మెల్యే జలగం వెంకటారావుతో కలిసి మంగళవారం రాత్రి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ఆల య సంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ కోడి బాలశౌరి.. కమిషనర్, ఎమ్మెల్యేలకు అమ్మవారి శేషవస్త్ర, ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ధర్మకర్తలు ధర్మసోత్తు విజయ, కొత్తవెంకట్‌రెడ్డి, ఆరుద్ర సత్యనారాయణ, అర్చకులు పురాణం పురుషోత్తమ్మశాస్త్రి. తహసీల్దార్ బి.గన్యా, కొత్తగూడెం డీఎస్పీ సురేందర్‌రావు, సీఐ సుకూర్, ఎస్‌ఐ. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నా రు. అయితే అంతకు ముందు ఎన్నికల కమిషనర్ నాగిరెడ్డిని ఎమ్మెల్యే వెంకటరావు లక్ష్మీదేవిపల్లిలోని ఇల్లెందు గెస్ట్‌హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిసి.. శాలువాతో సన్మానించారు.



పెద్దమ్మతల్లికి పూజలు చేస్తున్న నాగిరెడ్డి, జలగం

రామాలయాన్ని దర్శించుకున్న నాగిరెడ్డి

పాల్వంచ: పాల్వంచలోని భజన మందిర స్థలంలో గల శ్రీరామాలయాన్ని మంగళవారం సాయంత్రం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నాగిరెడ్డి, ఎమ్మెల్యే జలగం వెంకట్రావ్‌లు సందర్శించారు. వారి వెంట ఆలయ కమిటీ ఛైర్మన్ కొత్తా వెంకటేశ్వర్లు, ఈఓ రజిని కుమారి, కమిటీ సభ్యులు చలువాది ప్రకాష్, కొప్పరపు చిన్న వెంకటేశ్వర్లు, ప్రసాదరావు పాల్గొన్నారు.

ప్రణాళికతో చదివితే విజయం తథ్యం

పాల్వంచరూరల్: పోటీ పరీక్షలకు ప్రణాళికతో చదివితే వారు తప్పక విజయం వరిస్తుందని తహసీల్దార్ బి.గన్యా అన్నారు. మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో మంగళవారం ఫారెస్ట్ ఆఫీసర్స్ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని తహసీల్దార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎఆర్. సత్యవతి, మానస అకాడమీ డైరెక్టర్ టి.ప్రభుకుమార్, పాల్గొన్నారు.

గుర్తింపు సంఘం ఎన్నికల్లో 1535ను గెలిపించాలి

పాల్వంచ: టీఎస్ జెన్‌కోలో జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో తెలంగాణా రాష్ట్ర పవర్ ఎంప్లాయీస్ యూనియన్(1535)ను గెలిపించాలని రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఎ.వజీర్ అన్నారు. మంగళవారం స్తానిక కేటీపీఎస్ ఓఅండ్ఎం, 5,6 దశల కర్మాగారల్లో మోటర్ సైకిల్ ర్యాలీలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అకౌంట్స్ విభాగం, అడ్మినిస్ట్రేటివ్ సిబ్బందిని కలిసి నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో పి.రాము, కొర్రా వెంకట్, ఎ.శంకర్‌మణి, ఎస్.మురళీకృష్ణ, కొర్రా వెంకట్ పాల్గొన్నారు.

1104ను ఆదరించండి

కార్మికుల పక్షాన నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న 1104 యూనియన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.సుదీర్ అన్నారు. కేటీపీఎస్ అంబేద్కర్ సెంటర్ వద్ద గల శ్రీకనక దుర్గ ఆలయంలో పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టి.అంజయ్య, బివి.రావు, పి.సత్యం, కె.రాజేందర్, శ్రీనివాస రెడ్డి, కె.జయరాజు పాల్గొన్నారు.

నీలం నర్సమ్మ మృతి తీరనిలోటు

కొత్తగూడెంక్రైం: కొత్తగూడెం పట్టణంలోని రామవరానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమరాజు తల్లి నీలం నర్సమ్మ (75) అకాల మరణం పార్టీకి తీరని లోటని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎం.ఎ.రజాక్, యూత్ కాంగ్రెస్ నాయకులు బత్తుల వీరయ్య, ఎం.డి.గౌస్, బాలాజీనాయక్, ఎం.ఎ.ఖాన్, రమేష్, అశోక్, చంద్రయ్య, కనకరాజు, శ్రీధర్ పాల్గొన్నారు.

తెలంగాణ జాగృతి విద్యావిభాగం జిల్లా కో కన్వీనర్‌గా సాధిక్

సూపర్‌బజార్ (కొత్తగూడెం): తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం (టీజేఎస్ఎఫ్) జిల్లా కో-కన్వీనర్‌గా సయ్యద్ సాధిక్‌పాషా నియమితులయ్యారు. మణుగూరులో మంగళవారం జరిగిన జిల్లా సమావేశంలో ఈ మేరకు నియమించినట్లు పాషా తెలిపారు.

సెంట్రల్ వర్క్‌షాపులో స్వచ్ఛపక్వాడ

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలోని సెంట్రల్ వర్క్‌షాపులో మంగళవారం స్వచ్ఛపక్వాడ్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వర్క్‌షాపులో గత కొంత కాలంగా ఉన్న చెత్తచెదారాన్ని శుభ్రపరిచారు. అనంతరం వర్క్‌షాపులో మొక్కలు నాటారు. కార్యక్రమంలో వర్క్‌షాపు డీజీఎం జేసురత్నం, ఫిజులార్డ్, మోహన్‌రావు, కాంతారావు, సూపర్ వైజర్లు సూర్యనారాయణ, ప్రసాదరావు, జనార్ధన్, శ్రీనివాస్‌రెడ్డి టీబీజీకేఎస్ నాయకులు డప్పుకుమార్ పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

కొత్తగూడెం అర్బన్: కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండ్‌లో బుధవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం జరుగనున్నదని డిపో మేనేజర్ నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం 11 నుంచి 12 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. 99592 25959 నంబర్‌కు ఫోన్ చేసి ప్రమాణికులు, ప్రజలు సలహాలు, సూచనలు చేసి డిపో అభివృద్ధికి సహకరించాలన్నారు.

నిలిచిపోయిన ఇసుక రవాణ

పాల్వంచరూరల్: ఇసుక రవాణా వివాదంగా మారడంతో సోములగూడెంలో మంగళవారం ఇసుక ర్యాంప్‌ను నిలిపివేశారు. సోములగూడెంలోని కిన్నెరసానివాగు ర్యాంప్‌నుంచి ఇసుకను అక్రమంగా రవాణ చేస్తున్న ట్రాక్టర్లను మార్గమధ్యలో బిక్కుతండావాసులు, ఎంపీపీ భూక్యాఅరుణ అడ్డుకున్నారు. అనంతరం సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ రాములు, ట్రాక్టర్ యాజమానులు, స్థానికులకు మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో ఈ క్రమంలో ర్యాంపును నిలిపివేశారు.

జాతీయ క్రీడా దినోత్సవం

కొత్తగూడెంటౌన్: జాతీయ క్రీడల దినోత్సవం సందర్భంగా హాకీ మాంత్రికుడు ద్యాన్‌చంద్ పుట్టినరోజును లక్ష్మీదేవిపల్లిలోని శ్రీ విద్యా విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వినూత్న ప్రదర్శన చేశారు. 120 మంది కలిసి నేషనల్ స్పోర్ట్స్ డే అంటూ అక్షర రూపాన్ని ఇచ్చి క్రీడా స్ఫూర్తిని చాటారు.

యోగా పోటీలు..

ఒలంపిక్ అసోసియేషన్, ఏఐవైసీఎం కొత్తగూడెం అధ్వర్యంలో పాత కొత్తగూడెంలోని జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో యోగా పోటీలను యోగా గురువు గుమలాపురం సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగాయి.

కూల్చేశారు..



సాక్షి ఎఫెక్ట్..

రామవరంలో శిథిలమై ప్రమాదకరంగా ఉన్న భవనాన్ని సింగరేణి అధికారులు మంగళవారం కూల్చివేశారు. ఈ భవనం ప్రమాదకరంగా మారిందంటూ గత జూలై 16వ తేదీన 'రెప్పపాటులో' శీర్షికతో 'సాక్షి'లో ప్రచురితమైన ఫొటోఫీచర్‌కు అధికారులు స్పందించారు. ఎంతో ప్రమాదకరంగా ఉన్న ఈ భవనాన్ని కూల్చివేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. –'సాక్షి'ఫొటో గ్రాఫర్



పూజలో పాల్గొన్న ఎస్పీ అంబర్‌కిషోర్‌ఝా

ఓఎస్డీ కార్యాలయంలో అన్నదానం

కొత్తగూడెంక్రైం: కొత్తగూడెంలోని ఓఎస్డీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహానికి మంగళవారం జిల్లా ఎస్పీ అంబర్‌కిషోర్ ఝా కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. షనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సత్యసాయి వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ సునీల్‌భట్, కొత్తగూడెం డీఎస్పీ బి.సురేందర్ రావు, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ చెన్నామాల సుబ్బారావు, సీఐలు ఎం.ఎ.షకూర్, శ్రీనివాస్, ఎస్సైలు రామకృష్ణ, రవి, ఆర్ఎస్సైలు దామోదర్, తిరుపతి, శ్రీధర్, ఎంటీవో సోములు, సత్యసాయి వృద్ధాశ్రమంలోని వృద్ధులు, స్పెషల్ పార్టీ సిబ్బంది, గ్రేహౌండ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

భజరంగదళ్ పట్టణ ప్రముఖ్‌గా సంతోష్

కొత్తగూడెంఅర్బన్: భజరంగదళ్ పట్టణ ప్రముఖ్‌గా సంతోష్‌రాజ్‌పుత్ మంగళవారం నియమితులైయ్యారు. ఈ సందర్భంగా భజరంగ్‌దళ్ జిల్లా ప్రముఖ్ కూరపాటి రవీందర్, సంతోష్‌కు నియమకపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పి.సంతోష్, ఈ.సాయి, బాబి, పవన్, రాజు, కౌషిక్, కిరణ్, జోషి, మహేష్, దామర్ల మహేష్, కృష్ణ, అత్తులూరి రాము పాల్గొన్నారు.

ఏబీవీపీ రామచంద్ర కళాశాల కమిటీ ఎన్నిక

కొత్తగూడెం: పట్టణంలోని శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శి రాజు ఆధ్వర్యంలో కళాశాల అధ్యక్షులుగా డి నరేష్, ఇన్‌చార్జ్‌గా ఎస్‌కే నాగూల్ మీరా, కార్యదర్శిగా గౌషియా బేగం, ఉపాధ్యక్షులుగా శేఖర్, వసంత, నవీన్, సహాయ కార్యదర్శిగా నయూంపాషా, ఇతర కార్యవర్గాన్ని ప్రకటించారు. కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

యాదవ సంఘం జిల్లా కమిటీ నియామకం

పాల్వంచ: అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడిగా దుబాకుల సత్యనారాయణ యాదవ్, అధికార ప్రతినిధిగా దుబాకుల కిరణ్ యాదవ్‌లు నియామకమయ్యారు. మంగళవారం ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు కొడగాని పరమేష్ యాదవ్ నుంచి వారికి నియామక ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా వారు తమను నియమించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు హెచ్ఎంల సమావేశం

జూలూరుపాడు: మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలతో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి గుగులోతు వెంకట్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు జరిగే సమావేశానికి అన్ని ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలందరూ సకాలంలో హాజరు కావాలని కోరారు.

నేడు రక్తదాన శిబిరం

సూపర్‌బజార్ (కొత్తగూడెం): మాజీ మంత్రి కోనేరు నాగేశ్వరరావు జయంతి సందర్భంగా బుధవారం 7హిల్స్ సెంటర్‌లోని ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద రక్తదాన శిబిరం, పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్‌చార్జి కోనేరు సత్యనారాయణ మంగళవారం తెలిపారు.

4న సర్టిఫికెట్ల పరిశీలన

కొత్తగూడెంఅర్బన్: జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ కింద 2016-17 సంవత్సరానికి సంబంధించి డ్రైవర్ ఎంపవర్మెంట్ పథకం కింద ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి సెప్టెంబర్ 4వ తేదీన ధ్రువీకరణ పత్రాలను పరిశీలించనున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వహక సంచాలకుడు ఎస్.మహేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాలు చేసిన కేసు?



కొప్పుల మల్లేశం
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ కళాశాల.

జనరల్ స్టడీస్ ఇండియన్ పాలిటీ ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. స్వాతంత్ర్యానంతరం తొలి భాషాప్రయుక్త రాష్ట్రం ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1948 2) 1953
3) 1955 4) 1956

2. భారత్, బ్రిటిష్ రాజ్యాంగాల్లో ఉండే సాధారణ అంశాలు ఏవి?
ఎ) సమన్యాయ పాలన
బి) ఏక పౌరసత్వం
సి) డాక్ట్రిన్ ఆఫ్ ప్లెజర్
డి) తాత్కాలిక సభాధ్యక్షుడు
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి

3. జమ్ము-కశ్మీర్ రాష్ట్రానికి సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
1) అసెంబ్లీ పదవీ కాలం ఆరేళ్లు
2) గవర్నర్ కనీస వయసు 30 ఏళ్లు
3) విధాన పరిషత్ సభ్యుల సంఖ్య - 36
4) తొలిసారి రాష్ట్రపతి పాలన - 1984

4. భారతదేశంలో ప్రధానమంత్రి అధికారం కింద పేర్కొన్న ఏ సందర్భంలో బలహీనమవుతుంది?
1) సంకీర్ణ ప్రభుత్వం వల్ల
2) పార్లమెంటరీ ప్రభుత్వం వల్ల
3) ఏక పార్టీ ఆధిపత్యం వల్ల
4) అత్యవసర అధికారాల వల్ల

5. భారత రాజ్యాంగం ప్రకారం, బలహీన వర్గాలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అనేవి..?
1) ఆదేశిక సూత్రాలు
2) సంక్షేమ సూత్రాలు
3) ప్రాథమిక హక్కులు
4) పౌరహక్కులు

6. భారతదేశంలో 'నిర్ణయీకరణ'కు అత్యున్నత వేదిక ఏది?
1) సుప్రీంకోర్టు
2) పార్లమెంట్ 3) రాజకీయ పార్టీలు
4) గ్రామసభ

7. భారత పార్లమెంట్‌ను రాష్ట్రపతి 'ప్రోరోగ్' చేస్తారు. దీని అర్థం?
1) లోక్‌సభను రద్దు చేయడం
2) పార్లమెంట్‌ను సమావేశ పరచడం
3) పార్లమెంట్ సమావేశాలను ముగించడం
4) పార్లమెంట్‌ను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించడం

8. రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ ప్రకారం, రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది?
1) 142 2) 144
3) 146 4) 147

9. భారత రాజ్యాంగంలో 'పీఠిక' అనేది?
1) షెడ్యూళ్లలో అంతర్భాగం
2) భాగాల్లో అంతర్భాగం
3) ఆర్టికల్స్‌లో అంతర్భాగం
4) రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఉండే అంతర్భాగం

10. దేశంలో అతిపెద్ద హైకోర్టు 'అలహాబాద్ హైకోర్టు' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1866 2) 1871
3) 1884 4) 1862

11. రాష్ట్ర స్థాయిలో విధాన సభ ఆమోదించిన సాధారణ బిల్లును విధాన పరిషత్ గరిష్టంగా ఎంతకాలం జాప్యం చేయగలుగుతుంది?
1) ఒక నెల 2) మూడు నెలలు
3) నాలుగు నెలలు 4) ఆరు నెలలు

12. మండల సంఘాలు (జోనల్ కౌన్సిల్స్) అనేవి?
1) రాజ్యాంగబద్ధమైనవి
2) సలహా సంఘాలు
3) కార్య నిర్వాహక సంస్థలు
4) శాసనసభ సంస్థలు

13. రాజ్యాంగ సవరణ మొదటగా ఎక్కడ నుంచి ప్రారంభమవుతుంది?
1) రాజ్యసభలో 2) లోక్‌సభలో
3) రాజ్యసభలో లేదా లోక్‌సభలో
4) రాజ్యసభలో, లోక్‌సభలో లేదా రాష్ట్ర శాసనసభలో

14. జాతీయ వేతన సవరణ కమిషన్ మొదటి చైర్మన్ ఎవరు?
1) రవీంద్ర వర్మ
2) వి.టి. కృష్ణమాచారి
3) ఎస్.ఎన్. ముఖర్జీ
4) వరదాచారి అయ్యర్

15. కింది వాటిలో నిర్ణీత కాల పరిమితి లేని పదవి ఏది?
1) అటార్నీ జనరల్
2) యూపీఎస్సీ చైర్మన్
3) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
4) ప్రధాన ఎన్నికల కమిషనర్

16. జిల్లా కలెక్టర్ ఏ శాఖ పరిధిలోకి వస్తాడు?
1) రెవెన్యూ 2) ఫైనాన్స్
3) ప్రణాళిక శాఖ
4) సాధారణ పరిపాలన శాఖ

17. కింది వాటిలో ప్రాథమిక హక్కు ఏది?
1) ఎస్సీ, ఎస్టీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు
2) ఎస్సీ, ఎస్టీలకు లోక్‌సభ, అసెంబ్లీల్లో రిజర్వేషన్లు
3) ఎస్సీ, ఎస్టీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు
4) పైవన్నీ

18. కేంద్ర, రాష్ట్రాల సంబంధాల పునఃపరిశీలనకు ఎం.ఎం. పూంఛీ కమిషన్‌ను వేసిన ప్రధాని ఎవరు?
1) అటల్ బిహారీ వాజ్‌పేయి
2) మన్మోహన్ సింగ్
3) వి.పి. సింగ్ 4) దేవెగౌడ

19. కింది వారిలో 1966లో తాష్కెంట్ ఒప్పందంపై సంతకాలు చేసిందెవరు?
1) ఎల్.బి. శాస్త్రి, జుల్ఫికర్ అలీభుట్టో
2) ఎల్.బి. శాస్త్రి, ఆయూబ్ ఖాన్
3) ఇందిరాగాంధీ, జుల్ఫికర్ అలీ భుట్టో
4) ఇందిరాగాంధీ, ఆయూబ్ ఖాన్

20. లోక్‌సభకు తొలిసారి 'హంగ్' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1977 2) 1971
3) 1989 4) 1991

21. కింది వాటిలో హైకోర్టు లేని నగరం ఏది?
1) రాంచీ 2) బిలాస్‌పూర్
3) డెహ్రాడూన్ 4) అహ్మదాబాద్

22. 'ఆపరేషన్ విజయ్' ద్వారా భారత్‌లో విలీనమైన రాష్ట్రం?
1) పుదుచ్చేరి 2) సిక్కిం
3) గోవా 4) జమ్ము-కశ్మీర్

23. కింది వారిలో భారత్‌లో వైస్రాయ్, గవర్నర్ జనరల్‌గా పనిచేసిన వారెవరు?
1) లార్డ్ కానింగ్, లార్డ్ రీడింగ్
2) లార్డ్ కానింగ్, మౌంట్ బాటెన్
3) మౌంట్ బాటెన్, లార్డ్ రీడింగ్
4) లార్డ్ వెల్లింగ్టన్, లార్డ్ మెకాలే

24. కొంతమంది విధాన పరిషత్ సభ్యులను విధాన సభ సభ్యులు ఎన్నుకునే విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
1) జర్మనీ 2) దక్షిణాఫ్రికా
3) నార్వే 4) ఫ్రాన్స్

25. రాజ్యాంగాన్ని అధికారికంగా హిందీ, అరబిక్ భాషల్లోకి తర్జుమా చేసిన సంవత్సరాలు వరుసగా?
1) 1987, 2007 2) 1987, 2014
3) 1997, 2014 4) 1997, 2007

26. 1946లో భారతదేశంలో తాత్కాలిక ప్రభుత్వం దేని ప్రకారం ఏర్పడింది?
1) రాజాజీ ఫార్ములా
2) వేవెల్ ప్లాన్
3) కేబినెట్ మిషన్ ప్లాన్
4) మౌంట్ బాటెన్ ప్లాన్

27. "Constitution Government in India" గ్రంథ రచయిత ఎవరు?
1) బార్కర్ 2) గ్రాన్‌విల్ ఆస్టిన్
3) జె.ఆర్. శివాక్ 4) ఎం.వి. పైలీ

28. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు నిబంధనలను తెలిపే ఆర్టికల్ ఏది?
1) 307 2) 309
3) 314 4) 317

29. కొత్తగా ఒక రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే సవరించాల్సిన షెడ్యూళ్లు ఏవి?
1) 1, 2 2) 1, 3
3) 1, 4 4) 1

30. భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో ఉన్న 22 భాషల్లో కింది వాటిలో లేని భాషలు?
1) ఇంగ్లిష్, రాజస్థానీ
2) కశ్మీరీ, ఉర్దూ
3) సంస్కృతం, కొంకణి
4) డోగ్రీ, సంతాలీ

31. భారత రాజ్యాంగంలో అంతర్రాష్ట్ర వ్యాపారం గురించి ఏ భాగంలో పేర్కొన్నారు?
1) 12 2) 13
3) 14 4) 15

32. రాజకీయ పార్టీలు, అవి ఏర్పడిన సంవత్సరాల సరైన వరస క్రమం ఏది?
ఎ) డి.ఎం.కె బి) అకాలీదళ్
సి) శివసేన డి) నేషనల్ కాన్ఫరెన్స్
1) బి, సి, ఎ, డి 2) ఎ, బి, డి, సి
3) బి, డి, ఎ, సి 4) బి, ఎ, సి

33. కింద పేర్కొన్న ఏయే సంవత్సరాల్లో మనదేశం అణు ప్రయోగం నిర్వహించింది?
1) 1974, 1996 2) 1976, 1996
3) 1974, 1998 4) 1976, 1998

34. ఆర్టికల్స్‌కు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) బిరుదుల నిషేధం - ఆర్టికల్ 18
2) బాల కార్మిక వ్యవస్థ నిషేధం - ఆర్టికల్ 23
3) మద్యపాన నిషేధం - ఆర్టికల్ 47
4) వివక్షత నిషేధం - ఆర్టికల్ 15

35. భారత రాష్ట్రపతికి ఏ బిల్లుల విషయంలో నిరపేక్ష వీటో అధికారం ఉంటుంది?
1) పబ్లిక్ బిల్లులు
2) ప్రైవేట్ బిల్లులు 3) సాధారణ బిల్లులు
4) పైవన్నీ

36. 'పోటా' బిల్లు విషయంలో పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశానికి అధ్యక్షత వహించిన వారెవరు?
1) జి.ఎం.సి. బాలయోగి
2) పి.ఎ. సంగ్మా 3) పి.ఎం. సయీద్
4) మనోహర్ జోషీ

37. ఆర్టికల్ 360 ప్రకారం, రాష్ట్రపతి విధించే ఆర్థిక అత్యవసర పరిస్థితి గరిష్ట కాల పరిమితి?
1) ఏడాది 2) రెండేళ్లు
3) మూడేళ్లు 4) అనిశ్చితం

38. అతి ఎక్కువ వయసులో భారత ప్రధాని అయిన వ్యక్తి?
1) చరణ్‌సింగ్ 2) మొరార్జీ దేశాయ్
3) అటల్ బిహారీ వాజ్‌పేయి
4) చంద్రశేఖర్

39. "A Foreign Policy of India" పుస్తక రచయిత ఎవరు?
1) ఐ.కె. గుజ్రాల్ 2) వి.పి. సింగ్
3) జవహర్ లాల్ నెహ్రూ
4) దేవెగౌడ

40. మైనారిటీ ప్రభుత్వం అంటే?
1) మైనారిటీలకు ప్రాధాన్యం ఇచ్చేది
2) మైనారిటీలు అధికారం చేపట్టడం
3) సాధారణ మెజారిటీ కూడా లేని ప్రభుత్వం
4) సంకీర్ణ ప్రభుత్వానికి మరోపేరు

41. కింది వాటిలో ఇప్పటి వరకు తెలుగువారు చేపట్టని పదవులు ఏవి?
ఎ) లోక్‌సభ స్పీకర్
బి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
సి) ఉపరాష్ట్రపతి
డి) ఉప ప్రధానమంత్రి
1) బి, డి 2) ఎ, బి
3) ఎ, డి 4) డి

42. పార్లమెంట్‌లో నిర్వహించే 'జీరో అవర్'ను ఏ సంవత్సరం నుంచి ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు?
1) 1994 2) 2004
3) 2008 4) 2010

43. పండిట్ గోవింద్ వల్లభ్ పంత్ పేరుతో ఇచ్చే 'ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు' పొందిన ఏకైక మహిళ ఎవరు?
1) ఇందిరాగాంధీ 2) మీరాకుమార్
3) సుమిత్రా మహాజన్
4) సుష్మా స్వరాజ్

44. ప్రత్యేక సెలవుతో కూడుకున్న వివాదాల (SLP) గురించి తెలిపే ఆర్టికల్ ఏది?
1) 134 2) 136
3) 137 4) 138

45. తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాల్ చేసిన కేసు?
1) చంపకం దొరై రాజన్ కేసు
2) ఎ.కె. గోపాలన్ కేసు
3) బెలా బెనర్జీ కేసు
4) శంకరీ ప్రసాద్ కేసు

46. 'మంత్రాలయం' అని ఏ రాష్ట్ర సచివాలయ భవనాన్ని పిలుస్తారు?
1) మధ్యప్రదేశ్ 2) మహారాష్ట్ర
3) కర్ణాటక 4) ఉత్తరప్రదేశ్

47. 'ఉన్నత విద్యా పరిశోధన' ఏ జాబితాలోని అంశం?
1) కేంద్ర జాబితా 2) రాష్ట్ర జాబితా
3) ఉమ్మడి జాబితా 4) అవశిష్ట అంశం

48. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక 'శవపరీక్ష' లాంటిదని విమర్శించిన వారెవరు?
1) వి.కె. షుంగ్లూ 2) పాల్ ఆపిల్ బీ
3) సి.జి. సోమయ్య
4) ఎం.పి. శర్మ

49. స్థానిక సంస్థల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించిన తొలి రాష్ట్రం ఏది?
1) రాజస్థాన్ 2) మధ్యప్రదేశ్
3) కేరళ 4) బీహార్

50. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ఏ సంవత్సరంలో అమల్లోకి వచ్చింది?
1) 2010 2) 2011
3) 2012 4) 2013

సమాధానాలు

1) 2	2) 2	3) 4	4) 1	5) 3
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 3	12) 2	13) 3	14) 4	15) 1
16) 4	17) 1	18) 2	19) 2	20) 3
21) 3	22) 3	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 2	29) 3	30) 1
31) 2	32) 3	33) 3	34) 2	35) 2
36) 3	37) 4	38) 2	39) 1	40) 3
41) 4	42) 2	43) 4	44) 2	45) 4
46) 2	47) 1	48) 2	49) 4	50) 3





N. Vijayender Reddy

GENERAL AWARENESS

1. Union Home Minister Rajnath Singh attended a meeting of the Shanghai Cooperation Organization (SCO) on disaster prevention and relief held in August 2017 in Cholpon Ata, a resort town in:
1) Kazakhstan 2) Tajikistan
3) Kyrgyzstan 4) Uzbekistan
5) None of these

2. Who was sworn in as the 45th Chief Justice of India on August 28, 2017?
(He succeeded Justice J.S. Khehar)
1) Justice Deepak Gupta
2) Justice Dipak Misra
3) Justice Arun Mishra
4) Justice Ranjan Gogoi
5) Justice Kurian Joseph

3. Who won the 2017 Mark Twain Prize for American Humor?
(It is awarded by the John F. Kennedy Center for the Performing Arts)
1) Bill Murray
2) Eddie Murphy
3) David Letterman
4) Neil Simon
5) None of these

4. Where was the 2017 Global Platform for Disaster Risk Reduction held?
1) Geneva, Switzerland
2) New York, USA
3) Cancun, Mexico
4) Havana, Cuba
5) Nairobi, Kenya

5. Prime Minister Narendra Modi laid the foundation stone of the Indian Agricultural Research Institute (IARI) on May 26, 2017 at Gogamukh in:
1) Bihar
2) Odisha 3) West Bengal
4) Assam
5) Arunachal Pradesh

6. Who was the winner of the first ever genderless award at the MTV Movie & TV Awards in May 2017?
1) Emma Stone
2) Megan Fox
3) Emma Watson
4) Anne Hathaway
5) Natalie Portman

7. Who is the first Bollywood actor to speak at the TED Talks?
(TED stands for Technology, Entertainment and Design)
1) Akshay Kumar
2) Shah Rukh Khan
3) Aamir Khan
4) Amitabh Bachchan
5) None of these

8. The Organization of American States (OAS) is headquartered in:
1) Ottawa 2) Santiago
3) Mexico City
4) Washington, D.C.
5) Buenos Aires

9. Which country announced its intention to withdraw from the Organization of American States in April 2017?
1) Bolivia 2) Cuba
3) Venezuela 4) Costa Rica
5) Ecuador

10. Donald Trump became the first sitting US President to visit the Western Wall in May 2017. It is a holy site located in:
1) Israel 2) Vatican
3) Saudi Arabia
4) Germany 5) Italy

11. S. Ramassamy passed away on May 15, 2017. He was the former Chief Minister of:
1) Kerala 2) Puducherry
3) Tamil Nadu 4) Goa
5) Karnataka

12. The United Nations Organization has established a medal in recognition and commemoration of those who have lost their lives as a result of UN peacekeeping operations. It is named after which of the following Secretaries-General of the UNO?
1) Trygve Lie
2) Dag Hammarskjold
3) U Thant
4) Kurt Waldheim
5) Boutros Boutros-Ghali

13. The International Day of United Nations Peacekeepers is celebrated on:
1) March 29 2) April 29
3) May 29 4) June 29
5) July 29

14. Jonathan Demme passed away recently. He won the Academy Award for Best Director in 1991 for which of the following films?
1) Philadelphia
2) Beloved
3) A Master Builder
4) The Silence of the Lambs
5) Rachel Getting Married

15. Who became the first woman to climb Mount Everest eight times in May 2017?
1) Maya Gurung
2) Pema Diki Sherpa
3) Lhakpa Sherpa
4) Nimdoma Sherpa
5) Pujan Acharya

16. Which is the first country to have national plan for disaster risk reduction?
1) Australia 2) Canada
3) UK 4) India
5) Mexico





17. Who has been appointed as the Director General of the Indo-Tibetan Border Police (ITBP)?
1) R.K. Pachnanda
2) Rajiv Jain
3) K. Durga Prasad
4) Anil Dasmana
5) Rajiv Rai Bhatnagar

18. Which former Union Minister is the author of the book "Hope in a Challenged Democracy: An Indian Narrative"?
1) Natwar Singh
2) Jairam Ramesh
3) P. Chidambaram
4) Ashwani Kumar
5) Jaswant Singh

19. The 15th edition of Indo-French naval exercise was held in April 2017. It is known as:
1) Indra 2) Yudh Abhyas
3) Varuna 4) Sampreeti
5) Konkan

20. Which of the following days was celebrated on April 22, 2017?
1) Science Day
2) Earth Day
3) Technology Day
4) Diabetes Day
5) None of these

21. Who received the P.C. Chandra Puraskar in April 2017?
1) Kailash Satyarthi
2) Gulzar
3) Sourav Ganguly 4) Rekha
5) Hema Malini

22. Which of the following countries currently has an Indian-Origin Prime Minister?
1) Canada 2) Ireland
3) Poland 4) Australia
5) New Zealand

23. Which State government has signed a Memorandum Of Understanding (MOU) with IIT Khargpur for the development of a Happiness Index?
1) Punjab 2) Haryana
3) Madhya Pradesh
4) Andhra Pradesh
5) West Bengal

24. Hubert Minnis was elected as the new Prime Minister of which of the following countries in May 2017?
1) Haiti 2) Cuba
3) Panama 4) Bahamas
5) Dominican Republic

25. Kumarakom Bird Sanctuary is situated in which of the following States?
1) Tamil Nadu
2) Kerala 3) Goa
4) Karnataka
5) Rajasthan

26. Who was crowned Miss teen Universe 2017 in Managua, the capital city of Nicaragua?
1) Samantha Pierre (Canada)
2) Ary Trava (Mexico)
3) Srishti Kaur (India)
4) Nicole Obando (Costa Rica)
5) None of these

27. Who is the Present Prime Minister of France?
1) Emmanuel Macron
2) Edouard Philippe
3) Bernard Cazeneuve
4) Manuel Valls
5) Francois Hollande

28. Who was conferred with the first Bhairon Singh Shekhawat Lifetime Achievement Honor in Public Service in May 2017?
1) Vasudhara Raje
2) Mamata Banerjee
3) Manik Sarkar
4) Pawan Kumar Chamling
5) Naveen Patnaik

29. Which private bank has launched a new trading platform called "Selfie" for its customers?
1) Yes Bank
2) Axis Bank
3) Federal Bank
4) Kotak Mahindra Bank
5) South Indian Bank

30. According to a recently released survey, which railway station is the dirtiest among 75 busiest stations in India?
1) Bhopal 2) Indore
3) Darbhanga 4) Beas
5) Jammu

31. Which of the following micro finance institutions became a commercial bank?
1) Disha 2) Janalakshmi
3) Ujjivan 4) Bandhan
5) Equitas

32. In which country is the International Criminal Court (ICC) located?
1) Italy 2) Netherlands
3) France 4) Switzerland
5) Russia

33. Which of the following regulates commodities market?
1) FCI 2) IRDAI
3) SEBI 4) RBI
5) PFRDA

34. Vinay Mohan Kwatra has been appointed as India's Ambassador to?
1) Russia 2) Germany
3) Ukraine 4) France
5) Spain

35. "SIMBEX-17" is the bilateral naval exercise between India and:
1) South Korea
2) Sudan 3) Singapore
4) Seychelles
5) Slovakia

36. Which football team won the prestigious I-League title in April 2017?
1) Mohan Bagan
2) Minerva Punjab
3) Aizawl 4) East Bengal
5) Shillong Lajong

37. Valtteri Bottas Won the Russian Formula One Grand Prix title recently. He belongs to?
1) Russia 2) Finland
3) Australia 4) Argentina
5) Germany

38. Who won the Italian Open tennis title in Rome in May 2017?
1) Novak Djokovic
2) Rafael Nadal
3) Dominic Thiem
4) Alexander Zverev
5) Carlos Moya

39. Who won the Reykjavik Open Chess tournament in Iceland in April 2017?
1) Anish Giri
2) Abhijeet Gupta
3) Gata Kamsky
4) John Pigott
5) None of these


40. Which Indian won the Women's title in the Asian Continental Blitz Chess championship in Chengdu, China in May 2017?
1) Padmini Rout
2) Dronavalli Harika
3) Mary Ann Gomes
4) R. Vaishali
5) Soumya Swaminathan

KEY

1) 3	2) 2	3) 3	4) 3
5) 4	6) 3	7) 2	8) 4
9) 3	10) 1	11) 2	12) 2
13) 3	14) 4	15) 3	16) 4
17) 1	18) 4	19) 3	20) 2
21) 1	22) 2	23) 3	24) 4
25) 2	26) 3	27) 2	28) 4
29) 3	30) 3	31) 4	32) 2
33) 3	34) 4	35) 3	36) 3
37) 2	38) 4	39) 1	40) 4

నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 4 నీడల్లో రంగులలో ఉన్న కుందేలు నీడ ఏదో గుర్తించండి



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

car	h	o	m	e	a	b
lip	m	y	p	p	r	q
worm	r	o	i	a	s	y
yoyo	o	y	l	n	s	u
home	w	o	t	d	u	i
panda	c	a	r	a	e	f

దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న వంకాయ, ఉల్లిగడ్డ, బీరకాయ దగ్గరికి బయటి నుంచి టమాటా వెళ్లాలి. వెళ్లే దారి చూపండి.



నాన్నా చెప్పవా?

పేరుపెట్టి పిలిస్తే పందులు స్పందిస్తాయా?



మనుషులను పక్కన పెడితే, మిగతా జంతువులలోకి చింపాంజీలు చాలా తెలివైనవి. ఇక ఆ తరువాత మూడు స్థానాలనూ వరుసగా డాల్ఫిన్లు, ఏనుగులు, పందులు ఆక్రమిస్తాయి. అంటే తెలివైన జంతువుల్లో పందులది నాలుగో స్థానమన్న మాట. మనం పెంచుకునే జంతువులకు గాని, మనకు తరచూ ఎదురయ్యే జంతువులకిగానీ మనం ఏదన్నా పేరు పెట్టి పిలవడం మొదలుపెడితే దానిని అర్థం చేసుకోడానికి, అంటే అది 'తన పేరే' అని తెలుసుకోవడానికి ఒక్కో జంతువుకీ ఒక్కో సమయం పడుతుంది. ఆవులు, గేదెలు, మేకలు, ఎలుకలు, కుక్కలు, పిల్లులు, గుర్రాల వంటి ఎన్నో జంతువులు ...మనమేదైనా పేరు పెట్టి పిలిస్తే చక్కగా స్పందిస్తాయి. ఆఖరికి కొన్ని పక్షులు కూడా తమకుపెట్టిన పేరుని అర్థం చేసుకోగల్గుతాయి. అయితే దీనిని గుర్తించడానికి కొన్ని జంతువులు కేవలం కొన్ని వారాల సమయమే తీసుకుంటే మరికొన్ని జంతువులు కొన్ని నెలల సమయాన్ని తీసుకుంటాయి. అంతే తేడా. మనం పెంచుకునే పందికి గాని, రోజూ మన ఇంటి ముందు నుంచి పోయే పందికిగాని ఓ పేరుని పెట్టి పిలవడం మొదలు పెడితే కేవలం రెండు–మూడు వారాలలోనే దానికి ఆ విషయం అర్థమవుతుంది. మన పిలుపుకి, మాటలకి తగినట్లుగా అది స్పందించడం కూడా మొదలుపెడుతుంది. కుక్కలు తమ 'పేరుని' గుర్తించడానికి సాధారణంగా నెల రోజులకుపైగా సమయాన్ని తీసుకుంటాయి. వాటితో పోలిస్తే ఈ విషయంలో పందులు చాలా తెలివైనవని చెప్పవచ్చు. అన్నట్లు మనుషులకు ఎంతో అవసరమైన ఇన్సులిన్‌తో సహా, 40 రకాలకు పైగా మందుల తయారీకి పందులు ఉపయోగపడుతున్నాయి. ఆఖరికి, పాడైన మనిషి గుండె తాలూకు కవాటాలకు బదులుగా పందుల గుండె కవాటాలను అమర్చేందుకూ వీలవుతుంది.

మీకు తెలుసా?



మోటార్ సైకిల్ హెల్మెట్‌ను ఒక న్యూరోసర్జన్ కనుగొన్నాడు



ఇండోనేషియాలో నీలిరంగు లావాను వెదజల్లే అగ్నిపర్వతం ఉంది

హోండా 1949లో తన మొదటి మోటార్ సైకిల్‌ను ఉత్పత్తి చేసింది. 15 సంవత్సరాలకే ఉత్పత్తుల్లో ప్రపంచ నెం.1 స్థాయికి చేరుకుంది




కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 6 తేడాలను గుర్తించండి





కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో ఒకేలా ఉన్న రెండు బొమ్మలను కనుక్కోండి.




రంగులు వేయండి





కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

- హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్‌ను ఆదర్శంగా తీసుకుని క్రీడాకారులు రాణించాలి
- జిల్లా యువజన, క్రీడల ఆధికారి వెంకటరంగయ్య


3 కే రన్‌ను ప్రారంభిస్తున్న జిల్లా క్రీడల శాఖాధికారి వెంకటరంగయ్య, ఎస్సై ముత్యం రమేష్

కొత్తగూడెంటౌన్: నేషనల్ స్పోర్ట్స్ డే వేడుకలను జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. విద్యా సంస్థలో ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి పుట్టిన రోజు వేడుకలను జరుపుకున్నారు. పట్టణ పరిధిలోని జిల్లా స్పోర్ట్స్ కార్యాలయంతో పాటు చుంచుపల్లి, లక్ష్మీదేవిలపల్లి మండలతో పాటు పట్టణ పరిధిలోని విద్యాసంస్థలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా జాతీయ క్రీడల దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. అందరు క్రీడాకారులు ధ్యాన్‌చంద్‌ను ఆదర్శంగా తీసుకోవాలని పలువురు వక్తలు క్రీడాకారులకు సూచించారు.

జిల్లా యువజన, క్రీడా శాఖల ఆధ్వర్యంలో..

విద్యానగర్‌కాలనీలోని జిల్లా యువజన, క్రీడల శాఖ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ పుట్టిన రోజు వేడుకలను 'జాతీయ క్రీడల దినోత్సవం'ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్నికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం డీపీఆర్ఓ శ్రీనివాస్ హాజరై క్రీడాకారులనుద్దేశించి మాట్లాడారు. క్రీడాకారులు క్రీడల్లో పట్టుదలతో కృషి చేసి రాణించాలన్నారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో క్రీడాకారులు, కార్యాలయం సిబ్బంది రబ్బా ఉదయ్‌కుమార్, గంగన్న పాల్గొన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఓలంపిక్ ఆధ్వర్యంలో 3కే రన్..

పట్టణ పరిధిలోని లక్ష్మీదేవిపల్లి మండలంలోని శ్రీ రామ చంద్ర డిగ్రీ కళాశాలలో, జిల్లా యువజన, క్రీడల శాఖ, జిల్లా ఓలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవీకే మనోహర్, అసోసియేషన్, జనరల్ సెక్రటరీ కె. మహిధర్ ఆధ్వర్యంలో 3కే రన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి వెంకట రంగయ్య, లక్ష్మీదేవిపల్లి పోలీసు స్టేషన్ ఎస్సై ముత్యం రమేష్,లతో పాటు పీఈటీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌కుమార్, జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ కార్యదర్శి బి. హనుమంతరావు, జిల్లా యోగా కార్యదర్శి గుమలాపురం సత్యనారాయణ ముఖ్య అతిథిలుగా హాజరై 3కే రన్‌ను ప్రారంభించారు. 3కే రన్ పరుగు పందెంలో పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు కొత్తగూడెం డీపీఆర్ఓ శ్రీనివాస్, జిల్లా క్రీడల శాఖాధికారి శ్రీ వెంకటరంగయ్యల చేతుల మీదుగా బహుతులను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కరాటే కార్యదర్శి కరాటే రామస్వామి, ఎం లత, అంతర్జాతీయ అథ్లెట్ కోక కృష్ణకుమారి, కోచ్ ఎండీ ఇమామ్, పీఈటీలు సింధు, నవీన్‌కుమార్ పాల్గొన్నారు.


3కే రన్‌లో ఎంపికైన క్రీడాకారులతో నిర్వహకులు

కిన్నెరసాని ప్రాజెక్టు రెండు గేట్లు ఎత్తివేత


కిన్నెరసాని రిజర్వాయర్ నీటి మట్టం

రెండు గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేసిన దృశ్యం

406.50 అడుగులు ఉన్న నీటిమట్టం

పాల్వంచరూరల్: కిన్నెరసాని ప్రాజెక్టులోకి ఎగువ నుంచి వరద నీరు రావడంతో ప్రాజెక్టుకు చెందిన రెండు గేట్లు ఎత్తి నీటిని గోదావరి లోకి విడుదల చేశారు. 407 అడుగుల నీటి నిల్వ సామర్థ్యం కలిగిన కిన్నెరసాని రిజర్వాయర్ లోకి ఎగువ నుంచి 300 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరడంతో నీటిమట్టం 406.85 అడుగులకు పెరిగిందని ప్రాజెక్టు పర్యవేక్షక ఇంజనీర్ తెలిపారు. ఇన్‌ఫ్లోను దృష్టిలో పెట్టుకుని సోమవారం రాత్రి 11 గంటల నుంచి మంగళవారం ఉదయం 5.30 గంటల వరకు రెండు గేట్లు ఎత్తి గోదావరిలోకి 10వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. ప్రస్తుత నీటి మట్టం 406.50 అడుగులకు చేరింది.

హలో సాక్షి..

అశ్వారావుపేట	9848264234
అశ్వారావుపేట రూరల్	9441167892
దమ్మపేట	9908037645
ములకలపల్లి	9666359181
చంద్రుగొండ	9441421611

సాక్షి భద్రాద్రి కొత్తగూడెం

మన అశ్వారావుపేట

బుధవారం । ఆగస్టు । 30 । 2017





అశ్వారావుపేట: దమ్మపేట మండలం మొండివర్రె గ్రామం లోకి ప్రవేశించే ప్రధాన రహదారి బురద, గుంతలతో ఇబ్బందికరంగా తయారైంది. వర్షాలు వెలిసినా వాననీరు పోవట్లేదు. అధికారులు స్పందించి రోడ్డు వేయాలి.

పంపిన వారు: సాధిక్

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9848264234

అంగన్‌వాడీలపై పర్యవేక్షణ ఏదీ?

కేంద్రాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే • నామమాత్రంగా కమిటీలు • సమావేశాలకు వెళ్లని పిల్లల తల్లిదండ్రులు

దమ్మపేట:

అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతం అందరి బాధ్యత. ప్రతి కేంద్రానికి ఏర్పాటు చేసిన పర్యవేక్షణ కమిటీలు నామమాత్రంగా మారాయనే విమర్శలు వినవస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణాలోపం, తల్లిదండ్రుల్లో అవగహన రాహిత్యంతో కమిటీలు సక్రమంగా పనిచేయడం లేదు. స్థానికంగా ఉండే వారితో ప్రత్యేకంగా అంగన్‌వాడీ స్థాయి పర్యవేక్షణ, సహాయ కమిటీ (ఏఎల్ఎస్ఎంసీ)లను 2015లో ఏర్పాటు చేశారు. ఈ కమిటీల పర్యవేక్షణ కాగితాలకే పరిమితమైందనే ఆరోపణలు లేకపోలేదు. ప్రతినెలా పర్యవేక్షణ కమిటీలతో సమావేశాలు నిర్వహించాల్సి ఉన్నా.. నియోజకవర్గంలో చాలా కేంద్రాల్లో వాటి జాడ కనిపించడం లేదు. కొన్ని చోట్ల కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నా తల్లిదండ్రులు తమకు పనులున్నాయంటూ వెళ్లేందుకు విముఖత చూపుతున్నారు. కనీసం కేంద్రాలకు వెళ్లి పరిస్థితిని అడిగిన సందర్భాలు లేవు. అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ కోసం ప్రతి కేంద్రానికి 11 మందితో ఏఎల్ఎస్ఎంసీ కమిటీని ఏర్పాటు చేశారు. ఇందులో గ్రామ సర్పంచ్ చైర్మన్‌గా, ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగులు, ఏఎన్ఎంలు, చిన్నారుల తల్లులు సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీలు ప్రభుత్వం నుంచి సరఫరా అవుతున్న సరుకులు నెలనెలా కేంద్రాలకు సక్రమంగా చేరుతున్నాయా లేదా, సరుకుల నాణ్యతను పరిశీలించాలి. క్షేత్రస్థాయిలో కమిటీల పరిస్థితి దీనికి భిన్నంగా ఉందనే విమర్శలు వినవస్తున్నాయి. ప్రతి నెలా కమిటీల సమావేశాల నిర్వహణ నామమాత్రంగానే ఉందనే ఆరోపణలున్నాయి.

నియోజకవర్గంలో 366 కేంద్రాలు

నియోజకవర్గంలోని అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ మండలాల్లో మొత్తం 366 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. ఆయా కేంద్రాల పరిధిలో 2,587 మంది గర్భిణీలు, 1991 మంది బాలింతలు, 11, 843 మంది చిన్నారులున్నారు. కేంద్రాలకు వచ్చే వీరి కోసం ప్రభుత్వం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ(ఐసీడీఎస్) నుంచి ప్రతినెలా లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తోంది. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు రోజుకు రూ.10, గర్భిణీలకు రూ.20 చొప్పున ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. కేంద్రాలకు వచ్చే సరుకులు వారికి అందుతున్నాయా, లేదా అనే విషయాలను పర్యవేక్షణ కమిటీలు చూడాల్సి ఉంది.



అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు

కమిటీలు పర్యవేక్షించేలా చర్యలు



ఏఎల్ఎస్ఎంసీ కమిటీలు కేంద్రాలను పర్యవేక్షించేలా చర్యలు తీసుకుంటాం. కేంద్రాల నిర్వహణలో ఆ కమిటీల బాధ్యత చాలా ఉంది. తమతో పాటు కమిటీ సభ్యుల పర్యవేక్షణ ఉన్నప్పుడే కేంద్రాల్లో మంచి ఫలితాలు వస్తాయి. కమిటీలపై పూర్తిస్థాయిలో చర్చిస్తాం. **- ప్రభావతి, సీడీపీఓ, దమ్మపేట**

న్యూస్‌బాక్స్

బాల్య వివాహాన్ని అడ్డుకున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

అశ్వారావుపేటరూరల్: అభం శుభం తెలియని చిన్నారికి తల్లిదండ్రులు, బంధువులు బాల్య వివాహం చేస్తున్నట్లు సమాచారం అందుకున్న అంగన్‌వాడీ కార్యకర్తలు వివాహాన్ని అడ్డుకున్న సంఘటన మంగళవారం మండలంలో జరిగింది. స్థానికులు, అంగన్‌వాడీ కార్యకర్తలు చెప్పిన వివరాలిలా ప్రకారం తిరుమలకుంట కాలనీకి చెందిన 6వ తరగతి చదువుతున్న (12) సంవత్సరాల వయసుగల చిన్నారికి తల్లిదండ్రులు, బంధువులు కలిసి పెళ్లి చేసేందుకు నిశ్చయించారు. మంగళవారం చర్ల మండలంలోని క్రాంతిపురానికి చెందిన పెళ్లి కొడుకుతో పాటు మరికొంత మంది బంధువులు వచ్చి పెళ్లి ఏర్పాట్లు చేస్తుండగా సమాచారం అందుకున్న స్థానిక అంగన్‌వాడీ కార్యకర్తలు శ్రీనివాసమ్మ, వాణి, సత్యవతిలు అక్కడికి బాల్య వివాహాన్ని అడ్డుకున్నారు. ఈ విషాన్ని సర్పంచ్ సున్నం రామలక్ష్మయ్య, ఎంపీటీసీ మొడియం తిరుపతమ్మ, హచ్ఎంలు మల్లేశ్వరరావు, కొంతమంది గ్రామస్తులకు సమాచారం అందించారు. వారు అక్కడి చేరుకొని 18 ఏళ్లు నిండకుండా వివాహం చేస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని, పోలీసులకు ఫిర్యాదు చేస్తామని చెప్పడంతో పెళ్లి నిలిపివేశారు.

ప్రతి నెలా నగదు సక్రమంగా చెల్లించాలి

ములకలపల్లి: సొసైటీ నందు గేదెలు, బైక్‌లు తీసుకున్నవారు ప్రతి నెలా నగదు ఖచ్చితంగా చెల్లించాలని సొసైటీ అధ్యక్షుడు కరుటూరి కృష్ణ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గేదెలు, బైక్‌లు తీసుకున్న వారికి ఋణమాఫీ వర్తించదని, సెప్టెంబర్ 10 లోపు నగదు చెల్లించాలన్నారు.

లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు



మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీలలిత

అశ్వారావుపేటరూరల్: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన సబ్సిడీ ఋణాలకులబ్ధిదారుల ఎంపికకు మంగళవారం గ్రామ సభలను నిర్వహించారు. అచ్యుతాపురం, ఊట్లపల్లి, నారాయణపురం, తిరుమలకుంట, కొత్తమామిళ్లవారిగూడెం, ఆసుపాక, గుమ్మడవల్లి పంచాయతీల్లో సర్పంచ్‌ల అధ్యక్షతన సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ దీవి శ్రీలలిత మాట్లాడుతూ అర్హత ఉన్న లబ్ధిదారులకే సబ్సిడీ ఋణాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సభల్లో ఎంపీపీ బరగడ కృష్ణారావు, ఈఓపీఆర్డీ దేవరాజు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

అశ్వారావుపేటరూరల్: కోయరంగాపురం, వడ్డెరరంగాపురం గ్రామాల్లో మంగళవారం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ శిబిరాల్లో పీహెచ్‌సీ వైద్యులు హరీష్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు, ఆయా గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరాల్లో 73 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో సిబ్బంది పీవీ రమణారావు, హెచ్‌వీ దుర్గమ్మ, సీహెచ్ భాస్కర్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ హరీష్

పౌష్టికాహారం అందేలా చర్యలు



మాట్లాడుతున్న నిర్మలజ్యోతి

చంద్రుగొండ: అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని అర్హులైన వారందరికీ పౌష్టికాహారం అందేలా పని చేయాలని ఐసీడీఎస్ సీడీపీఓ నిర్మలజ్యోతి కార్యకర్తలకు సూచించారు. పోకలగూడెంలో మంగళవారం సెక్టర్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లులు, గర్భిణీలు, చిన్నపిల్లల తల్లులకు పౌష్టికాహారం అందేలా కృషి చేయాలన్నారు. సూపర్‌వైజర్లు గంగాజలం, పద్మావతి పాల్గొన్నారు.

మండలస్థాయి క్రీడా పోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

ములకలపల్లి: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి క్రీడాపోటీలను వైస్ ఎంపీపీ గోళి రమణ మంగళవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఎంతో మంది పేద విద్యార్థులు వివిధ క్రీడల్లో పాల్గొని బహుమతులు, పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారన్నారు. రెండు రోజుల పాటు క్రీడలు జరుగుతాయని ప్రధానోపాధ్యాయులు వీరభద్రం తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షుడు చెన్నయ్య, శనగపాటి సీతారాములు, వెంకన్న, ఎస్ఎంసీ చైర్మన్ ముదిగొండ శ్రీను పాఠశాల, సిబ్బంది చిరంజీవి, రమేష్, ప్రసాద్, పీటీలు పాల్గొన్నారు.

జోనల్ క్రీడలకు 98 మంది ఎంపిక

అశ్వారావుపేట: క్రీడాదినోత్సవం సందర్భంగా అశ్వారావుపేట బాలికల ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఆటల పోటీలను మంగళవారం నిర్వహించారు. ఎంపీపీ బరగడ కృష్ణారావు, పీడీ జ్యోతి పోటీలను నిర్వహించారు. స్పోర్ట్స్, గేమ్స్ విభాగాల్లో 98 మందిని జోనల్ పోటీలకు ఎంపిక చేసినట్లు పీడీ జ్యోతి తెలిపారు. పీఈటీలు వెంకటేశ్వరరావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

గోపాలరావుకు 'తాటి' పరామర్శ

చంద్రుగొండ: గానుగపాడు సొసైటీ చైర్మన్ వెంకటేశ్వర్లును ట్రైకార్ చైర్మెన్ తాటి వెంకటేశ్వర్లు మంగళవారం పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుగులోతు బాలునాయక్, జెడ్పీటీసీ సభ్యుడు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, నాయకులు సన్నేపల్లి నాగేశ్వరరావు, సారేపల్లి శేఖర్, శ్రీనివాసరావు, చీదళ్ల పవన్‌బాబు, భూపతి రమేష్, కృపాకర్ పాల్గొన్నారు.

యాదవ సంఘం జిల్లా కమిటీలో మండలానికి చోటు

అన్నపురెడ్డిపల్లి: అఖిలభారత యాదవ సంఘం జిల్లా కమిటీలో మండలంలోని పలువురిని ఎన్నుకున్నట్లు వీరబోయిన వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మర్రిగూడేనికి చెందిన గాలం వలరాజు, వీరబోయిన పుల్లారావు, జానకీపురానికి చెందిన మానికాల రాంబాబు, కె.రంగయ్య, మహిళలో జంగిలి రాణి, కాళంగి పుష్పావతిలను ఎన్నుకున్నట్లు వెంకటేశ్వర్లు తెలిపారు. సీతయ్య, మానికాల రాంబాబు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

రోడ్డుకు మరమ్మతులు చేయండి



చంద్రుగొండ: సీతాయిగూడెం గ్రామాల మధ్య బీటీ రోడ్లు గోతుల మయంగా మారాయి. వాగు వద్ద ఓ పక్కన కోతకు గురైంది. దీంతో ప్రయాణం ప్రమాదభరితంగా మారింది. అధికారులు సత్వర చర్యలు తీసుకుని మరమ్మతులు చేయించాలి.
రాజిన్ని వెంకటేశ్వర్లు. సీతాయిగూడెం

-రాజిన్ని వెంకటేశ్వర్లు



మన అశ్వారావుపేట

సాక్షి భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం I ఆగస్టు I 30 I 2017

వెండితెర



తెలుగు

జయజానకినాయక: వెంకటదుర్గ (అశ్వారావుపేట) 11.15, 2.30, 6.30, 9.30;
ఫిదా: శ్రీబాలాజీ (సత్తుపల్లి), 11.30, 2.30, 6.30, 9.30.
వాసుకి: శ్రీనివాస (సత్తుపల్లి) 11.15, 2.30, 6.30, 9.30.
నేనేరాజు నేనేమంత్రి: సాయిసుమన్ (అశ్వారావుపేట) 11.15, 2.30, 6.30, 9.30, బాలాజీ (దమ్మపేట) 11.30, 2.30, 6.30, 9.30;
గౌతంనంద: శ్రీసాయి బాలాజీ (సత్తుపల్లి), 11.30, 2.30, 6.30, 9.30,
వైశాఖం: కృష్ణా(సత్తుపల్లి) 11.15, 2.30, 6.30, 9.30,



నిండు కుండలా.. మూకమామిడి

ములకలపల్లి: రెండు రోజుల క్రితం మండలంలో కురిసిన భారీ వర్షాలకు మూకమామిడి మధ్యతరహా ప్రాజెక్ట్ నిండు కుండలా జలకళ సంతరించుకుంది. ఎన్నడూ లేని విధంగా సుమారు 29 అడుగుల నీటి మట్టంతో పూర్తిస్థాయిలో ఉంది. ప్రాజెక్ట్ విస్తీర్ణం సుమారు 396 ఎకరాల ఉంటుంది. ప్రతి ఏటా వెయ్యి ఎకరాల సాగుకు నీరందిస్తుంది.

Zone Guide

31న మండల స్థాయి క్రీడాపోటీలు

దమ్మపేట: పాఠశాల విద్యార్థుల 31, సెప్టెంబర్ 1వ తేదీన మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ కీసర లక్ష్మి, క్రీడాపోటీల కన్వీనర్ దేవభక్తుని జోగయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి, పీడీ మాదిరాజు శ్రీనివాసరావులు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ స్థానిక గిరిజన బాలుర గురుకుల పాఠశాల మైదానంలో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

15న కలెక్టరేట్ ఎదుట ధర్నా

అన్నపురెడ్డిపల్లి: సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 15న, కొత్తగూడెంలోని కలెక్టరేట్ ఎదుట నిర్వహించతలపెట్టి ధర్నాను జయప్రదం చేయాల్సిందిగా టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని వివిధ పాఠశాలలను పర్యటించి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి రవికుమార్, మండల నాయకులు బి సత్రాం, బి ఏసూబు, ఏ శ్రీను, బి వీరన్న, శోభన్, రవిందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రుణాలు సక్రమంగా చెల్లించాలి

ములకలపల్లి: రుణాలు సక్రమంగా చెల్లించిన వారికే వడ్డీలేని రుణాలు ప్రభుత్వం అందిస్తుందని స్థానిక ఏపీఎం రవికుమార్ అన్నారు. మంగళవారం పూసుగూడెంలో స్త్రీనిధి రుణాలు తీసుకొని చెల్లించని వారితో సమావేశం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో ఏపీజీవీబి బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ సుధీర్, సీసీలు రామతిరుపతి, ప్రేమ్‌కుమార్, వెంకేశ్వర్లు, గ్రామ దీపిక గీత తదతరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా సంక్షేమ కార్యక్రమాలు

- ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు

దమ్మపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తోందని ట్రైకార్ చైర్మన్, స్థానిక ఎంఎల్ఏ తాటి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. పట్వారీగూడెంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ చేపట్టిన ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని పారదర్శకంగా చేస్తున్నామన్నారు.అంకంపాలెంలో గురువారం జరిగే మంత్రి తు మ్మల, పార్లమెంట్ సభ్యుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డిల పర్యటనను విజయవంతం చేయాలని ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులకు సూచించారు. కోటి రూపాయల వ్యయంతో నిర్మాణం చేసిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను వారు ప్రారంభిస్తారని తెలిపారు. విలేకరుల సమావేశంలో నాయకులు పైడి వెంకటేశ్వరరావు, దొడ్డాకుల రాజేశ్వరరావు, సర్పంచ్ మోకాళ్ల గురుమూర్తి, ఆత్మ కమిటీ చైర్మన్ కేవీ సత్యనారాయణ, ఏఎంసీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, రాయల నాగేశ్వరరావు, బొజ్జా రమేష్, యుగంధర్, ఖాజా అబ్దుల్ రహమాన్ (బడే), నాగయ్య, గండమళ్ల మనోహర్, కొర్సా సాగర్, చిట్టి నాయన, శ్రీరాముల చక్రధర్, చెన్ను కృష్ణయ్య పాల్గొన్నారు.



చెక్కు అందిస్తున్న తాటి వెంకటేశ్వర్లు

కార్యకర్తల సంక్షేమమే టీఆర్ఎస్ ధ్యేయం

దమ్మపేట: టీఆర్ఎస్ సభ్యత్వం కలిగి ఉన్న కార్యకర్తల సంక్షేమమే టీఆర్ఎస్ పార్టీ పనిచేస్తోందని, దానిలో భాగంగానే టీఆర్ఎస్ సంక్షేమ నిధి ఏర్పాటు చేసినట్లు తాటి వెంకటేశ్వర్లు తెలిపారు. మండలానికి చెందిన టీఆర్ఎస్ కార్యకర్తలు మరీదు నాగేశ్వరరావు (పట్వారీగూడెం), మాడి మురళీకృష్ణ (ఎర్రగుంపు) రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారు. వారి కుటుంబాలకు మంగళవారం టీఆర్ఎస్ సంక్షేమనిధి ద్వారా మంజూరైన రూ. 4 లక్షల చెక్కులను అందజేశారు. అనారోగ్యాలతో ఆస్పత్రులలో చికిత్స పొందిన వారికి సీఎం సహాయనిధి నుంచి మంజూరైన నగదు చెక్కులను దమ్మపేటలో రెండు కుటుంబాలకు తాటి అందజేశారు. గవర రమాదేవి, హరి చౌదరి కుటుంబాలకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో పోతినేని శ్రీరామవెంకటరావు, పైడి వెంకటేశ్వరరావు, బెక్కం వెంకటేశ్వరరావు, పానుగంటి రాంబాబు, యార్లగడ్డ బాబు పాల్గొన్నారు.

రైతులకు చేయూత

అన్నపురెడ్డిపల్లి: రైతులకు చేయూత అందించడంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందని, ఈ దిశగా సీఎం కేసీఆర్‌ను జాతీయ నాయకులు అభినందిస్తున్నారని ట్రైకార్‌చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు అన్నారు. అన్నపురెడ్డిపల్లి తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కల్యాణలక్ష్మి పథకం ద్వారా లబ్ధిదారులకు ఆయన చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మాలతి, ఎంపీపీ గుగులోతు బాలునాయక్, జెడ్పీటీసీ సభ్యుడు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, డీసీఎంఎస్ వైస్‌చైర్మన్ బోయినపల్లి సుధాకర్ రావు, పార్టీ నాయకులు సన్నేపల్లి నాగేశ్వరరావు, భోజ్యా నాయక్, గాదే శివప్రసాద్, కొత్తూరి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ వీరభద్రం, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వరిగట్లపై కందిపంట సేద్యం చేయాలి

చండ్రుగొండ: వరిగట్లపై కందిపంట సేద్యం చేయాలని వ్యవసాయశాఖ డివిజన్ సంచాలకులు ఎండీ అఫ్జల్ బేగం రైతులకు సూచించారు. సీతాయిగూడెంలో మంగళవారం క్షేత్రస్థాయిలో పంటల సేద్యాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఏఓ చటర్జీ, అనూష, ఏఈఓలు నరేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రాజేశ్వరరావు మృతికి పలువురి నివాళి

అన్నపురెడ్డిపల్లి: బాలాజీ దేవస్థానం మాజీ చైర్మన్ కాట్లూరి రాజేశ్వరరావు అంత్యక్రియలు రాజాపురంలో మంగళవారం జరిగాయి. ఆయన భౌతికకాయాన్ని ట్రైకార్‌చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు, జెడ్పీ మాజీ చైర్మన్ చేకూరి కాశయ్య, ఎంపీపీ గుగులోతు బాబునాయక్, జెడ్పీటీసీ అంకిరెడ్డి కృష్ణారెడ్డి, డీసీఎంఎస్ వైస్‌చైర్మన్ బోయినపల్లి సుధాకర్‌రావు, భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, భోజ్యానాయక్, సన్నేపల్లి నాగేశ్వరావు, సారేపల్లి శేఖర్‌లతో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొని నివాళులు అర్పించారు.

మలేరియా కిట్లు పంపిణీ

అశ్వారావుపేటరూరల్: వినాయకపురం పీహెచ్‌సీలో ఆశ కార్యకర్తలకు ఎంపీపీ బరగడ కృష్ణారావు మంగళవారం మలేరియా కిట్లు పంపిణీ చేశారు.
పీహెచ్‌సీ వైద్యులు ప్రసాదు, స్వాతి మాట్లాడుతూ ఆశ కార్యకర్తలు క్షేత్రస్థాయిలోనే జ్వర పీడితులకు మలేరియా పరీక్షలు నిర్వహించవచ్చని అన్నారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి అజ్మీర వెంకటేశ్వరరావు, సీహెచ్ఓ రేణుకాదేవి, హెచ్ఈఓ రాజు, శ్రీను, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా గణపతి ఉత్సవాలు

దమ్మపేట: గణపతి నవరాత్రి ఉత్సవాలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. స్థానిక వైఎస్ విగ్రహం, పెద్దబజార్ సెంటర్లలో గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వాహకులు నిర్వహిస్తున్నారు. స్టార్ మహిళలు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు ఆహాతులను అలరిస్తున్నాయి. మండలపల్లి రాష్ట్రీయ రహదారి పక్కన ప్రెస్‌క్లబ్ పాత కార్యాలయం వద్ద గణపతి ఉత్సవాలను ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు. మండలపల్లి, అప్పారావుపేట, అంకంపాలెం గణేష్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

అశ్వారావుపేటలో అన్నదానం

అశ్వారావుపేట: వినాయకచవితి సందర్భంగా అశ్వారావుపేటలో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాల్లో మంగళవారం అన్నసంతర్పణ నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు, స్థానికులు హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. యధావిధిగా పూజలు కొనసాగుతున్నాయి. మాలలు ధరించిన భక్తులు మంగళవారం హోమాలు నిర్వహించారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన హోమశాల వద్ద మాలధారులు, స్థానిక భక్తులు హోమాలు నిర్వహించారు. 11 రోజుల పాటు జరిగే ఈదీక్షలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



అశ్వారావుపేట రూరల్: అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

అశ్వారావుపేట రూరల్..

అశ్వారావుపేటరూరల్: వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మంగళవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉసిర్లగూడెం, కొత్త మామిళ్లవారిగూడెం గ్రామాల్లోని వినాయక మండపాల వద్ద ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్ నాగేంద్ర, భవానీ, సీహెచ్ మునియ్య, గంగ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

ఎస్‌కే జానీ
అంశం : గొర్రెల సంరక్షణ
పశువైద్యాధికారి,నారాయణపురం



ప్రశ్న: మండలానికి ఎన్ని గొర్రెల యూనిట్లు మంజూరయ్యాయి?
జవాబు: మండలానికి మొత్తం 732 గొర్రెల యూనిట్లు మంజూరు అయ్యాయి.
ప్రశ్న: గొర్రెల యూనిట్లకు ఎంత మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు?
జవాబు: మండలంలో 732 మంది లబ్ధిదారులకు ఎంపిక చేశాం. వీటిలో ఈ ఏడాది 366 యూనిట్లు వచ్చే నెలలో లబ్ధిదారులకు పంపిణీ చేస్తాం.
ప్రశ్న: పంపిణీ చేసిన తర్వాత గొర్రెలకు దాణా సరఫరా చేస్తారా?
జవాబు: పంపిణీ చేసిన గొర్రెలకు దాణా సరఫరా చేయడం కుదరదు. లబ్ధిదారులకే 70 శాతం సబిడీస్‌పై వరి గడ్డి విత్తనాలు అందిస్తాం.
ప్రశ్న: వర్షాకాలం సీజన్‌లో జీవాలకు ఎలాంటి వ్యాధులు వస్తాయి?
జవాబు: ఈ సీజన్‌లో జీవాలకు ప్రధానంగా గొంతు వాపు, చీడపారుడు వ్యాధులు వస్తాయి. వీటి నివారణకు ప్రతి ఏడాది ఉచితంగా వ్యాక్సిన్లు వేస్తున్నాం.
ప్రశ్న: ఈ ఏడాది పశువులు, గొర్రెలకు వ్యాక్సిన్లు ఎన్ని వేశారు?
జవాబు: ఇప్పటి వరకు పశువులకు 25 వేల వ్యాక్సిన్లు, గొర్రెలకు 28 వేల వ్యాక్సిన్లు వేశాం. అలాగే ప్రభుత్వం ప్రకటించే షెడ్యూల్ ప్రకారం కుడా టీకాలు, వ్యాక్సిన్లు వేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం.

- అశ్వారావుపేటరూరల్





పర్ణశాల: పవిత్ర పుణ్యక్షేత్రమైన పర్ణశాలలో కోతుల బెడద ఎక్కువగా వుంది. గ్రామంలో సంచరిస్తూ చిన్నారుల పై దాడి చేసి గాయపరుస్తున్నాయి. గుంపులుగా తిరుగుతూ ఆలయాని వచ్చే భక్తులతో పాటు గ్రామస్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి కోతుల సమస్యను పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి.

పంపిన వారు: పాషా, పర్ణశాల

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 99080 81167

అస్తవ్యస్తం..అపరిశుభ్రం

- వినాయక నిమజ్జనానికి వచ్చిన భక్తుల అవస్థలు
- బురదతో పేరుకుపోయిన స్నానఘట్టాలు
- చెత్తా చెదారంతో నిండిన గోదావరి తీరం
- ఏర్పాట్లు చేయని అధికారులు

భద్రాచలం/పర్ణశాల: గోదావరి స్నానఘట్టాల రేవులో నెలకొన్న అసౌకర్యాలతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. భద్రాచలంతో పాటు, వివిధ ప్రాంతాల్లో ప్రతిష్టించిన వినాయక విగ్రహాలను నిమజ్జనం కోసమని భద్రాచలం తీసుకొస్తారు. నవరాత్రి పూజల తరువాత ఇక్కడికి ఎక్కువగా విగ్రహాలు రానున్నాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచే కాకుండా రాష్ట్రంలోని వివిధ జిల్లాలు, హైదరాబాద్ మహా నగరం నుంచి కూడా విగ్రహాలను తీసుకొస్తారు. ఉత్సవాల చివరి మూడు రోజుల పాటు సుమారుగా 3 వేలకు పైగా విగ్రహాలు నిమజ్జనం జరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. అయితే ఇందుకు తగిన రీతిలో గోదారి తీరంలో ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంది. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని, పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తేనే నిమజ్జనానికి ఎటువంటి ఆటంకం ఉండదు.

వీటిపై దృష్టి సారించాలి....

భద్రాచలంలో గోదావరి తీరంలో స్నానాల రేవులో మెట్లను శుభ్రం చేశారు. అయితే ప్రస్తుతం నీరు క్రిందకు దిగటంతో భక్తులు స్నానాలు చేసే చోట బురద పేరుకు పోయింది. నదిలోకి వెళ్లేందుకు బురదను తొలగించాలి.

☛ మహిళా భక్తులు స్నానాలు చేసిన అనంతరం బట్టలు మార్చుకునేందుకు ఒడ్డుకు దూరంగా వెళ్లాల్సివస్తుంది. పుష్కరాల సమయంలో నిర్మించిన షెడ్లపై ప్రస్తుతం పై కప్పు రేకులు ఊడిపోయాయి. వీటిలోనే మహిళా భక్తులు బట్టలు మార్చుకుంటున్నారు. దీని వల్ల మహిళా భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

☛ కరకట్టకు బ్రిడ్జి నుంచి స్నానాల రేవు వరకూ పలుచోట్ల రేలింగ్ ఊడి పడిపోయాయి. నిమజ్జనం సమయంలో ఇటువైపుగా వాహనాలు, అధిక సంఖ్యలో భక్తులు వస్తారు. ఈ కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. వీటిని వెంటనే సరిచేయాలి.

☛ స్నానాల రేవులో ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కడ బడితే అక్కడనే కనిపిస్తున్నాయి. ఈ కారణంగా పారిశుద్ధ్య లోపం ఉంది. వీటిని వెంటనే తొలగించాలి.

రామా.... ఏమిటీ పరిస్థితి

పవిత్ర పుణ్యక్షేత్రమైన పర్ణశాలలో వినాయక చవితి సందర్భంగా ప్రతి ఏటా గోదావరి వద్ద అధికారులు నిమజ్జన ఏర్పాట్లను చేస్తారు. ఇప్పటికే వినాయక చవితి నవరాత్రులు ప్రారంభమై 4 రోజులు పూర్తి అయ్యాయి. పర్ణశాల వద్ద గోదావరిలో వినాయక నిమజ్జనాలు సోమవారం నుంచి ప్రారంభమైయ్యాయి. చుట్టు పక్కల మండలాలలోని గ్రామాల నుంచి వినాయక విగ్రహాలను పర్ణశాల వద్ద గోదావరిలో నిమజ్జనం చేస్తారు. దీంతో పంచాయతీ అధికారులు పారిశుద్ధ్య పనులతో పాటు స్నాన ఘట్టాల శుభ్రం చేయడం వంటి పనులను చేయించాలి. కాని అధికారులు పట్టించుకోకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనాలు కనిపిస్తున్నాయి. స్నాన ఘట్టాల వద్ద బురద చేరి అడుగు తీసి అడుగు పెట్టలేని పరిస్థితి. దీనికి తోడు స్నాన ఘట్టాల వద్ద గోదావరి వరదకు కొట్టుకోచ్చిన భారీ చెట్లు మెట్లపై వుండడంతో భక్తులు గోదావరిలో దిగలేని పరిస్థితి. తెలుగు రాష్ట్రాల నుంచి నిమజ్జనం కోసం విగ్రహాలను పర్ణశాలకు తీసుకువస్తారు. అలాంటప్పుడు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేయకపోవడంతో భక్తులు అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. భక్తులు గోదావరి ఒడ్డున స్నాన ఘట్టాలను చూసి రామా ఏమిటి ఈ పరిస్థితి అనుకుంటూ వెను తిరుగుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.





స్నానాల రేవులో పెరుకుపోయిన చెత్తా చెదారం (ఇన్‌సెట్) వస్త్రాలు మార్చుకునే షెడ్లుపై కప్పు లేని దృశ్యం



స్నానాల రేవులో పేరుకుపోయిన బురద



పర్ణశాల స్నాన ఘట్టాలపై ఉన్న పిచ్చి మొక్కలు



పర్ణశాల స్నాన ఘట్టాలపై ఉన్న భారీ చెట్ల మొద్దులు

న్యూస్‌బాక్స్

బోధనేతర సిబ్బంది నియామకానికి దరఖాస్తుల స్వీకరణ పూర్తి

భద్రాచలంటౌన్: ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో నూతనంగా ప్రారంభించిన గిరిజన గురుకుల సంక్షేమ డిగ్రీ కళాశాలల్లో పనిచేయుటకు అవసరమైన బోధనేతర సిబ్బంది నియామకానికి దరఖాస్తులు స్వీకరించడమైందని ప్రాంతీయ సమన్వయ అధికారి ఎస్కే బురాన్ ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. అభ్యర్థులు సమర్పించిన దరఖాస్తులతో పాటు ధృవపత్రాలను పరిశీలించి ఐటీడీఏ భద్రాచలం రీజనల్ కోఆర్డినేటర్ కార్యాలయం నోటీస్ బోర్డులో పెట్టనున్నట్లు తెలిపారు. ఈ మెరిట్ లిస్ట్‌పై అభ్యర్థులకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 30వ తేదీ సాయంత్రం 5గంటల లోగా రీజనల్ కోఆర్డినేటర్ కార్యాలయంలో తెలపాలని కోరారు.

'గిరిజన సంక్షేమ శాఖ కళ్లు తెరవాలి'

భద్రాచలంటౌన్: గిరిజన సంక్షేమ శాఖ కళ్లు తెరవాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కన్వీనర్ సొంది వీరయ్య అన్నారు. ఐటీడీఏ ఎదుట జీవీఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పూజలు మంగళవారం 9వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షా శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడుతూ.. ఆదివాసీలను స్వయంపాలన దిశగా నడిపించాల్సిన గిరిజన సంక్షేమ శాఖ, స్వయం పాలనను రద్దు చేస్తూ జీఓ నం: 54ను రూపొందించటం విడ్డూరంగా ఉందన్నారు. మంగళవారం దీక్షల్లో వంజ సీత, సూరబార కవిత, కూరం జయకుమారి, మడకం రమ్య, దబ్బకట్ల అన్నపూర్ణ, గన్నెబోయిన లలిత, నక్కా చిలకమ్మ, ముర్క సురేష్, సున్నం ప్రభాకర్, సోడి చలపతి, పూనెం రమణబాబు, ఇరసం ప్రకాష్, గడ్డం వెంకన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో మలేరియా కిట్ల పంపిణీ

దుమ్ముగూడెం: మండల పీహెచ్‌సీలో మంగళవారం మలేరియా కిట్లను ఆశ వర్కర్లకు డాక్టర్ రవితేజ పంపిణీ చేశారు. 28 మంది ఆశ వర్కర్లకు కిట్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వర్షాకాల సీజన్‌లో గిరిజన గ్రామాలలో మలేరియా, డెంగ్యూ, విషజ్వరాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వాటిని దృష్టిలో పెట్టుకుని గ్రామాలకు మలేరియా కిట్లను పంపిణీ చేసిందన్నారు. వీటి ద్వారా ప్రథమ చికిత్స అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో పూర్తి స్థాయి వైద్యం అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

గణనాథుడికి ఘనంగా పూజలు



గోమాతకు పూజలు చేస్తున్న మాగంటి సూర్యం

భద్రాచలం: నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని వివిధ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాల్లో మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మెడికల్ కాలనీలో గల ముత్యాలమ్మ వారి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదికపై గణనాథున్ని ఉత్సవ కమిటీ చైర్మన్, లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల అధినేత మాగంటి సూర్యం కుటుంబ సమేతంగా విచ్చేసి పూజలు చేశారు. ఇక్కడ రోజుకో రీతిన పూజలు నిర్వహిస్తుండగా మంగళవారం గోమాతలను ఉత్సవ వేదిక వద్దకు తీసుకొచ్చి పూజలు చేశారు. అధిక సంఖ్యలో వచ్చిన మహిళలు ముందుగా లలిత సహస్ర పారాయణంను 108 సార్లు పటించారు. అదే విధంగా నె నెహ్రూ మార్కెట్‌లో గల మండపం వద్ద గణనాథునికి జిల్లా సివిల్ సప్లై అధికారి అమృతరెడ్డి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు చారుగుళ్ల దేవీ ప్రసాద్, కంభంపాటి సురేష్‌కుమార్, యశోద నగేష్, చారుగుళ్ల శ్రీనివాస్, రైస్‌మిల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిమజ్జనానికి ఏర్పాట్లు షురూ....

భద్రాచలంటౌన్: పవిత్ర గోదావరిలో గణనాథులను నిమజ్జనం చేయడానికి తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి ఉత్సవ కమిటీలు వినాయకులను తీసుకవస్తున్నారు. ప్రతి సంవత్సరం వేల సంఖ్యలో విగ్రహాలు భద్రాచలంలో నిమజ్జనానికి తరలి వస్తాయి. నిమజ్జనానికి ఎక్కువ రోజులు సమయం లేకపోవడంతో అధికారులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రహదారి నిర్మాణ పనులు చేస్తున్నారు. బ్రిడ్జి పై నుంచి వాహనాలు అంబేడ్కర్ సెంటర్ మీదుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద నున్న కరకట్ట పైకి చేరుకుని నిమజ్జన ప్రాంతానికి వస్తాయి. అక్కడ క్రేన్ ద్వారా విగ్రహాలను లాంచీ పైకి చేర్చి గజ ఈతగాళ్ల సాయంతో గోదావరి నదిలో నిమజ్జనం చేస్తారు.

లోకల్ వాయిస్

డ్రెయిన్లు లేక ఇబ్బందులు



దుమ్ముగూడెం: మండలంలో వర్క్‌షాప్ గ్రామంలో సైడ్ డ్రెయిన్లు లేకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నాం. వర్షం వస్తే ఆ నీరు ఇండ్లలోకి చేరుతుంది. ఆ నీటిని బయటకు పంపడానికి చాలా అవస్థలు పడుతున్నాం. వర్షపు నీరుతో ఇండ్లలో చెమ్మ (నిమ్ము) రావడంతో పిల్లా పాపలతో కంటికి నిద్ర ఉండటం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో సైడ్ డ్రెయిన్లు ఏర్పాటు చేయాలి.

అందుగుల శేఖర్, వర్క్‌షాప్, దుమ్ముగూడెం

వెండితెర



ఫిదా
ఏషియన్ ఉదయభాస్కర్
11.00, 2.30, 6.00, 9.00.
అర్జున్‌రెడ్డి
విజయభాస్కర్
11.00, 2.00, 6.00, 9.00.
జయ జానకీ నాయక
గోపాలకృష్ణ
11.00, 2.00, 6.00, 9.00.

సామూహిక సెలవును జయప్రదం చేయండి

పర్ణశాల: నూతన పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ఉద్యోగులందరికీ వర్తింపజేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న జరిగే సామూహిక సెలవులో ఉద్యోగులందరూ పాల్గొని జయప్రదం చేయాలని సేవాలాల్ ఉద్యోగుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బి.రవి పిలుపునిచ్చారు. మంగువాయిబాడువ ఆశ్రమ పాఠశాలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేవలం 5 సంవత్సరాల పదవీకాలం ఉన్న ప్రజా ప్రతినిధులకు పెన్షన్ విధానం వున్నప్పుడు నిత్యం ప్రజలకు సేవలందిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ విధానం ఎందుకు వర్తించదన్నారు. సమావేశంలో ఎస్ఈడబ్ల్యూఏ జిల్లా కోశాధికారి జె.శ్రీనుపవార్, దుమ్ముగూడెం మండల ప్రధాన కార్యదర్శి ఎల్.భాస్కర్, రమేష్, నరేందర్, భద్రు, పద్మ, ఇందిర, భాస్కర్ పాల్గొన్నారు.

ఇరువర్గాల మధ్య ఘర్షణ..

20 మందిపై కేసులు నమోదు

చర్ల: మండలంలోని కుదునూరు గ్రామపంచాయతీలో మంగళవారం జరిగిన గ్రామసభలో జరిగిన చిన్ని వివాదం పెద్ద ఘర్షణకు దారి తీసింది. గ్రామసభ అనంతరం భయటకు వచ్చిన గిరిజనులు రెండు గ్రూపులుగా ఏర్పడి ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఇరు వర్గాల వారు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు చేసుకోవడంతో ఇరు వర్గాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చర్ల ఎస్సై తాళ్లపల్లి సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం... కుదునూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఉదయం డిస్ట్రిక్ట్ మైనింగ్ రూరల్ ఫంక్షనింగ్ కమిటీ ఎంపిక కోసం గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో కుదునూరు, బోటిగూడెం ఆవాస ప్రాంతాలకు చెందిన గిరిజనుల మధ్య మాటామాటా పెరిగింది. తరువాత గ్రామసభలో ఇద్దరు కమిటీ సభ్యులను ఎన్నుకోగా సభ ముగిసింది. సభ నుంచి బయటకు వచ్చిన గిరిజనులు రెండు వర్గాలుగా విడిపోయి ఒకరిపై మరొకరు దాడులు చేసుకున్నారు. రెండు వర్గాల వారు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు చేసుకోవడంతో ఒక్కో వర్గం నుంచి 10 మంది చొప్పున మొత్తం ఇరవై మందిపై కేసులు నమోదైనట్లు ఎస్సై తెలిపారు.



నిరుపయోగంగా షాదీఖానా..!

భద్రాచలం: పట్టణంలో జగదీశ్‌కాలనీలో ముస్లిం సోదరులు శుభ కార్యాయాల కోసమని నిర్మించిన షాదీఖానా ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. దీని నిర్వహణపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఈ పరిస్థితి ఉంది. కనీసం ముస్లిం మత పెద్దలకైనా దీనిని అప్పగించి, ఉపయోగంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది.

తెలుగు భాష ఔన్నత్యాన్ని కాపాడాలి

మాగంటి కళాపీఠం అధ్యక్షులు సూర్యం

భద్రాచలం: తెలుగు భాష ఔన్నత్యాన్ని కాపాడేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మాగంటి కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు మాగంటి సూర్యం అన్నారు. తెలుగు భాష దినోత్సవం సందర్భంగా లిటిల్‌ఫ్లవర్స్ విద్యాసంస్థల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలోని ఏ ప్రాంతంలో నివశిస్తున్నప్పటకీ, తెలుగువారంతా ఒక్కటేనన్నారు. తెలుగు భాష తల్లిపాలతో సమానమని, అంతటి ప్రాధాన్యత గల మాతృభాషను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మాతృభాషకు మళ్లీ పూర్వవైభవం తీసుకొచ్చేలా తెలుగు వారంతా కృషి చేయాలన్నారు. తెలుగు భాష పరిరక్షణలో భాగంగా మాగంటి కళాపీఠం ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ప్రసిద్ధి చెందిన కవులతో 'సమాజంలో మహిళ పాత్ర'అనే అంశంపై రచనలు చేయించి, ఒక ప్రత్యేక పుస్తకాన్ని ముద్రిస్తున్నట్లుగా తెలిపారు.

తెలుగు భాష సుందరమైనది.....


తెలుగు బాష సరళ సుందరమైనదని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ గోపి అన్నారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గిడిగు రామ్మూర్తి పంతులుకు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు కిరణ్‌కుమార్, తిరుపతయ్య, సీతారాములు, బంగారి, శర్మ, రామ్ తిరుపతి, చెన్నారావు, సారంగపాణి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ గోపి

సేవలో ముందుంటాం..

లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడు దోసపాటి రాము



మాట్లాడుతున్న రాము

భద్రాచలంటౌన్: సేవా కార్యక్రమాల్లో ముందుంటామని భద్రాచలం లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడు ప్రముఖ వ్యాపారవేత్త దోసపాటి రాము అన్నారు. సోమవారం జీమర్‌మఠంలో జరిగిన లయన్స్ క్లబ్ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే కాలంలో విద్యా, వైద్యం, గోదావరి వరద బాధితులకు సాయం చేసేందుకు లయన్స్ క్లబ్ ముందుంటుందన్నారు. ఈ సందర్భంగా పేద విద్యార్థికి రూ.12వేలు వితరణగా అందజేశారు. ప్రమాణ స్వీకారం చేయించేందుకు ముఖ్య అతిథులుగా ఎంజేఎఫ్ 2వ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ దారా కృష్ణారావు, పీఎంజేఎఫ్, జిల్లా జీఎంటీ కోఆర్డినేటర్ సీహెచ్ శివప్రసాద్, యోగి సూర్యనారాయణలు విచ్చేసి 2016 అధ్యక్ష, కార్యదర్శుల వద్ద నుంచి బాధ్యతలను నూతన కార్యవర్గానికి అప్పగించారు. కార్యక్రమంలో రీజన్ చైర్‌పర్సన్ పీ హరిబాబు, జోన్ చైర్‌పర్సన్ గాజుల రమేష్‌కుమార్, ప్రొగ్రాం చైర్‌పర్సన్ చావా లక్ష్మీనారాయణ, కార్యదర్శి మాధవరెడ్డి, వీవీ కృష్ణమోహన్, జీఎస్ శంకరరావు, డాక్టర్స్ కాంతారావు, సుదర్శన్‌రావు, జయభారతి, కమలా రాజశేఖర్, నాగరాజు, విష్ణుమూర్తి, భూపతిరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు పలకలు పంపిణీ



పలకలు పంపిణీ చేస్తున్న దృశ్యం

దుమ్ముగూడెం: రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం మాజీ అధ్యక్షుడు మందపాటి సుధాకర్‌రెడ్డి కుమారుడు వినయ్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని అన్ని ఎంపీపీ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలలో విద్యార్థులకు పలకలను మంగళవారం పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షుడు బూసిరెడ్డి శంకర్‌రెడ్డి, తూరుబాక ఎంపీపీ సుజాతలు ప్రారంభించి వారు మాట్లాడారు...రోటరీ క్లబ్‌నకు సుధాకర్‌రెడ్డి అందించిన సేవలు కొనియాడారు. గత 15 సంవత్సరాలుగా మండలంలోని ఎంపీపీ పాఠశాలల విద్యార్థులకు పలకలు పంపిణీ చేయడం శుభపరిణామమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రమణ, ఎంపీటీసీ జి.రమణ, హెచ్‌ఎం ఉప్పాడ కుమారి, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు మందపాటి సుధాకర్‌రెడ్డి, కార్యదర్శి కెవి.రమణ, పలివెల రవికుమార్, గంజి సంపత్, లింగయ్య, కిలిమి యల్లారెడ్డి, జమ్మిరెడ్డి, రామిరెడ్డి, రాములు పాల్‌రాజ్ పాల్గొన్నారు.

రేపు మండల స్థాయి పాఠశాలల క్రీడాకారుల ఎంపిక

భద్రాచలంటౌన్: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక ఈనెల 31న జరుగుతుందని క్రీడల కన్వీనర్ నన్నపనేని పాఠశాల ఇన్‌చార్జి ఆర్.ఎస్ బాలాజీరాజు ఆర్గనైజింగ్ సెక్రటరీ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు బీ.బాబురావు తెలిపారు. ఈ ఎంపిక స్థానిక నన్నపనేని మోహన్ జిల్లా పరిషత్ పాఠశాలలో జరుగుతుందన్నారు. విద్యార్థులకు వాలీబాల్, ఖోఖో, కబడ్డీ ఆటలలో అండర్–14, అండర్ –17, విభాగాలుగా ఎంపికలు జరుగుతాయన్నారు. అండర్–14కు ఆడే విద్యార్థులు 6, 7, 8 తరగతులు చదువుతూ, 1–1–2004 తరువాత పుట్టిన వారై ఉండాలని, అండర్–17కు ఆడే విద్యార్థులు 1–1–2001 తరువాత పుట్టిన వారై ఉండాలన్నారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులను ఆయా పాఠశాలల యాజమాన్యాలు ఈనెల 31న ఉదయం 10గంటలకు తీసుకురావాలన్నారు.

సింగవరం వివాదంపై విచారణ

దుమ్ముగూడెం: మండలంలో సింగవరం భూముల వ్యవహారంలో వీఆర్వోలు ముడుపులు తీసుకున్నారని వస్తున్న ఆరోపణలతో ఆర్ఐ ఆనందరావు మంగళవారం విచారణ చేపట్టారు. సింగవరం వెళ్లిన ఆయన గ్రామస్తుల నుంచి వేరు వేరుగా వివరాలను సేకరించారు. ఆ పంచాయతీలో ఏవీఎస్పీ, టీడీపీ గిరిజన సంఘం నాయకులు ప్రభుత్వ, పోడు భూములకు సంబంధించి పట్టాలు ఇస్తామని కొందరు వీఆర్వో డబ్బులు తీసుకున్నట్లు ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలో ఆర్డీఓ ఆదేశాల మేరకు విచారణ చేసిన ఆర్ఐ నివేదికను తయారు చేసినట్లు సమాచారం. ఈ విషయంపై తహసీల్దార్ లక్ష్మణ్ సింగ్‌ను వివరణ కోరగా తనకు రాత్రి వరకు విచారణ నివేదిక అందలేదని తెలిపారు.

ఇంటర్వ్యూ

రాజేశ్వరి

అంశం: అంగన్‌వాడీ కేంద్రాలు

ఐసీడీఎస్ సీడీపీఓ దుమ్ముగూడెం



ప్రశ్న: ఐసీడీఎస్ పరిధిలో ఎన్ని అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి?

జవాబు: పెద్దవి 95, మినీ కేంద్రాలు 40 ఉన్నాయి.

ప్రశ్న: అంగన్‌వాడీ కేంద్రాలన్నింటికీ పక్కా భవనాలు ఉన్నాయా?

జవాబు: 65 కేంద్రాలకు భవనాలు లేవు. కాగా వాటిలో 30 కేంద్రాలకు భవనాలు నిర్మాణం చేస్తున్నారు. మినీ కేంద్రాలకు స్థల సేకరణ ఇబ్బందిగా ఉంది.

ప్రశ్న: ఐసీడీఎస్ పరిధిలోని అన్ని కేంద్రాలలో ఎంత మంది పిల్లలు ఉన్నారు?

జవాబు: 0–2 సంవత్సరాల నుంచి 5 సంవత్సరాల లోపు 9500 మంది పిల్లలు అంగన్‌వాడీ కేంద్రాలకు వస్తున్నారు.

ప్రశ్న: అంగన్‌వాడీ కేంద్రాలలో సూపర్‌వైజర్లు, టీచర్ల సంఖ్య ఎంత?

జవాబు: 95 కేంద్రాలలో ముగ్గురు సిబ్బంది కొరత ఉంది. 40 మినీ కేంద్రాలలో ఒకరి కొరత ఉంది.

ప్రశ్న: కేంద్రాలకు సంబంధించి హెల్పర్లు ఎంత మంది ఉన్నారు?

జవాబు: 92 మంది హెల్పర్లకు గాను 89 మంది మాత్రమే పనిచేస్తున్నారు.

- దుమ్ముగూడెం

హలో సాక్షి..

పినపాక	9951281111
మణుగూరు రూరల్	9492959511
మణుగూరు టౌన్	9440230890
బూర్గంపాడు	9866471139
అశ్వాపురం	8498067621
గుండాల	8008321208
కరకగూడెం	9573726743
ఆళ్లపల్లి	9949387861

సాక్షి
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | ఆగస్టు | 30 | 2017

మన పినపాక





అశ్వాపురం: మండలంలోని కుర్వాపల్లి కొత్తూరు కింది గుంపులో చేతి పంపు మూడు నెలలుగా నిరుపయోగంగా మారింది. తాగునీటికి ఇబ్బంది పడుతున్నాం. చేతి పంపు మరమ్మతులకు గురికావడంతో కొత్త పరికరాలు వేస్తామని పంపు పరికరాలు విప్పి తీసుకెళ్లారు. మూడు నెలలు గడిచినా పరికరాలు అమర్చకపోవడంతో బోరు నిరుపయోగంగా మారింది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి బోరుకు చేతిపంపును అమర్చాలి.

పంపినవారు.. **మడకం శ్రీను, కుర్వాపల్లికొత్తూరు**

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9492959511

గణనాథునికి ప్రత్యేక పూజలు



ఏకనామ జపం నిర్వహిస్తున్న సమితి సభ్యులు



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



గణేశునికి పూలమాల వేస్తున్న ఎస్‌ఐ రాజ్‌కుమార్

పినపాక: మండలంలోని టీకొత్తగూడెంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో గణేష్ మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. వినాయకుని వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు ఏఎంసీ చైర్మన్ సూరపాక విజయ నిర్మల, వైస్ ఎంపీపీ దాట్ల వాసుబాబు, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఉడుముల లక్ష్మిరెడ్డి, ఏడూళ్లబయ్యారం ఎస్‌ఐ రతీష్, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మణుగూరుటౌన్: మున్సిపాలిటీ పరిధిలోని బాపఐకుంటలో వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి.మోహన్‌రావు, పి.నాగరాజు, శివశంకర్, కృష్ణంరాజు, టి.నాగరాజు, పి.నగేష్, సాయికుమార్, కె.లక్ష్మణ్, కృష్ణ, సీహెచ్ సతీష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

గీతధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో..

గీతాధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో మంగళవారం సుందరయ్య నగర్‌లోని శ్రీకృష్ణ ధాన్యమందిరంలో వినాయక చవితి నవరాత్రోత్సవాలలో భాగంగా ఓం గణపతియే నమహః అనే గణపతి మహావత్రాన్ని 12 గంటల పాటు వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పండుగలు సంస్కృతికి ప్రతిబింబాలు

కరకగూడెం: వినాయక చవితి నవరాత్రుల్లో భాగంగా మంగళవారం వర్తక వ్యాపార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహానికి కరకగూఎం ఎస్సై రాజ్‌కుమార్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అనాదిగా వస్తున్న సంప్రదాయాలను ప్రతిఒక్కరూ గౌరవించాలన్నారు. సంస్కృతి, సంప్రదాయాలకు, పండుగలు అద్దంపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు శేఖర్, పూజారులు నర్సింహాచారి, కానిస్టేబుల్ శమీమ్ పాల్గొన్నారు.

బూర్గంపాడు: గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండల వ్యాప్తంగా మండపాల్లో విశేష పూజలు జరుతుగున్నాయి. మంగళవారం రాత్రి నాగినేనిప్రోలులోని గణపతి మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా సారపాకలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

అశ్వాపురం: గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఏకదంతుడైన బొజ్జ గణపయ్యకు ప్రజలు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. మంగళవారం ఐదో రోజు వినాయక మండపాలలో వినాయకుడికి భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. పలు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

న్యూస్‌బాక్స్

దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడిగా జంగం



మణుగూరురూరల్: దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడిగా జంగం మోహన్ రావును ఎంపిక చేసినట్లు తెలిపారు. మంగళవారం మోహన్‌రావు విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 28న కొత్తగూడెంలో జరిగిన జిల్లా సభల్లో తను జిల్లా అధ్యక్షునిగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. దళిత హక్కుల పరిరక్షణకు నిరంతరం పోరాడుతానన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, అయోధ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పేరాల శ్రీనివాస్

బూర్గంపాడు: సీపీఐ అనుబంధ దళిత హక్కుల పోరాటసమితి(డీహెచ్‌పీఎస్) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సారపాక ఉపసర్పంచ్ పేరాల శ్రీనివాస్ ఎంపికయ్యారు. మంగళవారం జరిగిన సంఘసమావేశంలో శ్రీనివాస్ ఎంపికను రాష్ట్ర అధ్యక్షుడు గెలమయ్య ప్రకటించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పగించిన సంఘ రాష్ట్ర అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు.

పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలి

గుండాల: నూతన పింఛన్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని టీపీటీఎఫ్ ఆళ్లపల్లి, గుండాల మండల అధ్యక్షుడు జోగ రాంబాబు, వి. సరియాలు మంగళవారం వేర్వేరు ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నూతన సీపీఎస్ విధానంతో వేల మంది ఉపాధ్యాయ, ఉద్యోగుల భద్రత అగమ్యగోచరంగా ఉందన్నారు. పలుమార్లు ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని అన్నారు. సెప్టెంబర్ 1న విద్రోహ దినంగా పాటించాలని, జిల్లా కేంద్రాల్లో జరిగే ధర్నా కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

చదువుతో పాటు క్రీడలూ అవసరం



కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

గుండాల: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు ప్రాముఖ్యత ఇవ్వాలని, క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతాయని ఎంపీపీ చాట్ల పద్మ, సర్పంచ్ ఈసం చంద్రయ్యలు అన్నారు. మండలంలోని కాచనపల్లి ఆశ్రమ బాలికల పాఠశాల ఆవరణములో మంగళవారం మండల స్థాయి క్రీడలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ ఆటల్లో గుండాల హైస్కూల్, గురుకుల, మామకన్ను పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా జూనియర్, సీనియర్స్ బాలురకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ క్రీడలను నిర్వహించారు. ఎంపికైన విజేలతకు ప్రశంసా పత్రాలతో పాటు, షీల్డ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీన్‌కుమార్, ఏపీఓ రఘునాథ్, కార్యదర్శి ఎంవీవీ ప్రసాద్, శంభూనిగూడెం పాఠశాల హెచ్‌ఎం వసంత, పీడీలు సహదేవ్. వీరాంజి, రాజు, ఉపాధ్యాయులు సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

సాంబాయిగూడెం స్కూల్‌లో జాతీయ క్రీడా దినోత్సవం

మణుగూరురూరల్: సాంబాయిగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు ఎండీ వాజీద్ మాట్లాడారు. ధ్యాన్‌చంద్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు పి. అనిల్‌కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్పోర్ట్స్ డే వేడుకలు

మణుగూరు: మున్సిపాలిటీలోని శ్రీసత్య భాస్కర మాంటిస్సోరి పాఠశాలలో నేషనల్ స్పోర్ట్స్ డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాఠశాల డైరెక్టర్ ముల్లంగి శివారెడ్డి పాల్గొని క్రీడాపోటీలను ప్రారంభించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులను శివారెడ్డి అభినందించారు.

శ్రీవిద్య విద్యార్థులకు బహుమతులు

మణుగూరుటౌన్: సింగరేణి సంస్థ మణుగూరు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ పక్వాడ పక్షోత్సవాలపై వాసరచన, వకృత్వ పోటీలలో శ్రీవిద్య విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. వ్యాసరచన పోటీలలో బి.ధనలక్ష్మి ప్రథమ, ఎం.గంగ ద్వితీయ, టి.సాయిప్రసన్న తృతీయ బహుమతులను గెలుపొందారు. వక్తృత్వ పోటీలలో ప్రథమ బహుమతి కె.కల్పన, తృతీయ బహుమతి సాయికుమార్ గెలుపొందారు. ఈ సందర్భంగా శ్రీవిద్య విద్యాసంస్థల చైర్మన్ టి.విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి పర్యావరణాన్ని రక్షించడంలో అవగాహన పూర్తిగా ఏర్పరచుకొని సమాజసేవల భాగస్వామ్యం కావాలని కోరారు.

లోకల్ వాయిస్

వీధిలైట్లు ఏర్పాటు చేయాలి



మా గ్రామంలో వీదిలైట్లు లేక ఇబ్బందులు పడుతున్నాం. రాత్రి పూట రోడ్లపై తిరగలేక పోతున్నాం. వర్షాకాలం కావడంతో విష పురుగులు సంచరిస్తున్నాయి. ఏనాడో పెట్టిన లైట్లు పాడయ్యాయి. అధికారులు స్పందించి వీధిలైట్లు ఏర్పాటు చేయాలి.

– మూడు లక్మా, నర్సాపురం

డ్రెయినేజీ వాసనతో ఇబ్బందులు



గుండాలలో అసంపూర్తిగా నిర్మించిన మురికి కాలువలతో ఇబ్బందులు పడుతున్నాం. వర్షాకాలంలో నీళ్ల ఎటుపోయే పరిస్థితి లేదు. నిలవ ఉండడంతో దోమలు పెరగడమే కాకుండా దుర్వాసన వెదజల్లుతుంది. స్థానికులు జ్వరాలతో ఆస్పత్రులకు తిరగాల్సి వస్తుంది.

–అయితే శ్రీశైలం, గుండాల

మన పినపాక
సాక్షి భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం I ఆగస్టు I 30 I 2017



వెండితెర



నిన్నుకోరి : శ్రీసత్యభాస్కర పిక్చర్ ప్యాలెస్(బండారుగూడెం), గౌతమ్‌నంద: శివం (సారపాక) బూర్గంపాడు, బాహుబలి–2: సీతారామ థియేటర్

'ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీసు వర్తింపజేయాలి'

గుండాల: ఐటీడీఏ పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయలకు ఏకీకృత సర్వీసు రూల్స్ వర్తింపజేయాలని ఏటీఎఫ్‌టీఎస్ మండల అధ్యక్షులు కల్తి భాస్కర్‌రావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఏజెన్సీ ఉపాధ్యాయ నియామకాలు టీఎస్‌పీఎస్సీ ద్వారా కాకుండా ఐటీడీఏ ప్రత్యేక డీఎస్సీ ద్వారా జరపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గలిగె రాంబాబు, కల్తి సత్యం, వూకె. పగడయ్య, మోకాళ్ల రామక్రిష్ణ, వాసం శ్రీరాములు, నారాయణమ్మ, మంజుల, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించాలి

మణుగూరుటౌన్: ఎస్సీ బాలికలు, బీసీ బాలురు, ఎస్సీ, బీసీ గురుకులాలకు భవనాలు నిర్మించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐఎస్ఎఫ్ మణుగూరు మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అనంతరం ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శిగా కళ్యాణ్, అధ్యక్షునిగా పవన్‌కళ్యాణ్, సహాయ కార్యదర్శిగా ప్రవీణ్, ఉపాధ్యక్షుడిగా రవి, కోశాధికారిగా సాయిరాంలతోపాటు పది మంది సభ్యులతో కూడిన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

ఇసుక అక్రమ రవాణాతో పొలం బాటలు ధ్వంసం



అధ్వానంగా తయారైన రహదారి

బూర్గంపాడు: కిన్నెరసాని నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లతో పొలం బాటలు ధ్వంసమవుతున్నాయి. గౌతమీపురం నుంచి పొలాలకు వెళ్లే రహదారిని గతేడాది స్థానిక రైతులు సొంత ఖర్చులతో బాగు చేసుకున్నారు. అయితే ఇటీవల ఇసుక అక్రమరవాణా చేస్తున్న ట్రాక్టర్లు రాత్రి సమయంలో ఇష్టానుసారంగా తిరుగుతుండటంతో రహదారి మొత్తం బురదమయంగా మారి గోతులు ఏర్పడ్డాయి. దీంతో రైతులు పొలాలకు వెళ్లేందుకు కూడా వీలులేకుండా పోయింది. అదేవిధంగా గౌతమీపురంలోని అంతర్గత రహదారులు కూడా ఇసుక ట్రాక్టర్లతో నాశనమవుతున్నాయి. ఇసుక అక్రమ రవాణాను అరికట్టి రహదారులను నాశనం చేసినవారిపై తగుచర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు కోరుతున్నారు.



భారీ యంత్రం

పినపాక: భద్రాద్రి పవర్ ప్లాంటుకు మంగళవారం భారీయంత్రం తరలివచ్చింది. పవర్ ప్లాంటు నిర్మాణంలో ఈ యంత్ర వినియోగం ప్రాముఖ్యతను కలిగి ఉండటంతో జాగ్రత్తగా ఈ యంత్రాన్ని, భారీ వాహనంపై తమిళనాడు నుంచి భద్రాద్రి పవర్‌ప్లాంటు ఆవరణకు చేర్చారు.

ఏరియా ఆస్పత్రిలో స్వచ్ఛ్ పక్వాడ

మణుగూరు: సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీలోని ఏరియా ఆస్పత్రిలో మంగళవారం స్వచ్ఛ పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏరియా జనరల్ మేనేజర్ సీహెచ్ నర్సింహారావు, ఎస్వోటూ జీఎం నారాయణ పాల్గొని ఆస్పత్రి ఆవరణలో 50 పండ్ల మొక్కలు నాటారు. అనంతరం ఆస్పత్రి ఏరియాలో పేరుకుపోయిన చెత్తను, పిచ్చిమొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ.. స్వచ్ఛతో పరిశుభ్రత అనేది ప్రతిఒక్కరు పాటించాలన్నారు. స్వచ్ఛపక్షోత్సవాలు 15రోజులే కాకుండా ప్రతిరోజు అందరూ తప్పకుండా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రేవు సీతారాం, ఏఎస్‌వో కె.వెంకటేశ్వర్లు, డీజీఎం(ఐఈ) రవి, డీవైసీఎంవో నాగరాజు, డీజీఎం(ఫైనాన్స్) వెంకటరమణ, పర్యావరణ అధికారి నాగేశ్వరరావు, ఆస్పత్రి సూరింటెండెంట్ రాజారమేష్, సింగు శ్రీనివాస్, రామేశ్వరరావు, జాన్‌వెస్లీ, సింగరేణి స్కూల్ హెచ్‌ఎం స్వరూపారాణి తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న జీఎం నర్సింహారావు (ఇన్‌సెట్‌లో) మొక్కలు పంపిణీ చేస్తున్న దృశ్యం

పద్మగూడెంలో మొక్కల పంపిణీ

మణుగూరు: సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో స్వచ్ఛ పక్వాడ కార్యక్రమంలో భాగంగా నిర్వాసిత గ్రామమైన పద్మగూడెంలో మంగళవారం మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం కె.నారాయణ పాల్గొని వివిధ రకాల పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ రేవు సీతారాం, ఫారెస్ట్ ఆఫీసర్ ఉషశ్రీ, నవీన్, పర్యావరణ అధికారి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కలలను సాకారం చేసుకుందాం

బూర్గంపాడు: కలలను సాకారం చేసుకునేందుకు విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకోవాలని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ అన్నారు. లీడ్ ఇండియా ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రత్యేక అవగాహన శిబిరం నిర్వహించారు. విద్యార్థుల లక్ష్యాలు, నైపుణ్యాల మెరుగు, సామాజిక బాధ్యతలు, శారీరక, మానసిక, ఆధ్యాత్మిక అభివృద్ధి, మానవతా విలువలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లీడ్‌ఇండియా ఆర్గనైజర్లు మురళి, సుప్రియ, గంగ, ఉపాధ్యాయులు కుమార్, జాన్సన్, శరత్, ప్రసాద్, సౌందర్య పాల్గొన్నారు.



లీడ్‌ఇండియా ప్రోగ్రామ్‌లో ప్రతినబూనుతున్న దృశ్యం

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

అశ్వాపురం: మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. మండల పరిధిలోని 21 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.51వేలు చొప్పున రూ.10 లక్షల 71 వేల చెక్కులు ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకాలను అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సూరపాక విజయనిర్మల, జెడ్పీటీసీ తోకల లత, ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, తహసీల్దార్ కే విజయ్ కుమార్, ఎంపీడీఓ శ్రీదేవి, ఆత్మ కమిటీ చైర్మన్ ఊసా అనిల్ కుమార్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర అధికారులు, టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

సంక్షిప్తం

నేడు టీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి సమావేశం

మణుగూరు: నేడు టీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుల సమావేశం మణుగూరు పార్టీ కార్యాలయంలో జరుగుతుందని టీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు బాబు, వలసాల వెంకటరమారావు తెలిపారు. మంగళవారం వారు మణుగూరులో విలేకరులతో మాట్లాడుతూ.. నియోజకవర్గస్థాయిలో గల ప్రజాప్రతినిధులు, వివిధ హోదాలలో ఉన్న కమిటీలో ఉన్న చైర్మన్‌లు, డైరెక్టర్లు, ముఖ్య కార్యకర్తలు ఉదయం 11గంటలకు సమావేశానికి హాజరుకావాలని వారు కోరారు.

సెప్టెంబర్ 1న సెలవు దినంగా పాటించాలి

పినపాక: సీపీఎస్ రద్దుకు మద్దతుగా సెప్టెంబర్ 1న సామూహిక సెలువుదినంగా పాటించాలని పలు ఉపాధ్యాయ సంఘాలు కోరాయి. మంగళవారం పినపాక ఎంఈఓ వీరస్వామికి ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా.. నలుగురికి గాయాలు

అశ్వాపురం: మండల పరిధిలోని మొండికుంటలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలయ్యాయి. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన టీఎస్ 28 టీ 0096 నంబర్ గల ఆటో మణుగూరు నుంచి ప్రయాణికులను ఎక్కించుకొని భద్రాచలం వెళ్తుండగా మార్గ మధ్యలో మొండికుంట శివారులో పెద్ద కాలువ సమీపంలో ఆటోకు ఎదురుగా మేక రావడంతో డ్రైవర్ ఆటోను రోడ్డు దింపే క్రమంలో అదుపు తప్పి ఆటో బోల్తా పడింది. బోల్తా పడిన ఆటో మూడు పల్టీలు కొట్టడంతో ఆటోలో ఉన్న మణుగూరుకు చెందిన బీ.సుఖన్య, అశ్వాపురం మండలం మల్లెలమడుగుకు చెందిన శివ, డ్రైవర్ ప్రదీప్‌తో పాటు మరో ఇద్దరు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు.

'ప్రసవానికి ముందే ఆస్పత్రికి అందుబాటులో ఉండాలి'

గుండాల: మండలంలోని గర్భిణులు పురిటి నొప్పులు వచ్చే మందు ప్రాణాల మీదకు తెచ్చుకోకుండా, ప్రసవానికి మూడు రోజుల ముందే ఆసుపత్రికి దగ్గర బంధువుల ఇళ్లలో ఉండాలని వైద్యాధికారి నాగశశి అన్నారు. మంగళవారం ఆశ వర్కర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మారుమూల గ్రామాల్లోని గర్భిణీలు ప్రసవ సమయంలో వాగులు దాటుతూ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రెండు రోజుల ముందుగా ఆసుపత్రికి అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఎలగలగడ్డకు చెందిన ఇర్ప అనితకు కేసీఆర్ కిట్ అందించారు. ఈ సమావేశంలో సుధాకర్, ఎమ్ఎల్‌టీ సత్యం, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



ఇల్లెందు మండలంలోని లక్ష్మీనారాయణ తండా రోడ్డు బురదమయంగా మారింది. ఎడ్ల బండ్లు, ఆటోలు, ట్రాక్టర్ల రాకపోకలతో గుంతలు ఏర్పడ్డాయి. సుమారు రెండు కిలోమీటర్ల దూరమున్న ఈ రోడ్డుపై నడక.. నరకప్రాయంగా మారింది.

పంపినవారు: మాలోతు రవి, లక్ష్మీనారాయణ తండా, ఇల్లెందు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9705348031

గణపయ్యా.. దీవించయ్యా..!





టేకులపల్లి : మద్రాస్ తండా, మూడ్ తండాలో పూజలు చేస్తున్న భక్తులు



ఇల్లెందుఅర్బన్: 24 ఏరియాలో అన్నదానం





టేకులపల్లి: నిమజ్జనం చేస్తున్న తావుర్యాతండా వాసులు, నిమజ్జనానికి తీసుకెళ్తున్న పిల్లలు



ఇల్లెందుఅర్బన్: పాత ఎల్బీఎస్ నగర్‌లో అన్నదానం



ఇల్లెందుఅర్బన్: నంబర్-2 బస్తీలో అన్నదానం



ఇల్లెందుఅర్బన్: జేకే-5 ఓసీ కాలనీలో కుంకుమ పూజ

న్యూస్‌బాక్స్

'ఓసీ' కాలనీకి కరెంట్ కట్

ఇల్లెందుఅర్బన్:

సింగరేణి పాపం.. ఆ కాలనీకి శాపంగా మారింది. జేకే–5 ఓసీ నిర్వాసిత కాలనీకి విద్యుత్ శాఖాధికారులు మంగళవారం ఉదయాన్నే విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ఈ కాలనీలో సుమారు 200 కుటుంబాలున్నాయి. మొత్తం విద్యుత్ బకాయి మూడులక్షలకు చేరింది. ఈ నిర్వాసిత కాలనీ బిల్లును విద్యుత్ శాఖకు ప్రతి నెల సింగరేణి యాజమాన్యమే చెల్లిస్తోంది. మూడు నెలల నుంచి బిల్లు చెల్లించడంలేదు. విద్యుత్ శాఖ అధికారులు పలుమార్లు నోటీసులు పంపినప్పటికీ సింగరేణి అధికారులు స్పందించలేదు. ఈ నేపథ్యంలో, ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండానే కాలనీకి విద్యుత్ సరఫరాను మంగళవారం ఉదయాన్నే విద్యుత్ అధికారులు నిలిపివేశారు.

సింగరేణి నిర్లక్ష్యమే కారణం

సింగరేణి యాజమాన్య నిర్లక్ష్యం కారణంగానే తామంతా అంధకారంలో ఉండాల్సి వస్తోందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ''విద్యుత్ లేకుండా రాత్రి వేళ ఎలా ఉండగలం? మూడు నెలలుగా బిల్లు చెల్లించకపోతే విద్యుత్ శాఖ ఊరుకుంటుందా..? ఈ పరిస్థితికి సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యమే కారణం. అసలే ఇది వర్షాకాలం. తేళ్లు, రకరకాల విషపూరిత పాములు తిరుగుతున్నాయి. మాకేమైనా జరిగితే ఎవరు బాధ్యులు? రాత్రి వరకు విద్యుత్ సరఫరా చేయకపోతే బుధవారం ఉదయం నుంచే ఓసీ డీ బ్లాక్ వద్ద ఆందోళనకు దిగుతాం, బొగ్గు రవాణాను అడ్డుకుంటాం'' అని హెచ్చరించారు.

పైనుంచి మంజూరవలేదు

''కాలనీ విద్యుత్ బిల్లును ప్రతి నెల సింగరేణి యాజమాన్యమే చెల్లిస్తోంది. గడిచిన మూడు నెలలుగా పైనుంచి బిల్లులు మంజూరవడం లేదు. ఉన్నతాధికారులకు లేఖ పంపాం. మంజూరవగానే చెల్లిసాం. అప్పటి వరకు కాలనీకి విద్యుత్ సరఫరా కొనసాగించే విషయమై విద్యుత్‌శాఖ అధికారులతో చర్చిస్తున్నాం'' అని, సింగరేణి అధికారి ఒకరు 'సాక్షి'తో చెప్పారు.

రాత్రికి పునరుద్ధరణ

చీకట్లో ఎలా ఉండాలంటూ కాలనీ వాసులు ఆందోళనకు సిద్ధమయ్యారు. ఈ విషయం తెలుసుకున్న సింగరేణి అధికారులు.. విద్యుత్ శాఖాధికారులతో చర్చించారు. రాత్రి 07.05 గంటలకు విద్యుత్ శాఖాధికారులు సరఫరాను పునరుద్ధరించారు.

'సీతారామ' నివాస స్థలం పరిశీలన

టేకులపల్లి: సీతారామ ప్రాజెక్ట్ పరిధిలోని రోళ్ళపాడు, రుక్మాతండా, బీల్యతండా నిర్వాసితులకు ఇంటి స్థలాలు కేటాయించేందుకుగాను స్థలాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు మంగళవారం పరిశీలించారు. బేతంపూడి పంచాయతీ తొమ్మిదోమైలు తండా, సాయనపేట సమీపంలో కొన్ని స్థలాలను చూశారు. జెడ్పీటీ సభ్యుడు లక్కినేని సురేందర్, తహసీల్దార్ సరికొండ అంజం రాజు, ఇరిగేషన్ డీఈ వెంకటేశ్వర్లు, ఏఈ శ్రీనివాస్, అటవీశాఖ అధికారులు, గ్రామ పెద్దలు, నిర్వాసితులు పాల్గొన్నారు.



సాయనపేటలో స్థలం పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, అధికారులు

డీఈఓ హయగ్రీవాచార్యకు సన్మానం



డీఈఓను సన్మానిస్తున్న ఎంఈఓ పిల్లి శ్రీనివాసరావు

ఇల్లెందుఅర్బన్: ఈ నెలలో ఉద్యోగ విరమణ చేయనున్న సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి(డీఈఓ) హయగ్రీవాచార్యను మంగళవారం స్థానిక మెయిన్ రోడ్డు హైస్కూల్‌లో పూల మాలలు, శాలువాలతో ఎంఈఓ పిల్లి శ్రీనివాసరావు, ప్రధా నోపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. డీఈఓ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు సమష్టిగా కృషి చేశారని అన్నారు. జిల్లాలో ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన సాగుతోందని, ఇది గర్వ కారణమని అన్నారు. దీనిని కొనసాగించాలని, మరింత మెరుగుపరచాలని కోరారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్సీ రుణాలకు ముగిసిన ఇంటర్వ్యూలు

ఇల్లెందు: మున్సిపాల్టీ పరిధిలో ఎస్సీ కార్పొరేషన్ రుణ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు మంగళవారం ముగిశాయి. దరఖాస్తులను మున్సిపల్ కమిషనర్ ఎం.రవిబాబు ఆధ్వర్యంలో బ్యాంకర్లు పరిశీలించారు. ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఆంధ్రా బ్యాంకుకు 21 రుణ యూనిట్ల లక్ష్యానికిగాను రెట్టింపు సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. డీసీసీబీలో కూడా 20 యూనిట్లకుగాను 39 మంది దరఖాస్తు చేశారు. ఎస్‌బీఐలో 18 యూనిట్లకుగాను 92 మంది దరఖాస్తు చేశారు. ఏపీజీవీబీ రెండు శాఖల్లో 40 యూనిట్లకుగాను 26 మంది మాత్రమే దరఖాస్తు చేశారు. మొత్తం 232 మంది దరఖాస్తుదారులకుగాను ఇంటర్వ్యూకు 190 మంది హాజరయ్యారు.

రేణుకాచౌదరికి వినతిపత్రం

ఇల్లెందుఅర్బన్: జేకే–5 ఓసీ నిర్వాసితులమైన తమకు పూర్తిగా పరిహారం అందేలా చూడాలని కోరుతూ పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ రేణుకాచౌదరికి దిలీప్‌కుమార్, రవిరాజ్ గౌడ్, మహేష్ మంగళవారం హైదరాబాద్‌లో వినతిపత్రమిచ్చారు. స్టాండింగ్ కమిటీ త్వరలోనే ఇల్లెందు ఏరి యా ఓసీలో పర్యటిస్తుందని వారితో ఆమె చెప్పారు.



వెండితెర



తెలుగు

అర్జున్ రెడ్డి : శ్రీ సీతారామ 70 ఎంఎం ఏ/సీ (ఇల్లెందు 90596 02828), 11.00, 2.00, 6.00, 9.00.

ఆనందోబ్రహ్మ : కళాంజలి 70 ఎంఎం ఏ/సీ (ఇల్లెందు 98850 61620), 11.00, 2.00, 6.00, 9.00.

జయ జానకి నాయక : లలిత్ కళామందిర్ 70 ఎంఎం (ఇల్లెందు 98850 61620), 11.00, 2.00, 6.00. 9.00.



అక్కడ అదిగో.. ప్రమాదకరం

ఇల్లెందు: మండలంలోని సుదిమళ్ల పంచాయతీ ఆజాద్ నగర్‌లో రోడ్డు మీదనున్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఫెన్సింగ్ లేకపోవటంతో్ల ప్రమాదం పొంచి ఉంది. ఇక్కడ కనీసం లైట్లు కూడా వెలగటం లేదు.

బోనులో కోతులు.. ఆగడాలకు అడ్డుకట్ట

టేకులపల్లి: ఎట్టకేలకు ప్రజలను అష్టకష్టాలపాలు చేసిన కోతులు బోనులో పడ్డాయి. మండలంలోని బేతంపూడి పంచాయతీ వెంకట్యాతండాలో కోతులు బీభత్సం సృష్టిస్తుండటంతో జనం నానా తంటాలు పడ్డారు. ఈ నెల 8న దారావత్ కిరణ్ ఇంట్లో సామాన్లు, తినుబండారాలను చెల్లాచెదురుచేసి బీభత్సం సృష్టించి ఇంటి ముందు ఆడుకుంటున్న రెండేళ్ళ పాప మధుప్రియపై పడి దాడి చేసిన ఘటన తెలిసిందే. గ్రామస్తులు విసుగుచెందారు. గ్రామస్తులు, పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో నాలుగు రోజుల కిందటనెల్లూరుకు చెందిన దినారి శివయ్య బృందాన్ని పిలిపించారు. ఒక్కో కోతికి నాలుగు వందల చొప్పున రేటు మాట్లాడారు. వెంకట్యాతండా స్టేజీలో కోతులను పట్టుకునేందుకు బోను ఏర్పాటు చేశారు. అందులో కోతులకు ఇష్టమైన తినుబండారాలు ఉంచారు. మూడు రోజులపాటు అలవాటైన 50 కోతులు మంగళవారం బోనులోకి వచ్చి చిక్కాయి. ఇంకా రెండు రోజులపాటు బోను అక్కడే ఉంచి గ్రామంలోని అన్ని కోతులను పట్టుకోనున్నారు. బోనులో ఉన్న ఆ కోతులకు గ్రామస్తులు భోజనం పెట్టి , వాటి ఆకలి తీర్చారు.



బోనులో చిక్కిన కోతులు

పట్టుదలతో ప్రయత్నిస్తే.. క్రీడల్లో రాణిస్తారు

ఇల్లెందు: కృషి ఉంటే క్రీడారంగంలోనూ సాధించే చక్కని మార్గాలు ఎన్నో ఉన్నాయని, అంది వచ్చిన అన్ని అవకాశాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ క్రీడాకారుడు రాకం శ్యాంబాబు కోరారు. మంగళవారం పట్టణంలోని దుర్గా గోల్డెన్ జిమ్‌లో ప్రముఖ క్రీడాకారులు ధ్యాన్‌చంద్ జయంతి, జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఇల్లెందులో గత మూడు దశాబ్దాలుగా తన వ్యాయామశాల ద్వారా ఎందరో క్రీడాకారులను తయారు చేసిన జాతీయ పవర్ లిఫ్టర్ క్రీడాకారుడు కావటి రమేష్‌ను నేటి తరం క్రీడాకారులు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగవచ్చన్నారు. కావటి రమేష్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులు చీమల సుజాత, ధనసరి రామస్వామి, పరుచూరి వెంకటేశ్వరావు, సుదర్శన్‌కోరి, భార్గవ్, రాంబాబు, అరుణ్‌తివారీ, సాగర్, సన్ని, కుమారీ, కన్న, శ్రీనివాస్, అజయ్ పాసీ పాల్గొన్నారు.



కావటి రమేష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

నవజాత శిశువు సంరక్షణపై అవగాహన

ఇల్లెందు: నవజాత శిశువు సంరక్షణ పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పుష్ప కోరారు. మంగళవారం పట్టణంలోని 15 నెంబర్ బస్తీలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నవజాతా శిశువు సంరక్షణ పట్ల తీసుకోవాల్సిన జాగ్రతలను తల్లులకు వివరించారు. పిల్లలకు అనారోగ్యం చేస్తే నాటు వైద్యం చేయరాదని, బరువు తూచి అవసమనుకుంటే చిన్న పిల్లల వైద్యులను సంప్రదించాలని సూచించారు. పొడి వస్త్రాలలోనే పిల్లలను ఉంచాలని, తడి అయిన బట్టలను వెంటనే తొలిగించాలని కోరారు. క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలని కోరారు. అంగన్‌వాడి కేంద్రానికి వచ్చే పిల్లలకు ఆహార అలవాట్లు, పరిశుభ్రత కలిగి ఉండాలని కోరారు. బాల్యం ఆరంభ దశ ఎంతో సున్నితమైనదని, 3 నుంచి 6 ఏళ్ల లోపు ఎదుగుదలను బాల్యారంభదశగా పరిగణిస్తే ఆ కాలంలో ఎదుగుదలకు అవసరమైన బీజాలు నాటాల్సి ఉంటుందన్నారు. చూపు, స్పర్శ,గుర్తింపు, వినికిడిలాంటి చేతనలన్నీ విజ్ఞానరూపం వైపు తొంగిచూస్తుంటాయన్నారు. 4–5 ఏళ్ల పిల్లల అభివృద్ధిలో తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అంగన్‌వాడీ టీచర్ అక్కిరాజు శారధ తదితరులు పాల్గొన్నారు.

సమాన వేతనం ఇవ్వాలి

ఇల్లెందుఅర్బన్: సింగరేణిలో పని చేస్తున్న పర్మనెంట్ కార్మికులతో పాటుగా సమానంగా కాంట్రాక్ట్ కార్మికులకు కూడ ఇవ్వాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఇఫ్టూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.సీతారామయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఇఫ్టూ కార్యాలయంలో యాకుబ్‌షావళి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం జరిగేలా జాతీయ కార్మిక సంఘాల నేతలు ఒత్తిడి తేవాలన్నారు. నాయకులు డి.ప్రసాద్, కొండపల్లి శ్రీనివాస్, కృష్ణ, సాంబ, వెంకటబాయి, చారి, సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీకి వినతిపత్రం



వినతిపత్రమిస్తున్న వైఎస్ఆర్‌సీపీ నాయకులు

ఇల్లెందురూరల్: మండలంలోని ప్రైవేట్ పాఠశాలను తనిఖీ చేసి వసతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంఈఓ పిల్లి శ్రీనివాసుకు మంగళవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో వైఎస్ఆర్‌సీపీ ఇల్లెందు పట్టణ మండల అధ్యక్షులు కాళీచరణ్ అశోక్, వీసం వెంకటరమణ తదితరులు వినతి పత్రం ఇచ్చారు. నాయకులు రంజిత్, నగరపు రాములు, రమేష్ తదితరలు పాల్గొన్నారు.

వర్కర్లను ఆదుకోవాలి

ఇల్లెందు: గత 15 ఏళ్లుగా పట్టణంలోని వివిధ సెల్ఫ్‌మేనేజ్‌మెంట్ హాస్టళ్లలో పనిచేస్తున్న తమను తొలగించవద్దని కోరుతూ వర్కర్లు మంగళవారం ఇల్లెందులో ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతిపత్రమిచ్చారు. తమను తొలగిస్తారని వార్తలు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అదే జరిగితే తమ కుటుంబాలు వీధినపడతాయని ఆవేదన చెందారు.

వినతిపత్రమిచ్చిన వారిలో వర్కర్లు పద్మ, సరోజిని, రమణమ్మ, అంజమ్మ, ఈసం వెంకటమ్మ తదితరులు ఉన్నారు.

Zone Guide

21 ఇన్‌క్లైన్‌లో స్వచ్ఛ పక్వాడ

ఇల్లెందుఅర్బన్: సింగరేణి సీఎండీ శ్రీధర్ ఆదేశాల మేరకు మంగళవారం ఏరియాలోని 21 ఇన్‌క్లైన్ భూగర్భగని ఉపరితలంలో యాజమాన్యం స్వచ్ఛ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏరియా ఏజెంటు బొల్లం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఏజెంటుతో పాటుగా అధికారులు,కార్మికులు ఉపరితంలోని పిచ్చిమొక్కలను తొలగించి పరిశుభ్రపర్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు సాయిప్రసాద్, శ్రీనివాస్, కీర్తి రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత ఆర్మీ శిక్షణ

ఇల్లెందుఅర్బన్: కరీంనగర్ జిల్లాలో నవంబర్ 1 నుంచి 10వ తేది వరకు ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ జరగనున్నందున ఆసక్తి గల యువతీ, యువకులకు సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత ఆర్మీ శిక్షణ ఇవ్వనున్నట్లు ఏరియా పర్సనల్‌మేనేజర్ సీహెచ్ లక్ష్మీనారయణ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉచిత ఆర్మీ శిక్షణలో చేరదల్చిన వారు తమ పూర్తి వివరాలతో సింగరేణి సేవా సమితి కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

31న మంత్రి తుమ్మల రాక

ఇల్లెందు: ఇల్లెందు మండలంలోని లచ్చగూడెం గ్రామానికి ఈ నెల 31న రాష్ట్ర ఆర్అండ్‌బీ, స్త్రీశిశు సంక్షేమ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు విచ్చేయనున్నారు. ఈ సందర్భంగా లచ్చగూడెం గ్రామంలో భారీ స్థాయిలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటనున్నారు. మంత్రి తుమ్మల పర్యటనను విజయవంతం చేయాలని ఎంపీడీఓ కనకదుర్గ మంగళవారం కోరారు. అటవీశాఖ మంత్రి జోగు రామన్న కూడా హాజరు కానున్నట్లు తెలిపారు.

1న సామూహిక సెలవు

టేకులపల్లి: సెప్టెంబర్ 1న సెలవు మంజూరు చేయాలని సీపీఎస్ బాధిత ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. మంగళవారం గంగారం ఆశ్రమ పాఠశాలలో ఇన్‌చార్జ్ హెచ్ఎంకు ఉపాధ్యాయులు మెమోరాండం అందజేశారు. ఉపాధ్యాయ, ఉద్యోగులకు శాపంగా మారిన కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని సెప్టెంబర్1న ధర్నా ఉంటుందని తెలిపారు. ఎం.బాలు, పి.నర్సయ్య, పి.కవిత, రమేష్, అంజమ్మ, సంపత్‌కుమార్, నాగార్జున పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి

ఇల్లెందుఅర్బన్: విద్యార్థుల హక్కుల కోసం పోరాడే విద్యార్థి సంఘాల నేతల పట్ల దురుసుగా ప్రవర్తించి అవమానించి ఇల్లెందు సుదిమళ్ల గురుకులం గిరిజన బాలికల కళాశాల ప్రిన్సిపాల్ రత్నాకర్‌పై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు కాంపాటి పృథ్వీ, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కాళంగి హరికృష్ణ, నేతలు సాంబ, హరీష్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఎన్డీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కొత్తగూడెం,ఖమ్మం జిల్లాల గురుకుల పర్యవేక్షణ అధికారి ఇన్‌చార్జ్ బాధ్యతలు స్వీకరించిన రత్నాకర్ కళాశాల ప్రిన్సిపాల్ బాధ్యతలను విస్మరించానని ఆరోపించారు.